


# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 120 | వెల : 4 | మంగళవారం 15 ఏప్రిల్ 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

# భూ భారతిపై అవగాహన పెంచుకోండి



- చట్టం అమలు బాధ్యతకలెక్టర్లదే
- కలెక్టర్లతో సమావేశంలో సిఎం రేవంత్ స్పష్టం

**హైదరాబాద్,ఏప్రిల్14:** భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లు, తాగు నీటి సరఫరా అంశాల్లో నిర్లక్ష్యం సహించబోమని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం ముగిసింది.సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఎక్కడా లోపాలు జరగకుండా చర్యలు తీసుకోండి.. భూ భారతి చట్టంపై కలెక్టర్లకు పూర్తి అవగాహన ఉండాలని అన్నారు.. జిల్లాలోని ప్రతీ మండలంలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులకు కలెక్టర్లు హాజరు కావాల్సిందే.. చట్టంపై ప్రజలకు సరళంగా వివరించాలి.. ప్రతీ నియోజక వర్గంలో 3500 ఇందిర మ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలి..ప్రతీ నియోజకవర్గానికి ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించాలి.. జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం తరువాతే తుది లబ్ధిదారుల జాబితా ప్రకటించాలని సూచించారు. తాగునీటి సరఫరా విషయంలో జిల్లాల్లో వేసవి యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలి.. నీటి లభ్యత ఆధారంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టిసారించండి.. ఎక్కడా తాగు నీటి సమస్య రాకూడదు.. ఎప్పటికప్పుడు నీటిపారుదల శాఖతో సమన్వయం చేసుకుంటూ తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోండని అధికారులను ఆదేశించారు.

# అభిమాని శపథం



- నెరవేర్చిన ప్రధాని మోడీ

**చండీఘడ్,ఏప్రిల్14:** మోడీ ప్రధాని అయ్యేవరకు , అలాగే స్వయంగా మోడీని కలుసుకునేంతవరకు పాదరక్షలు తొడగనని 2009లో ప్రతిజ్ఞ చేసిన హర్యానా లోని కైతాల్ నివాసి అయిన రామ్‌పాల్ కశ్యప్‌కు ప్రధాని మోడీ పాదరక్షలు తొడిగించారు. సోమవారం నాడు ప్రధాని మోడీ హర్యానా పర్యటన సమయంలో ఈ సంఘటన జరిగింది. తన కోసం 14 ఏళ్లుగా పాదరక్షలు లేకుండా నడుస్తున్న వీరాభిమాని కశ్యప్ శపథాన్ని మోడీ నెరవేర్చారు. దీనికి కశ్యప్ భావోద్వేగంతో చలించిపోయారు. కశ్యప్ ప్రతిజ్ఞ నాకోసం మాత్రమే కాదు. మన దేశానికి సరికొత్త దిశా నిర్దేశం కోసం కోరుకున్న ప్రజలందరి సమష్టి శక్తికి నిదర్శనం. 14 ఏళ్ల పాటు- పాదరక్షలు లేకుండా నడవడం అంటే అంత సులభం కాదు. ఇది త్యాగానికి , చెక్కు చెదరని విశ్వాసానికి పరాకాష్ట ' అని సభికుల హర్షధ్వానాల

# తిరుమలేశుని సేవలో అన్నా కొణిదల

**కుమారుడు మార్క్ శంకర్ పేరిట నిత్యాన్నదానానికి రూ. 17 లక్షల విరాళం**



**తిరుపతి ఏప్రిల్ 14:-** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా కొణిదల దర్శించుకున్నారు సోమవారం వేకువజామున వైకుంఠ క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోని ప్రవేశించి శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు దర్శన అనంతరం రంగనా యకుల మండపంలో అన్నా కొణిదల కి వేద పండితులు వేదాశీర్వచనం అందించి, శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామివారి ఆలయం ఎదురుగా ఉన్న అఖిలాండం వద్ద హారతులు ఇచ్చారు. స్వామి వారికి కొబ్బరికాయ కొట్టి మొక్కులు తీర్చు కున్నారు స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డించిన అన్నా కొణిదల స్వామి వారి దర్శనానంతరం ఉదయం 10 గంటల సమయంలో అన్నా కొణిదల మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ నిత్యాన్నదాన సత్రాన్ని సందర్శించారు. కుమారుడు కొణిదల మార్క్ శంకర్ పేరిట రూ. 17 లక్షలు విరాళాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులకు అందించారు. అనంతరం నిత్యాన్నదాన సత్రంలో శ్రీవారి భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. అనంతరం భక్తులతో కలసి అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి పాల్గొన్నారు.




# తెలుగు రాష్ట్రాల్లో రక్తమోడిన రోడ్లు

- వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి
- కడప జిల్లాలో ముగ్గరు.. జనగామ జిల్లాలో ముగ్గురు దుర్మరణం

**జనగామ/కడప,ఏప్రిల్ 24:** తెలుగు రాష్ట్రాల్లో రోడ్లు రక్తమోడాయి. వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. వైఎస్ఆర్ కడప జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఒంటిమిట్ట నడింపల్లి వద్ద జీపు అతివేగంగా వచ్చి.. ఆర్టీసీ బస్సుతో పాటు పోలీస్ వాహనాన్ని ఢ కొట్టింది. ప్రమాదంలో జీపులో ఉన్న ముగ్గురు వ్యక్తులు ఘటన స్థలంలోనే మృతి

వివరాలు 2లో

# ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ

- మంత్రులు ఉత్తమ్, దామోదర వెల్లడి



**హైదరాబాద్,ఏప్రిల్14:** అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల చేసినట్లు- మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ అన్నారు. ఏప్రిల్ 14 నుంచి ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ఈ సందర్భంగా చెప్పారు. ఎస్సీ వర్గీకరణ జీవోను విడుదల చేసిన మంత్రివర్గం.. తొలికాపీని సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం తొలి నుంచి ప్రయత్నం వేగవంతం చేశా మని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ అన్నారు. వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టిస్తుందని చెప్పారు. 15 శాతం రిజర్వేషన్లలో అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలు చేస్తామని.. ఇవాళ్టి నుంచి భారీ స్థాయిలో నోటిఫికేషన్లు ఇవ్వనున్నామని చెప్పారు. వర్గీకరణ గురించి గతంలో ఎవరూ పట్టించుకోలేద.. సోషల్ జస్టిస్ కు కాంగ్రెస్ కట్టుబడి ఉన్నదనే దానికి నిదర్శనం అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంలో కేబినెట్ కమిటీ-వేసి ముందుకు వెళ్లినట్లు మంత్రి దామోదర తెలిపారు. ఏకసభ్య కమిషన్ నియమించి నిష్పాక్షింగా రిపోర్టు ఇచ్చినట్లు చెప్పారు. 90 రోజుల్లో షమీమ్ అక్తర్ కమిటీ-రిపోర్టు ఇచ్చిందని అన్నారు. వర్గీకరణ అంశంలో కొన్ని వేల విజ్ఞప్తులు వచ్చాయని.. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్లు ఈ సందర్భంగా మంత్రి దామోదర తెలిపారు.

# నేడు సిఎం రేవంత్ అధ్యక్షతన సిఎల్‌పి భేటీ

- ప్రధాన అంశాలపై దిశానిర్దేశం చేయనున్న రేవంత్



**హైదరాబాద్,ఏప్రిల్14:** ఈ నెల 15న మంగళవారం కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించనున్నారు. శంషాబాద్‌లోని నోవాటెల్‌లో ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈ సీఎల్పీ సమావేశం జరగనుంది. ఇందులో నాలుగు అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు. భూ భారతి, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఎస్సీ-ఎస్టీ వర్గీకరణపై చర్చ ఉండనుంది. ఈమేరకు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రభుత్వ విప్‌లు

వివరాలు 2లో

# అంబేద్కర్ అందరివాడు..

- ఆధునిక భారతదేశానికి ఆద్యుడు అంబేద్కర్
- ఆ మహనీయుడి మార్గంలోనే కేసీఆర్ పోరు
- భీంరావ్ స్ఫూర్తితోనే ఎన్నో సంక్షేమ పథకాలు
- కాంగ్రెస్ పాలనలో దగాపడిన సబ్బండ వర్ణాలు
- రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా రేవంత్ పాలన
- ఏడాదిన్నరైనా ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలేది?
- తూఫాన్ వేగంతో మళ్లీ అధికారంలోకి వస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉద్ఘాటన
- తెలంగాణ భవన్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి




**హైదరాబాద్, ఏప్రిల్ 14:** రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు పేర్కొన్నారు. దళితజాతిలో జన్మించాడనే కారణంతో ఆయనను కొందరు కొన్ని వర్గాలకే పరిమితం చేయడం బాధాకరమని అన్నారు.

వివరాలు 2లో

# గచ్చీబౌలి భూముల్లో చెట్లను నరకలేదు

- జంతువులను కూడా చంపలేదు
- తెలంగాణపై ఎందుకిలా మాట్లాడారో ప్రధాని చెప్పాలి
- మోడీ వ్యాఖ్యలపై మండిపడ్డ భట్టి, శ్రీధర్ బాబు తదితరులు



**హైదరాబాద్,ఏప్రిల్14** :కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రా ణులను చంపుతోందని కంచ గచ్చిబౌలి భూములను ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ప్రభుత్వం తిప్ఇపకొట్టింది. ప్రధాని మోడీ వ్యాఖ్యలకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఘాటుగా స్పందించారు. తెలంగాణ గురించి ప్రధాని మోడీ ఎందుకు అలా మాట్లాడారో మాకు తెలియదు. కానీ కంచ గచ్చిబౌలి భూముల్లో మేం చెట్లను నరకలేదు.. జంతువులను

వివరాలు 2లో

# అంబేద్కర్ ఆశయాలు భవిషత్ తరాలకు స్ఫూర్తిదాయకం: జగన్



2లో

న్యూస్ 9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తెలుగు రాష్ట్రాల్లో రక్తమోడిన రోడ్లు

(మొదటి పేజీ తరువాయి)

చెందారు. మూడు వాహనాలు ఢీ కొని ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. తిరుపతి వైపు నుంచి మితిమీరిన వేగంతో వచ్చిన స్కార్పియో వాహనం.. ఆర్టీసీ బస్సు, పోలీసు రక్షక వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో స్కార్పియోలో ఉన్న ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను నంద్యాల జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన వారిగా గుర్తించారు. పోలీసు వాహనంలో ఉన్న కానిస్టేబుల్ రఘునాథరెడ్డితోపాటు– డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వారిని కడప రిమ్స్‌కు తరలించి, చికిత్స అందిస్తున్నారు. స్కార్పియో వాహనం నుజ్జునుజ్జయింది. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. ఒంటిమిట్ట, రాజంపేటకు చెందిన పోలీసులు సంఘటన స్థలికి చేరుకొని ప్రమాదంపై ఆరా తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే తెలంగాణలోని జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు–చేసుకుంది. స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవాపూర్ శివారు జాతీయ రహదారిపై లారీని వెనక నుంచి కారు ఢీకొట్టింది. ప్రమాద ధాటికి కారు నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న వాహనదారులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు ప్రమాద స్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. హనుమకొండ నుంచి హైదరాబాద్ కియా కారు వెళుతున్నట్లు– పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు

# నేడు సిఎం రేవంత్ అధ్యక్షతన సిఎల్‌పి భేటీ

(మొదటి పేజీ తరువాయి)

సమాచారమిచ్చారు. తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలక ప్రాధాన్యం సంతరించుకున్న సందర్భంలో కాంగ్రెస్ శాసనసభ పక్షం కీలక సమావేశం జరపడం కీలకంగా మారింది. మంగళవారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ శాసనపక్ష నాయకుడు రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర రాజకీయ పరిణామాలపై విస్తృతంగా చర్చించనున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు కీలక ప్రజాహిత పథకాలపై సమీక్ష జరుగనుంది. ఈ సీఎల్పీ సమావేశంలో భూభారతి పథకం, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు పథకం, ఎస్సీ అండ్ ఎస్టీ వర్గీకరణ క్యాటగరైజేషన్ పై చర్చించనున్నారు. ఈ విషయాలే కాక , రాష్ట్రంలో నెలకొన్న ఇతర ప్రాధాన్యమైన అంశాలపై కూడా ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు అభిప్రాయాలు పంచుకోనున్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలతో నేరుగా సంబంధం ఉన్న సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశర చేయనున్న ఈ సమావేశం రాష్ట్ర రాజకీయాల్లో విశేష ప్రాధాన్యం కలిగినదిగా భావిస్తున్నారు.

# అంబేద్కర్ ఆశయాలు భవిషత్ తరాలకు స్ఫూర్తిదాయకం: జగన్

**అమరావతి: 24:** అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ కృషి చేశారని..సమానత్వం, సాధికార తను అందించారని వైసిపి అధినేత జగన్ తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వైఎస్ జగన్ ఘనంగా నివాళులర్పిం చారు. తమ పాలనలో అంబేద్కర్ ఆశయాలతో ముందడుగు వేశామన్నారు. అణగారిన వర్గాలకు గౌరవం, న్యా యం కోసం ఎప్పుడూ పనిచేస్తామని తెలియజేశారు. అంబేద్కర్ ఆశయాలు భవిషత్ తరాలకు స్ఫూర్తిదాయకమని జగన్ పేర్కొన్నారు.

# ట్యాంక్బండ్ వరకు బిజెపి బైక్ ర్యాలీ

## - అంబేద్కర్‌కు నివాళి అర్పించిన నేతలు

**హైదరాబాద్,ఏప్రిల్14:** అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు బిజెపి బైకు ర్యాలీ నిర్వహించింది. బైకు ర్యాలీలో బిజెపి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, లక్ష్మణ్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. ఎమర్జెన్సీ పేరిట రాజ్యాంగాన్ని కాంగ్రెస్ హత్య చేసిందని ఆరోపణలు చేశారు. రాజ్యాంగాన్ని తూట్లు– పొడిచేలా రాహుల్ గాంధీ వ్యవహరిం చారని మండిపడ్డారు. ఒడిదుడుకులు ఎదుర్కొన్నా రాజ్యంగం నిలబడిందంటే అంబేద్కర్ గొప్పదనమేనని కిషన్ రెడ్డి కొనియాడారు. అంబేద్కర్ నెట్ వర్క్ పేరుతో 5 ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దామని

# అంబేద్కర్ అందరివాడు..

(మొదటి పేజీ తరువాయి)

స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత గొప్ప రాజ్యాంగాన్ని రచించి, ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేసిన ఆద్యు డు అంబేద్కర్ అని కొనియాడారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ భవన్‌లో అంబేద్కర్ జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేటీఆర్ మాట్లాడుతూ.. భాష, ప్రాంతం, కుల, మతాలతో వైవిధ్యమున్న దేశంలో ఐక్యతకు కృషిచేసిన మహానుభావుడు అంబేద్కర్ అని అన్నారు. ఆయన దూరదృష్టితో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు బాటలు వేశారని కీర్తించారు. ఇదే కోవలో చిన్నరాష్ట్రాల ఏర్పాటుతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన ఆయన, రాష్ట్రాలు ఏర్పాటయ్యే సందర్భంలో విడిపోతున్న రాష్ట్రాల గొంతు నొక్కవద్దని భావించారని తెలిపారు. విడిపోయేందుకు పూర్వపు రాష్ట్రం అనుమతి అవసరం లేదని చెప్పి ఆనాటి రాజ్యాంగ కమిటీ బాధ్యులు వద్దని వారించినా ఆర్టికల్–3ని రాజ్యాంగంలో చేర్చిన గొప్ప నాయకుడని ప్రశంసించారు. **బాబాసాహెబ్ బాటలోనే కేసీఆర్...** 'అంబేద్కర్ ప్రవచించిన బోధించు, సమీకరించు, పోరాడు' అనే సిద్ధాంత స్ఫూర్తితోనే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముందుకుసాగారని కేటీఆర్ పేర్కొన్నారు. 'పార్టీ పెట్టిన 2001లో సింహగర్జన సభా వేదిక నుంచే తెలంగాణ ఏర్పాటు ఆవశ్యకతను ప్రజలందరికీ వివరించి.. వారందరినీ ఒక్కతాటిపైకి తెచ్చి.. పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని ముద్దాడారు' అని గుర్తుచేశారు. 'అధికారంలోకి వచ్చిన తర్వాత గొప్ప మనసుతో 100కు పైగా గురుకులాలు ఏర్పాటు చేసి ఒక్కో విద్యార్థిపై రూ.1.20 లక్షలకు పైగా వెచ్చించి నాణ్యమైన విద్యనందించారు. అంబేద్కర్, జ్యోతిబాఫూలే, వివేకానందుడి పేరిట ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకానికి శ్రీకారం చుట్టి ఏడువేల మంది నిరుపేద బిడ్డలను విదేశాలకు పంపించిన ఘనత ఆయనకే దక్కింది' అన్నారు. అలాగే చేతిలో వనరులు లేకున్నా పిండికొద్దీ రొట్టె అన్న తరహాలో నిరుపేద దళితుల బతుకుల్లో వెలుగులు నింపే లక్ష్యంతో దళితబంధుకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. రాజకీయంగా కొంతమేర నష్టం జరుగుతుందని తెలిసినా వెనుకడుగు వేయకుండా ముందుకెళ్లిన ఖలేజా ఉన్న స్వాప్నికుడని అభివర్ణించారు. 'దళితులను ధనికులుగా మార్చాలని తెచ్చిన ఈ పథకం కింద తన నియోజకవర్గంలో విజయలక్ష్మి ఇండస్ట్రీస్ పేరిట రైస్‌మిల్, కల్వకుర్తి నియోజకవర్గంలో కడ్తాల్‌లో ఓ డెయిరీ ఫాం, కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో ఓ ముగ్గురు కలిసి బస్సు కొని అద్దెకు ఇచ్చారు. తొమ్మిది మంది కలిసి పెట్రోల్ పంప్ పెట్టుకున్నారు. కానీ కొందరు దుష్ప్రచారం చేసి రాజకీయ లబ్ధి పొందితే పొందవచ్చు. కానీ నేను మాత్రం గర్వపడుతున్నా.. అంబేద్కర్ జైభీమ్ నినాదాన్ని విధానంగా మార్చుకున్న కేసీఆర్‌కు ఆయన దళంలోని సైనికుడిగా సెల్యూట్ చేస్తున్నా' అని చెప్పారు. **మహనీయుడి చలవతోనే మహిళలకు ఓటు..** అభివృద్ధి చెందిన అనేక దేశాల్లో మహిళలు ఓటు హక్కు కోసం కొట్లాడుతున్న విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. మనదేశంలో అంబేద్కర్ దృఢ సంకల్పం, దూరదృష్టితో తీసుకున్న నిర్ణయంతోనే మహిళలకు ఓటు హక్కు వచ్చిందని చెప్పారు. ఆయన ఆచరించిన సిద్ధాంతాలు, విలువలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని ఉద్ఘాటించారు. **తుఫాన్ వేగంతో అధికారం!..** 'రేవంత్ 16 నెలల పాలనలో అన్నివర్గాలు మోసపోయాయి.. కులమతాలకతీతంగా ఈ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు. ఈ రోజు మీరు బయటకెళ్లి ఎవరికి ఓటేస్తరని ఎవ్వరినైనా అడగండి.. ఆటోవాలాల నుంచి అంతరిక్షంలోకి పంపే రాకెట్లు తయారుచేసే వ్యక్తి దాకా ఒకటే మాట చెప్తున్నరు.. సీఎం రేవంత్‌రెడ్డిని జల్ది ఇంటికి పంపించాలని అంటున్నరు.. ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే బీఆర్ఎస్ తుఫాను వేగంతో అధికారంలోకి వస్తుంది.. ఇందులో ఏ అనుమానమూ లేదు' అని కేటీఆర్ అన్నారు. నాడు అంబేద్కర్‌ను అవమానించిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఆయన రాసిన రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని తిరగడం విడ్డూరంగా ఉన్నదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరిట మల్లికార్జున్ ఖర్గేతో చేవెళ్ల సభలో వచ్చి అబద్ధాలు చెప్పించారని మండిపడ్డారు. 'ఈ రోజు బాబాసాహెబ్ జయంతి రోజున సీఎం రేవంత్‌రెడ్డిని సూటిగా అడుగుతున్న.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పదహారు నెలలు దాటినా అంబేద్కర్ అభయహస్తం కింద రూ. 12 లక్షలు ఎంతమందికి ఇచ్చిన్రు? కనీసం 12 రూపాయలైన ఇచ్చిన్రా? ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల్లో ఎస్సీలకు రూ.6 లక్షలు ఇస్తానన్న హామీ ఏమైంది? కాంట్రాక్టర్లలో ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 10, బీసీలకు 42శాతం వాటా ఎక్కడికి పోయింది? స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కోటా మాటేమైంది? విద్యాజ్యోతి కింద ఎంతమంది విద్యార్థులకు పారితోషికమిచ్చిన్రు? అసైన్డ్ భూములపై ఎన్నివేల మంది దళిత, గిరిజనులకు పట్టాలిచ్చి హక్కులు కల్పించారు? మాటలు చెప్పిన మల్లికార్జున్‌ఖర్గే, రాహుల్‌గాంధీ ఎక్కడికెళ్లిన్రు? రెండు బడ్జెట్లు పెట్టిన ప్రభుత్వం ఈ హామీల్లో ఒక్కటైనా నెరవేర్చిందా?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. బాబాసాహెబ్ పేరు చెప్పి ఓట్లడిగిన కాంగ్రెస్ నాయకులు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిపై చీటింగ్ కేసు

**హైదరాబాద్,ఏప్రిల్14:** హాస్పిటల్‌కు సామగ్రి ఉపయోగించుకొని చెల్లించాల్సిన బకాయిని చెల్లించకుండా ఇబ్బంది పెడుతున్న టిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిపై చీటింగ్ కేసు నమోదైంది. పేట్ బషీరాబాద్ పోలీస్ పరిధి జీడిమెట్ల విలేజ్‌లో ఉండే హౌస్ కీపింగ్ కాంట్రాక్టర్ ఏసుబాబుకు చెందిన సంస్థ నుండి ఎమ్మెల్యేకు సంబంధించిన అరుంధతి ఆసుపత్రిలో క్లీనింగ్ కాంట్రాక్టు కింద 50 లక్షల రూపాయల పనులు జరిగాయి. దీనికి సంబంధించిన బకాయి, డబ్బులు చెల్లించకుండా ఎమ్మెల్యే ఇబ్బంది పెడుతున్నాడంటూ యేసుబాబు అనే వ్యక్తి పేట్ బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు స్పందించిన పోలీసులు మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి పై విచారణ జరిపారు. విజన్ ప్రాపర్టీ మేనేజ్‌మెంట్ సర్వీస్‌ను రూ. 20 లక్షలు మోసం చేశారంటూ మర్రి రాజశేఖర్‌పై చీటింగ్ కేసు నమోదు చేశారు. విజన్ ప్రాపర్టీ మేనేజ్‌మెంట్ సర్వీస్ ద్వారా అరుంధతి హాస్పిటల్‌కు 40 మంది సిబ్బంది కేటాయింపు జరిగిందని, వారు పనులు చేశారని మొత్తం రూ.50 లక్షలు ఇచ్చేందుకు ఒప్పుకున్న రాజశేఖర్‌రెడ్డి పలు దఫాలుగా రూ.30 లక్షలు చెల్లించి మిగతావి ఇవ్వకుండా కాలయాపన చేస్తూ డబ్బులు ఇవ్వాలని అడిగితే ఏం చేసుకుంటావో చేసుకో అంటూ బాధితున్ని బెదిరించాడని ఏసుబాబు తెలిపారు. దీంతో దిక్కుతోచక బాధితుడు ఏసుబాబు ఎమ్మెల్యే డబ్బులు ఇవ్వడం లేదంటూ పోలీసులను ఆశ్రయించగా పోలీసులు రాజశేఖర్ రెడ్డిపై బిఎన్ఎస్ చట్టం ప్రకారం చీటింగ్ కేసు నమోదు చేశారు.

# చరిత్రలో నిలిచిపోయేలా రజతోత్సవ సభ

## • సూర్యాపేట సన్నాహక సభలో ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

**సూర్యాపేట,ఏప్రిల్14:** చరిత్రలో నిలిచిపోయేలా బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పిలుపునిచ్చారు. రజతోత్సవ సన్నాహక సభను సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు జగదీశ్ రెడ్డి దిశానిర్దేశర చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్ పిలుపు మేరకు ఈ నెల 27న వరంగల్‌లో జరగనున్న సభకు తరలివెళ్లేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధమవుతున్నాయని అన్నారు. కేసీఆర్ స్పీచ్ కోసం ప్రజలంతా ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ సమయంలోనే వైఫల్యం చెందిందని జగదీశ్ రెడ్డి అన్నారు. నెరవేర్చలేని హామీలతో కాంగ్రెస్ అభాసుపాలైందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీపై అన్ని రంగాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని తెలిపారు. రైతుబంధు లేదు.. రైతు భరోసా లేదు.. రైతు బీమా లేదు.. రుణమాఫీ పూర్తి కాలేదని.. ఆసరా ఫించన్లు పెంచలేదని.. ఉన్న పింఛన్లు సమయానికి ఇస్తలేరని విమర్శించారు. ఎన్నికల ముందు అడ్డగోలుగా హామీలు ఇచ్చి ఇప్పుడు చేతులు ఎత్తేసే దుస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకుల మాయమాటలకు మోసపోయి ప్రజలు గోసపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రంగాల ప్రజల నోట నేడు కేసీఆర్ మాటలే వినిపిస్తున్నాయని జగదీశ్ రెడ్డి తెలిపారు. నీళ్లు లేక ఎండిన పంటలు.. చేతికొచ్చిన ఎంతో కొంత పంటకు మద్దతు ధర లేక అన్నదాతలు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యాపారం, రైతాంగం ఇలా అన్ని రంగాలలో ఎవరి నోట విన్న నేడు కేసీఆర్ మాటే వినిపిస్తుందని అన్నారు. గత పదేండ్లు బీఆర్ఎస్ హయాంలో.. కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, ప్రశాంత వాతావరణాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటు–న్నారని తెలిపారు. ఉద్యమ సమయంలోనే అందరి కష్టాలు తెలుసుకొని రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్‌దే అని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల అభివృద్ధితో మన రాష్టాన్ని యావత్ దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుకున్నామని తెలిపారు. అటు–వంటి గొప్ప నాయకత్వాన్ని కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయి దూరం చేసుకున్నామని అన్ని రంగాల ప్రజలు బాధపడుతున్నారని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ పాలనలో ఇంకా మూడున్నర ఏండ్లు ఎలా బతకాలో అని అన్ని రంగాల ప్రజలు ప్రశ్నార్ధకంగా ఉన్నారని జగదీశ్ రెడ్డి అన్నారు. ఎప్పటి–కై–నా తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని అంతా నమ్ముతున్నారని తెలిపారు. అందుకే బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ మాటల కోసం ప్రజలంతా ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల 27న వరంగల్ లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సకాలంలో చేరుకునేలా అంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.



# గచ్చీబౌలి భూముల్లో చెట్లను నరకలేదు

(మొదటి పేజీ తరువాయి)

చంపలేదని స్పష్టం చేశారు. అడవులను పెంచి ప్రకృతిని కాపాడటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉందని.. వాస్తవాలను కోర్టుకు తెలియజేస్తామని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలిలో అటవీ భూమి లేదని.. ఆ భూముల్లో వివిధ సంస్థలు ఉన్నాయన్నారు. మంత్రి శ్రీధర్ బాబు కూడా ప్రధాని మోడీ వ్యాఖ్యలపై స్పందించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని.. కోర్టు పరిధిలో ఉన్న ఇష్యూపై ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడారని నిలదీశారు. కంచ గచ్చిబౌలిలో అసలు అటవీ భూమి లేదన్నారు. కంచ గచ్చిబౌలి భూములపై బీజేపీ నేతలు తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని.. వాస్తవాలను మేం కోర్టు ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వాలను బద్నాం చేయకండని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతోందని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ మహేష్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. హెచ్‌సియూలో ప్రధాని మోడీ ప్రారంభించిన 5 బిల్డింగులకు అనుమతులు లేవని.. మున్సిపల్, అటవీ, పర్యావరణ పర్మిషన్లు లేకుండానే లేకుండా భవనాలు నిర్మించారని అన్నారు. అలాగే.. మోడీ ఎన్నికల ర్యాలీల కోసం బీజేపీ లక్షల చెట్లను నరికేసిందని ఆరోపించారు. ఐదేండ్లలో 1.09 లక్షల చెట్లు తొలగించామని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వమే చెప్పిందని గుర్తు చేశారు. అంబానీ, అదానీల కోసం బీజేపీ వేల చెట్లను నరికేందన్నారు. చెట్లను నరకడం బీజేపీ సంస్కృతి అని.. చెట్లను నాటడం కాంగ్రెస్ ప్రభుత్వ విధానమన్నారు. ప్రధాని మోడీ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని.. ఆయన గతం మర్చిపోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. అంతకుముందు హర్యానాలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.. అడవులపై బుల్డోజర్లను నడిపించడంలో తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ బిజీగా ఉందం టూ కంచ గచ్చిబౌలి భూములను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తాము పర్యావరణాన్ని కాపాడుతుంటే వాళ్లు నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతున్నారని ఆరోపించారు. గ్యారంటీ–ల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. అధి కారంలోకి వచ్చాక ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పార్క్ హయత్‌లో అగ్నిప్రమాదం

## • క్రికెటర్లకు తప్పిన ముప్పు

**హైదరాబాద్,ఏప్రిల్14:** వేసవి కాలంలో పలు అగ్నిప్రమాదాలు చోటు– చేసుకున్న విషయం తెలిసిందే. వరుస అగ్నిప్రమాదాలతో నగరం ఉలిక్కిపడుతోంది. ఇప్పుడు తాజాగా ఓ ప్రముఖ హోటల్‌లో మంటలు చెలరేగాయి. పెద్ద ఎత్తున మంటలు వ్యాపించడంతో హోటల్ సిబ్బంది వెంటనే అప్రమత్తమైంది. అయితే ఇదే హోటల్‌లో హైదరాబాద్ సన్‌రైజర్స్ కూడా బస చేయడంతో ఒకింత ఆందోళన నెలకొంది. నగరంలోని బంజారాహిల్స్ పార్క్‌హయత్‌లో సోమవారం ఫైర్ యాక్సిడెంట్ జరిగింది. పార్క్‌హయత్‌లోని మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. దట్టమైన పొగలు అలముకున్నాయి. వెంటనే అప్రమత్తమైన హోటల్ సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడకు చేరుకున్న ఫైర్ సిబ్బంది త్వరితగతిన మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. అయితే ప్రమాదం ఎలా జరిగింది... మంటలు ఏ విధంగా అంటు–కున్నాయి అనే వివరాలు మాత్రం తెలియాల్సి ఉంది. అయితే పార్క్‌హయత్ హోటల్‌లోనే హైదరాబాద్ సన్‌రైజర్ టీ–ం బస చేస్తోంది. ఈ హోటల్‌లోనే ప్రమాదం జరగడంతో అభిమానులు ఒకింత భయాందోళనకు గురయ్యారు. కానీ సన్‌రైజర్ టీంకు ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ప్లేయర్లు అంతా సేఫ్‌గా ఉన్నారని హోటల్ సిబ్బంది తెలపడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# కారులో చిన్నారుల ఆట

## • డోర్ లాక్ పడడంతో ఊపిరాడక మృతి

**చేవెళ్ల,ఏప్రిల్14:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం దామరగిద్దలో విషాదం చోటు చేసుకుంది. బంధువుల వివాహానికి వచ్చిన వారి చిన్నారుల మృతి కలకలం రేపింది. గ్రామంలో తీవ్ర విషాదం అలముకుంది. ఆడుకుంటూ వెళ్లిన చిన్నారులు ..కారు డోర్లు లాక్ పడటంతో అందులో ఆడుకుంటున్న ఇద్దరు చిన్నారులు ఊపిరాడక మృతి చెందారు. బంధువుల వివాహానికి వచ్చిన అక్కచెల్లెళ్ల పిల్లలు తన్మయశ్రీ (5), అభినయశ్రీ (4).. ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న కారులోకి వెళ్లారు. అయితే, కారు డోర్లు లాక్ పడటం, అది ఇతరులెవరూ గమనించకపోవడంతో ఊపిరాడక ప్రాణాలు కోల్పోయారు. చిన్నారులు ఎంతసేపటికీ కనిపించకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు వారి కోసం వెతికారు. చివరకు కారులో అపస్మారక స్థితిలో ఉన్న పిల్లలను గుర్తించి వెంటనే

## కోరుట్ల గూడెంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో
### ఘనంగా డాక్టర్ భీమ్ రావు రామ్ జి 134వ జయంతి



**నేలకొండపల్లి ఏప్రిల్ 14** నేలకొండ పల్లి మండలం కోరట్లగూడెం లో యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు నిర్వహించారు. ఈవేడుకలకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల,పేదల ఎదుగుదల కోసం కృషి చేశారన్నారు. భారత దేశంలో ప్రజాస్వామ్యం, హక్కులు కల్పించింది డాక్టర్ అంబేద్కర్ అని ఆయన తెలిపారు.ఆయన రాసిన రాజ్యాంగం వలనే ఈనాడు అణగారిన వర్గాల ప్రజలు కూడా గౌరవించబడుతున్నారని ఆయన పేర్కొన్నారు.అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తితో అందరం ముందుకు సాగాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమము లో బచ్చలకూరి ఉదయ్ సాయి, గౌతమ్, వీరబాబు, గోపి వంశీ, వినయ్, తనయ్, విజయ్, దిలీప్, అఖిల్, అభినయ్, ప్రణయ్, మనోజ్, సాత్విక్, దినేష్, శ్రీకాంత్, షేక్ మహబూబ్ పాషా, అక్బర్, నజీర్, లాల్ పాషా, సైదా, జాని, గడిపల్లి నవీన్ పాల్గొన్నారు

## అంబేద్కర్ జయంతి విజయ యాత్ర విజయవంతం
### జనసేన పార్టీ ఇంచార్జ్ చందు నాయక్



**దేవరకొండ ప్రతినిధి:-** దేవరకొండ నియోజకవర్గంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా దేవరకొండలో ఘనంగా విజయయాత్ర నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ చందు నాయక్ ర్యాలీలో పాల్గొని అనంతరం మాట్లాడుతూ...జ్ఞానం, సమానత్వం, స్వేచ్ఛ ఇవి కేవలం పదాలు మాత్రమే కాదు. ఒక మహనీయుడు ఈ విలువల కోసం తన జీవితాంతం పోరాడాడు. వీటికోసమే ఆయన జీవితాన్ని అంకితం చేశాడు. ఆయనే డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్. ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి, అసాధారణంగా జీవించి, అసమాన్యంగా భారతదేశ చరిత్రను మలిచిన నేత అంబేద్కర్. అణగారిన వర్గాలకు స్వరమవుతూ, చదువు ద్వారా చైతన్యాన్ని, రాజ్యాంగం ద్వారా హక్కులను, బౌద్ధ ధర్మం ద్వారా మానవత్వాన్ని అందించిన మహానాయకుడు. అని అన్నారు ఈ కార్యక్రమంలో అంకురి శివ సిద్దు శ్రీకాంత్ చింతల ఆంజనేయులు వివిధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో మహా ర్యాలీ





**దేవరకొండ ఏప్రిల్ 14** దేవరకొండ నియోజకవర్గం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జన్మదినాన్ని పురస్కరించుకొని మాదిగ కుల సంఘాల జెఏసి ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నిర్వహించారు. కోలాటాల డప్పులతో ర్యాలీ ఆది అంతం కనులవిందుగా సాగింది. నిర్వాహకులు మాట్లాడుతూ మాదిగలు ఐక్యతతో ఉంటూ రాబోయే రోజులలో రాజ్యాధికారం దిశగా ప్రయాణించాలని సూచించారు. వర్గీకరణకు సంబంధించిన పత్రాలను ప్రదర్శిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పొట్టపాక మురళి కృష్ణ, పొట్ట మురళి, ఎర్ర కృష్ణ జాంబవ్, పొట్ట ఆనంద్. అంకురి శివ అందుగుల సైదులు. పేర్ల మహేష్, పి శ్రీరాములు, గాదెపాకు జగదీశ్వర్, నల్ల నరసింహ, సిఎచ్ ప్రశాంత్. కొమ్ము ఉదయ్, అంకురి నరసింహ, కిన్నెర హరికృష్ణ, చిత్రం ప్రదీప్, కంబాలపల్లి ఆనంద్, మద్దిమడుగు రామస్వామి, ముదిగొండ ఎల్లేష్,యమ్ ఎ ఎమ్ నాయకులు ఎడి సత్యనారాయణ మరియు పులికంటి భాస్కర్ గార్లు పాల్గొన్నారు.

## వాడ వాడలా అంబేద్కర్ 134 జయంతి
## ఉత్సవాలు ఘనంగా నిర్వహణ

**మునగాల ఏప్రిల్ 14** మండల పరిధిలోని అన్ని గ్రామాలలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ ఉన్నత చదువులు చదివి ప్రపంచంలోనే భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు సంపాదించిన వారిలో ఒకరిని అన్నారు. పలు గ్రామాలలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎమ్మార్వో వలిగొండ ఆంజనేయులు మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ టీఆర్ఎస్ పార్టీ నాయకులు కందిబండ సత్యనారాయణ, ఉడుము కృష్ణ లాక్య ఎల్ పి రామయ్య గడ్డం లింగయ్య లింగంపల్లి నాగబాబు, రాజేష్ గట్టు గురుమూర్తి, వల్లోజు నరసింహారావు, అప్పారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల జైపాల్ రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, జానకి రెడ్డి, రషీద్, గట్టు వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ నాయకులు బుర్రి శ్రీరాములు ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీను, నాగరాజు, అంజయ్య, పలువురు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనలో
## భాగస్వాములమవుదాం: రామ్ ప్రదీప్



**ఉప్పల్, ఏప్రిల్ 14,(న్యూస్ 9):** భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని, ఉప్పల్ నియోజకవర్గం, మీర్పేట్ హెచ్ బి కాలనీలో వివిధ సంఘాలు మరియు స్థానికులు మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాజపా డివిజన్ అధ్యక్షులు రామ్ ప్రదీప్ మునుగంటి పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి అర్పించారు. సమాజంలో సమానత్వం, న్యాయవ్యవస్థలో అంబేద్కర్ పాత్రను ఆయన స్మరించుకున్నారు.స్థానిక కాలనీ వాసులు, సంఘాలు, యువజనాలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## తాతకుంట్ల మిట్టగూడెం సెంటరులో
## అంబేత్కర్ విగ్రహానికి ఘన నివాళులు





**విస్సన్నపేట :న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** విస్సన్నపేట మండలములోని తాతకుంట్ల అంబేత్కర్ సెంటర్ లో ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ 134 జయంతి సందర్భంగా ఘన వేడుకలను కొక్కెరగడ్డ వెంకటేశ్వరరావు(బాబు) మేడా రాజశేఖర్ మరియు ప్రొఫెసర్ కె కాంచనల ఆధ్వర్యంలో గౌరవ రిటైర్డ్ కళాశాల తెలుగు అధ్యాపకులు ముంగా జయరాజు అధ్యక్షతన భారీ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా డాక్టర్ యన్ టి వెంకటేశ్వరరావు పాల్గొనటం జరిగింది ఈ కార్యక్రానికి ప్రముఖ ఆహ్వానితులుగా శ్రీ శ్రీ కళాశాలల యాజమాన్యం మేము సైతం అని 100 మందికి పైగా మహిళలకు చీరాల పంపిణీ కి సహకారం అందించి కార్యక్రమంలో భాగస్వాములుగా పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో మండల ప్రథమ పౌరురాలు ఎంపీపీ పి వనజాక్షి రాజేష్,ఇంజనీర్ శ్రీనివాసరావు,ఎంపిటిసి మేడా తిరుపతి రావు,తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు మేడా రాజశేఖర్,ఎస్.సి సెల్ జిల్లా నాయకులు కోలేటి రంగారావు,గ్రామ ఉప సర్పంచ్ మేడా మల్లయ్య తదితరులు పాల్గొని డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ విగ్రహానికి పూల మాలలతో ఘన నివాళులు అర్పించడం జరిగింది అనంతరం ప్రముఖులు డాక్టరేట్ గ్రహీత డాక్టర్ యన్ టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అంబేత్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు చదువుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని అణగారిన జీవితాలకు వెలుగులు తీసుకురావాలి అంటే అది ఒక్క విద్య వల్లనే సాధ్యం అని రాజ్యాంగం ద్వారా అంబేత్కర్ ఇచ్చిన వెలుగులను పొందాలి భారత రాజ్యాంగం ఈ రోజు యావత్ ప్రపంచానికి దిక్సూసి గా ఆచరిస్తున్నారు అంటే ఎంతటి గొప్ప ్ఞన సంపదతో భావితరాలకు మార్గదర్శకంగా వేలెత్తి ఇది నీ రహదారి అని చూపిన మహనీయుడి కొనియాడుతూ కుల మత వ్యవస్థ కు అతీతంగా మనందరం ఒక్కటే అనే ఆలోచన చెయ్యాలని కలిసి మెలసి అన్న దమ్ములుగా బ్రతకాలని నాకే అదే ఇస్తామని వారి అభిప్రాయాలను తెలియచేసారు, అనంతరం శ్రీ శ్రీ కళాశాల డైరెక్టర్ వెంకట్ మాట్లాడుతూ కులవ్యవస్త లేని జీవిన విధానం ఉండాలని మా కళాశాలలో బలహీన వర్గాల విద్యార్థినీ విద్యార్థులకు కూడా అందుబాటులో ఉండేలా విద్య యొక్క అవశ్యకతను గుర్తించి వారిని కూడా ప్రోత్సహిస్తూ ఎందరినో తీర్చి దిద్దే అవకాశం కలిగిందని,ఆ నాడు మహానుభావుడు డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ చేసిన త్యాగాన్ని స్మరించుకుంటూ వారి అడుగుజాడలలో మా కళాశాల లో గ్రామాల నుండి వచ్చే విద్యా కుసుమాలకు మా వంతు సహాయ సహకారాలు అందించటం జరుగుతుందని తెలియచేస్తూ గ్రామీణ వృద్ధ మహిళలకు చీరాల పంపిణీ చేయటం జరిగింది అనంతరం తాతకుంట్ల గ్రామ పంచాయితీకి డాక్టరేట్ సాధించిన ఘనతకు డాక్టర్ యన్ టి వెంకటేశ్వరరావు కి గ్రామ ప్రజల తరపున సన్మానించటం జరిగింది ఈ సందర్భంగా వక్తలు అంబేత్కర్ గారి ఖ్యాతి గురించి వివరించటం జరిగింది.

## మిర్యాలగూడలో బహుజన్ ముక్తి పార్టీ
## ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు





**మిర్యాలగూడ 14 ఏప్రిల్,( న్యూస్ : 9 )** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో మహనీయులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ,జయంతి సందర్భంగా బహుజన్ ముక్తి పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూల మాలలు సమర్పించి నివాళులర్పించడం జరిగింది. అనంతరం మిర్యాలగూడ పట్టణంలోని అవంతిపురం వద్ద గల వృద్ధ ఆశ్రయంను సందర్శించి వృద్ధులతో ముచ్చటించి వారి సమస్యలను తెలుసుకొని వారిని ఓదార్చిన అనంతరం వారికి పండ్లు, ఫలహారాల తోపాటుగా దాహం తీర్చడానికి మట్టి కుండలను ఆశ్రయానికి బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సహకరించిన కమ్మర సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇరాపురి రామకృష్ణకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ... అనంతరం ఈ సందర్భంగా బహుజనముక్తి పార్టీ ముఖ్య శ్రేణులు పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి,వర్ధంతులకు పూల మాలలతో నివాళులర్పించి గుర్తు చేసుకోవడం మాత్రమే కాకుండా ఆయన సిద్ధాంతాలను,ఆశయాలను కూడా తూచా తప్పకుండా అమలు చేసినప్పుడే ఆయనకు మనము సమర్పించే నిజమైన నివాళులని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బహుజన్ ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య,రాష్ట్ర సహాయ కార్యదర్శి శిరిశాల శ్రీనయ్య,నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ, నల్లగొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు చెన్నబోయిన వెంకట నరసమ్మ, మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ మోసిన్,గిరిజన నాయకులు సైదా నాయక్,కిషన్ నాయక్, ఎకో నారాయణ,శిరీశాల లక్ష్మీనారాయణ,కడమంచి నరేందర్,వజ్రగిరి విజయ్ తోపాటుగా తదితరులు పాల్గొనడం జరిగింది.

## సామాజిక సమానత్వ సాధనకు కృషిచేసిన మహనీయుడు బి.ఆర్
### అంబేద్కర్:ఏపీజీఇఏ క్రోసూరు తాలూకా యూనిట్ అధ్యక్షులు శిఖా శాంసన్



**పల్నాడు జిల్లా ప్రతినిధి:-** పేదల పాలిట ఆశాజ్యోతి, అభాగ్యుల పాలిట భవిష్యత్తు కాంతి, అసమాన తలనే చీకటిని చీల్చి అనగారిన వర్గాల జీవితాల్లో వెలుగుల వేకువ తెచ్చేందుకు వచ్చిన వేగుచుక్క, కుల, మత, వర్గ, తారతమ్యాలు లేని జాతి కోసం అహర్నిశలు శ్రమించిన దార్శనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పల్నాడు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఏ) అధ్యక్షులు శిఖా శాంసన్ పేర్కొన్నారు. సోమవారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం ను ఏపీ జిఈ ఏ క్రోసూర్ యూనిట్ ఆధ్వర్యంలో క్రోసూర్ పిహెచ్సిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాంసన్ మాట్లాడుతూ విశ్వ విజ్ఞాని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. మహిళ ల సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయ, అలాగే సాధికారత సమస్యలపై విప్లవాత్మకమైన ఆలోచనలు కలిగిన గొప్ప దార్శనికుడు భీమారావు అంబేద్కర్ అని ఆయన అన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి శాంసన్ పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ రాణి, ఫార్మసిస్ట్ ఫాతిమా, ల్యాబ్ టెక్నీషియన్ ప్రభాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రేమ రాజ్, షైనా పాల్గొన్నారు.

## భారతరత్న డా. బి ఆర్ అంబేద్కర్
## జయంతి ఘన వేడుకలు.





### బహుజన దళిత ఐక్యవేదిక విస్సన్నపేట

**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** విస్సన్నపేట మండల ప్రధాన కూడలిలో ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి కొండా రాజ్ కుమార్అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ పిల్లి వనజాక్షి,రాజేష్ దంపతులు, గ్రామ సర్పంచ్ సదుపాటి నాగమల్లేశ్వరి, కోటేశ్వరరావు దంపతులు, ఎంపీడీఓ చిన రేట్నాలు పూలదండలు వేసి నివాళులు అర్పించారు ఐక్యవేదిక అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివార రావు,ప్రధానకార్యదర్శి కొండా రాజకుమార్, ఐక్యవేదిక నాయకులు గొర్రెలాజర్,మేశపం లక్ష్మయ్య,లాయర్ ప్రకాష్,డాక్టర్ విజయ్,సూరి రాజు, ఓలేటి దుర్గారావు,మేడా కమలాకరరావు, బ్రహ్మం,ధనరాజు,ముంగా జయరాజు,కోపల్లి భాస్కరరావు ,వీరకోటి,గంధం రామారావు, యాకోబు, జయకర్, వీర్లకిషోర్,కోపూరు తిరుపతిరావు, ఆర్ నాగేశ్వరరావు,లింగాల వెంకటరత్నం,బలుసుపాటి వెంకటస్వామి, పవన్ , సీపీఎం నాగరాజు,జ్ఞాన రత్నం,కొండ ,మల్లయ్యస్వామి, హరనాధ ్,యాసిన్, జ్ఞానరత్నం, చందు,మెశపం ప్రభాకర్, సుధా కర్, మల్లయ్య రాజేంద్రప్రసాద్,గుడ్డల రాంబాబు,తిరుమల శీను,పల్లిపారాంబాబు, దగ్గులదాసు, యాసిన్,లాయర్ ఆలీ,మసీదు అధ్యక్షులు జానీ, బాజీ మరియు పార్టీలకు అతీతంగా వివిధ రాజకీయ నాయకులు అభిమానులు, బీజేఆర్ యూత్ విస్సన్నపేట, పుత్రేల సౌత్ యూత్, సందీప్ యన్ జీ ఓ, మొదలగు వారు పెద్ద సంఖ్యలో పాల్గొని పూల మాలలతో ఘన నివాళులుఅర్పించికార్యక్రమాన్ని విజయవంతం

## కుషాయిగూడ బస్ డిపోలో
## రమాబాయి అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**ఉప్పల్, ఏప్రిల్ 14(న్యూస్ 9):** భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని, త్యాగమూర్తి మాత రమా బాయి అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం కుషాయిగూడ బస్ డిపోలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని బస్ డిపో మేనేజర్ మహేష్ కుమార్ వైభవంగా ప్రారంభించారు. “జై భీమ్ – జై జై భీమ్” నినాదాలతో ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఆనందరావు, మెకానికల్ ఫోర్‌మెన్ వ్యాస్, టిఐ ఉమానందిని, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ పద్మారావు, రాష్ట్ర నాయకులు కౌసల్య, రవికిరణ్, సిహెచ్ నర్సింగరావు, అసోసియేషన్ కార్యదర్శి ఆట పండరి, అధ్యక్షులు చక్ర మోహన్,కోశాధికారి అంగులూరి రామకృష్ణ, ఉపాధ్యక్షులు సుగుణాకర్, ప్రచార కార్యదర్శి ప్రభాకర్, గ్యారేజ్ కార్యదర్శి రవీందర్, బీసీ, మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సహాఅనేకసభ్యులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## అంబేత్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన
## నివాళులు అర్పించిన తెలుగు తమ్ముళ్ళు



**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** విస్సన్నపేట మండల కేంద్రంలోనీ అంబేత్కర్ సెంటర్ లో ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ 134 జయంతి సందర్భంగా వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు వ్యవహరించాలని చదువు ద్వారా అపార విజ్ఞాన్ని సంపాదించి అనేక అవమానాలు భరించి కుటుంబాన్ని సైతం ప్రజల హితం కోసం త్యాగం చేసిన గొప్ప మానవతావాది రాజ్యాంగ ప్రధాత అన్ని కులాలకు ఆరాధ్య దైవంగా సమ న్యాయం తాను రాసిన రాజ్యాంగం ద్వారా అందించిన సాక్షాత్తు మానవ రూపంలో జన్మించి మానవాళికి విధి విధానాలు చూపించిన మహనీయుడి శిరస్సు వంచి నమస్కారాలు తెలియచేస్తూ అంబేత్కర్ లాంటి వ్యక్తి యొక్క త్యాగం శిరస్మరణీయం గా భావిస్తూ పూల మాలలతో సత్కరించి జనం దిన శుభాకాంక్షలతో ఘన నివాళులు అర్పించిన తెలుగుదేశం పార్టీ మాజీ ఏయంసి డైరెక్టర్ గరిమెళ్ళ లోకేశ్వరరావు,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మురుగుల ప్రసాద్,తెలుగుదేశం పార్టీ నాయకులు వేమన,నవీన్ తదితరులు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134 వ
## జయంతి వేడుకలలో గడ్డి కృష్ణారెడ్డి గారు



**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం రామచంద్రాపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎ.కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలో తుళ్లూరు కృష్ణ,కొప్పాల బాబు, అలవాల నాగ ప్రసాద్ రెడ్డి,పందిళ్ల నాగరాజు మరియు పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావికి ఘన నివాళులు.



**మిర్యాలగూడ 14 ఏప్రిల్ ( న్యూస్ : 9 )** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సామాజిక వేత్త కొత్తపల్లి సైదులు పూలమాలలతో ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావని కుల నిర్మూలన కోసం అవిశ్రాంతంగా అలుపెరగని శాంతియుతంగా కాగితం,కలంతో పోరాటం చేసి అందరికీ సమాన హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని ఈ సందర్భంగా అన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించడమే అంతిమ లక్ష్యంగా ఆయన జీవితం కొనసాగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త వేద న్యూస్ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జ్ దళితరత్న కొత్తపల్లి సైదులు తోపాటుగా వారి కుమారులు, రేపటి నవతరం సమాజ సేవలో నవభారత నిర్మాణ పౌరులుగా కొత్తపల్లి అఖిల్, కొత్తపల్లి అభిరామ్ లు ఆయన స్ఫూర్తితో సమాజ శ్రేయసు కొరకు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ ఆయన జీవిత చరిత్రను బోధించినట్లు తెలియజేయడం జరిగింది. అలాగే సమాజంలోని యువతరం ఆయన జీవిత చరిత్రను తెలుసుకొని స్ఫూర్తితో అంకితభావంతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించడం జరిగింది

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి





**వర్ధన్నపేట :** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా వర్ధన్నపేట టౌన్ సెంటర్ గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి మహనీయునికి ఘన నివాళులు అర్పించిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు. అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ గారు చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.... తొలుత వర్ధన్నపేట టౌన్ వివేకానంద విగ్రహం నుంచి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు జై భీమ్ అని నినాదాలు చేస్తూ దళిత సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాదయాత్ర నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజు గారు....అనంతరం ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ:- ...తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాధ్యం చేసిన అంబేద్కర్ గారి రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి అని గుర్తుచేశారు. మహాశయుని ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోసం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలతో సామాజిక న్యాయం కోసం అవిరాళ కృషి చేస్తోందని చెప్పారు..ారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారూ. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు. అటువంటి మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలకు, కష్టపడ్డ ప్రతి వ్యక్తికి పేరుపేరునా అభినందిస్తున్నట్లు తెలిపారు.రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు. అణగారిన వర్గాలకి డా బి ఆర్ అంబేద్కర్ గారు ఆశా కిరణం అని బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు అని తెలియజేసా రు...దళితులందరూ మద్యం మాంసాలకు దూరంగా ఉండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి దీక్షను తీసుకొని మంచి మార్గంలో నడుస్తూ ఆయన చేసిన సేవలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు....డాక్టర్ అంబేద్కర్ గారి పేరిట రాష్ట్ర ప్రభుత్వం నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్యను, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుంది అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి స్వప్నాలను నిజం చేయడానికి అందరూ కలిసి పాటుపడాలని ఎమ్మెల్యే నాగరాజు గారు పిలుపునిచ్చారు....ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు....

## గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ పరిధి లోని నాయుడు పంపు జంక్షన్ నందు బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి మహనీయునికి ఘన నివాళులు అర్పించిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే

**వరంగల్ :** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ పరిధి లోని నాయుడు పంపు జంక్షన్ నందు బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి మహనీయునికి ఘన నివాళులు అర్పించిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు....అనంతరం ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ:- ...భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారూ. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు. అటువంటి మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలకు, కష్టపడ్డ ప్రతి వ్యక్తికి పేరుపేరునా అభినందిస్తున్నట్లు తెలిపారు.రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు. అణగారిన వర్గాలకి డా బి ఆర్ అంబేద్కర్ గారు ఆశా కిరణం అని బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు అని తెలియజేసారు...దళితులందరూ మద్యం మాంసాలకు దూరంగా ఉండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి దీక్షను తీసుకొని మంచి మార్గంలో నడుస్తూ ఆయన చేసిన సేవలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు....అలాగే నాయుడు పంపు జంక్షన్ ను అంబేద్కర్ జంక్షన్ గా పేరు మార్చాలని ఇక్కడ భారీ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించాలని ఆయన తెలియజేశారు హనుమకొండ అంబేద్కర్ జంక్షన్ లాగా మరో అంబేద్కర్ జంక్షన్ గా ఇక్కడ ఏర్పడాలని దీని విషయంలో కొండ సురేఖ మంత్రివర్యుల తోటి మరియు కలెక్టర్ గారి తో మాట్లాడి అనుమతులు తీసుకుంటామని తెలియజేశారు వారికి మాదిగ సంక్షేమ సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రాజ్యంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌కు రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ, తెలుగు రాష్ట్రాల సీఎంల నివాళి!



**న్యూఢిల్లీ,** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా దేశ ప్రజలు ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీలు నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. వీరితో పాటు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్, రాజ్యసభలో సభా నాయకుడు జెపి నడ్డా, రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు....

## భారత రత్న, నవభారత నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి లక్ష్మి దేవిపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు.

**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 14** ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ మైనారిటీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మొహమ్మద్ సర్వర్ అహ్మద్ మాట్లాడుతూ విశ్వ మానవుడు అంబేద్కర్ అనగారిన వర్గాలకు ఆశాజ్యోతి, ఆధునిక భారత నిర్మాత బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రపంచ దేశాల మెప్పు పొందిన అపార మేధావి, నేను నా దేశ ప్రజల చేతికి పదునైన కత్తి ఏది ఇవ్వలేదు

# భూ భారతి-రైతుకు చుట్టం





**వర్ధనపేట:** కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రారంభత్స కార్యక్రమం.. రైతు అవగాహన సధస్సులో పాల్గొన్న తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి వర్ధనపేట నియోజకవర్గం: ఇవాల తెలంగాణ భూ పారిపాలనలో నూతనాధ్యాయ ప్రారంభమైంది.భూ భారతి చట్టం మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్ లోని శిల్పకళా వేదిక నుంచి ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసింది.
ఈ సందర్భంగా మడికొండ రైతువేదిక కేంద్రంలో తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ ఇవాళ రైతు సోధరులతో కలసి రైతు నేస్తం ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను కొనియాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపఠానికి పాలభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా మడికొండ రైతు వేధిక లో జరిగిన విడియో కాన్ఫరెన్స్ లో తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి స్థానిక రైతులతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతాంగం సమస్యలను కాన్ఫరెన్స్ లో పాల్గొన్నజయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వ్యవసాయ శాస్త్రవేత్తలతో మాట్లాడారు.ఈ సందర్భాంగా తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ ధరణి స్థానంలో రైతు సోదరులకు చాల సౌకర్యవంతంగా భూ భారతి పోర్టల్ తీసుకొచ్చినట్లు వివరించారు. భూభారతి ద్వారా వెంటనే రిజిస్ట్రేషన్లు,మ్యుటీషన్లు జరగుతాయని రైతులకు చైర్మన్ జంగా రాఘవ రెడ్డి వివరించారు.భూ భారతి తో గ్రామాల్లో రెవెన్యూ సేవలు మళ్లీ ప్రారంభమౌతయని చైర్మన్ జంగా రాఘవ రెడ్డి పెర్కొన్నారు.ఈ సందర్భంగా రైతులు వ్యవసాయం లభసాటిగా ఉండాలంటే వరి బదులు ఆయిల్ పాం తోటలు సాగు చేస్తే మంచి లభాలు గడించవచ్చని అందుకు తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ పని చేస్తుందని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ కార్పోరేటర్ తోట్ల రాజు,రైతు సంఘాల నాయకులు, కాంగ్రెస్ నేతలు పాల్గోన్నారు%ా..

# మావో'లకు వ్యతిరేకంగా పోస్టర్లు!

**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 14** ఏటూరునాగారం మండలంలోని పలు ప్రాంతాల్లో సోమవారం మావోయిస్టులకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు కల కలం సృష్టిస్తున్నాయి. ఆదివాసీ యువజన సంఘం పేరుతో ప్రధాన కూడళ్లు, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో పోస్టర్లు వెలిశాయి. ఆదివాసీలను అడవుల్లోకి వెళ్లకుండా బాంబులు పెట్టి అడ్డుకుంటున్నారని, ఆదివాసీల మీద 'మావోల అప్రకటిత యుద్ధం ఏంటని ప్రశ్నించారు. ఆదివాసీలను చంపటం మీ సిద్ధంతమా? ఇందుకోసమేనా మీ పోరాటం అని కర్రీ గుట్టపైకి ఆదివాసీలు రావద్దు.వస్తే బాంబులు పేల్చి చంపేస్తాం. మావోయిస్టుల హెచ్చరిక ఇదేనా మీ సిద్ధాంతంఇందుకోసమేనా మీ పోరాటంఆదివాసీల మీద మావోయిస్టుల అప్రకటిత యుద్ధం? కర్రిగుట్టలో మందు పాత్రలు మావోయిస్టులారా తీరవా మీ రక్త దాహాలు. అంటూ వాల్ పోస్టర్లో పేర్కొన్నారు.ప్రాంతాలలో వాల్ పోస్టర్లు వెలిశాయి. వాల్ పోస్టర్లు కలకలం రేపుతున్నాయి

## నాటు సారా(గుడుంబా) తయారుచేసిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవు

**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 14** ప్రజల ప్రాణాలకు హాని కలిగించే నాటు సారా(గుడుంబా) ను తయారుచేసినా, ప్రజలకు విక్రయించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా.శబరీష్.పి ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లాలో 2024 జనవరి నుండి డిసెంబర్ వరకు నాటు సారా(గుడుంబా) తయారుచేసిన, సరఫరా చేసిన, విక్రయించే వారి పైన 184 కేసులు నమోదు చేశామని, 3023 లీటర్ల నాటుసారా(గుడుంబా) స్వాధీనం చేసుకున్నామని, అట్టి కేసులలో 216 మందిని అరెస్టు చేశామని తెలియజేశారు. అలాగే 2025 జనవరి నుండి ఏప్రిల్ 10 వరకు వరకు నాటు సారా(గుడుంబా) తయారుచేసిన, సరఫరా

## భారీ వడగండ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు తక్షణమే ప్రభుత్వం పంట నష్టపరిహారం అందించాలి

**ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 14** ములుగు జిల్లా ఏటురునాగారం మండల పరిధిలో నిన్న సాయంత్రం కురిసిన భారీ వడగండ్ల వర్షానికి, ఈదురు గాలులకు సుమారు 1000 ఎకరాలు వరి పంట కింద పడిపోయి వడ్లు రాలిపోయి నష్టపోయినట్టు రైతులు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి పంట పండిస్తే తీర చేతికందే సమయానికి కురిసిన అతి భారీ వర్షానికి వరి పంట నష్టపోయినట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు పంట నష్టపోయిన రైతులకు వెంటనే తక్షణ సహాయం కింద ఎకరానికి 30 వేల రూపాయల పంట నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా , సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి , పోరిక గోవింద నాయక్, తాదూరి రఘు, తక్కల్ల పెల్లి మోహన్, గోవిందరావుపేట మాజీ జడ్పిటిసి తుమ్మల హరిబాబు, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, కాళ్ల రామకృష్ణ, వావిలాల ముత్తయ్య, రైతులు ఎస్.కె హస్సేన్, బాలయ్య, ఎండి అబ్బార్, కొండగుర్ల ముత్తయ్య, హరిబాబు, ఇస్మాయిల్, అజార్, బండి లక్ష్మి, కొప్పుల వెంకట్రావు, తదితరులు పాల్గొనడం జరిగింది

# బీసీ రాజ్యాధికార సమితినీ విజయవంతం చేయాలి

**ప్రతి గ్రామానికి నూతన కమిటీలు వేయాలి - బీసీ రాజ్యాధికార వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్**

**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 14** బీసీలు ఆర్థికంగా, సామాజికంగా రాజకీయ ంగా,రాజ కీయాలో దూరంగా ఉండటం చూసి, మన బిసిలం ఎందుకు రాజకీయాల్లో రణించలేం అనే భావనాతో బీ సీ రాజ్యాధికార సమితి నిఏర్పాటు చేశారు..దీనిని ప్రతి గ్రామంలో , మండలంలో, జిల్లాలో కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు.. అందులో భాగంగా ములుగు జిల్లాలో బీ సీ రాజ్యాధికార సమితి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.. దీనికి వ్యహరకర్తగా డాక్టర్ పల్నాటి నరేష్ పూర్తి బాధ్యతలతో ముందు ఉండి నడిపించడం జరిగింది.. అలాగే వివిధ ప్రాంతాల నుండి బీసీ రాజ్యాధికార అధ్యక్షులు రావడం జరిగింది. మహబూబాద్, కరీంనగర్, హన్మకొండ, పాలకుర్తి, నర్సంపేట మొదలగు ప్రాంతాల నుండి రావడం జరిగింది.ములుగు జిల్లా కమిటీ అధ్యక్షులుగా నగేష్ వడ్డేపల్లి కి బిసి రాజ్యాధికార సమితివ్యస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ నియామక పత్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలుగొండ సదానందం. పల్నాటి రాజేందర్. పల్నాటి సురేష్. కొక్కుల రాజేందర్. తదితరులు పాల్గొన్నారు

# ఏకలవ్యుని స్ఫూర్తిగా ఎస్టీ వర్గీకరణ సాధిస్తాం

**చలో ఇల్లందుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం**
**తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు**

**ములుగు, ప్రతినిధి ఏప్రిల్ 14** విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో వెను కబడిన ఎరుకల కులస్తులకు ఎస్టీ వర్గీకరణ జరిగితేనే న్యాయం జరుగుతుందని , ఏకలవ్యుని స్ఫూర్తిగా ఎస్టీ వర్గీకరణ సాధిస్తామని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం లోకిని రాజు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ తో పాటు ఎస్టీ వర్గీకరణ చేయాల్సి ఉండగా ప్రభుత్వాలు దీనికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం వలన విఫలమయ్యాయని అన్నారు. మందకృష్ణ మాదిగ పోరాటంతో ఎస్సీ వర్గీకరణ జరిగిందని ఎస్టీ వర్గీకరణ కోసం ఈ నెల 17న ఇల్లందు లో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో చేపడుతున్న భారీ బహిరంగ సభకు ఎరుకల తరపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు. వెంటనే ఎస్ టీ వర్గీకరణ కోసం కమీషన్ ను నియమించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీలమైన ఎరుకల కులస్తులు అన్ని రంగాల్లో రాణించేలా అందరిని ఏకం చేస్తూ ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ కోసం తుడుం దెబ్బతో కలిసి ఇతర ఆదివాసి కులాలను కలుపుకొని ముందుకు వెళ్తామన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చినా , తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనా ప్రభుత్వాలు మాత్రం ఎరుకల కులస్తుల జీవితాల్లో ఎలాంటి మార్పులు, అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్టీ వర్గీకరణ సాధించడం కోసం ప్రతి ఎరుకల కులస్తుడు ఏకలవ్యుడిలా మారి ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేతరి రాజశేఖర్, నాయకులు మానుపాటి రమేష్ , లోకిని సమ్మయ్య, కేతిరి బిక్షపతి, పల్లకొండ భాస్కర్ , పల్లకొండ ఎల్లా స్వామి, సాల బాబు, జంగాలపల్లి రాజు, పాలకుర్తి ప్రమీల, కూరాకుల సరోజన, దేవర్ల పరమేష్ , కేతిరి అశోక్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కి ఘన నివాళి

**దళిత పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి**
**అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలి**
**అంటరానితనాన్ని రూపుమాపిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బానోత్ రవి చందర్**




**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 14** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని, వారు రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగానే ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని జిల్లా గ్రంధాలయ చైర్మన్ భానోత్ రవిచందర్ అన్నారు.
సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు (స్థానిక సంస్థల) కలెక్టర్ సంపత్ రావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముందు అంబేద్కర్ చిత్రపటానికి పలువురు పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో రవిచందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళిత పక్షపాతిగా కొనసాగుతున్నారని, అంటరానితనాన్ని రూపుమాపిన మహావ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. కులాలకు మతాలకు అతీతంగా రాజ్యాంగాన్ని రూపొందించి అన్ని వర్గాల వారికి సమానత్వం ఉండే విధంగా రాజ్యాంగంలో పొందుపరిచారని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశారని తెలిపారు. దళితుల కోసం ఆయన చేసిన కృషి ఎన్నటికీ మరువలేమని, దళితుల వెనుకబడుతనాన్ని రూపుమాపేందుకు పట్టుబట్టిన విక్రమార్కుల కృషి చేశారని అన్నారు.
జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా అదనపు (స్థానిక సంస్థల )కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ కార్యక్రమంలో కలెక్టర్ కచ్చితంగా పాల్గొంటారని అనుకున్నప్పటికీ నేడు హైదరాబాద్లో జరిగిన సమావేశానికి హాజరు కావలసి ఉండగా కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని, దళిత సంఘాల నాయకులు చెప్పిన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుపోనున్నట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి త్యాగం ఎన్నటికీ మరువలేమని, నేటి విద్యార్థులు యువత ఆయన గొప్పతనాన్ని తెలుసుకోవాలని సూచించారు. దేశంలో గొప్ప నాయకుల కృషిని వారి మరణ అనంతరమే విగ్రహాలు ఏర్పాటు చేస్తారని, అంబేద్కర్ బతికుండగానే ఆయన చేసిన సేవలను గుర్తించి 1950లోనే విగ్రహం ఏర్పాటు చేశారని అన్నారు. అంబేద్కర్ ఏర్పాటు చేసుకున్న లైబ్రరీలో 50 వేల పుస్తకాలను పొందుపరచుకొని వాటిని పఠనం చేశారని, వీధిలైట్ల మధ్య విద్యాభ్యాసం చేసి గొప్ప వ్యక్తిగా ఎదిగారని కొనియాడారు. తక్కువ సమయంలోనే ఉన్నత చదువు చదివి లండన్ ఎకనామిక్ పట్టాను పొందారని, విద్య నేర్చుకోవడం ద్వారానే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు.
చదువు నేర్చుకోవడంలో విద్యార్థులు నిర్లక్ష్యం వాయించవద్దని, విద్యతోనే తలరాతలు మారుతాయి అని అన్నారు.
అంతకుముందు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ దగ్గర ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా గ్రంథాల చైర్మన్ బానోతు రవి చందర్, జిల్లా అదనపు ( స్థానిక సంస్థల ) కలెక్టర్ ఏం సంపత్ రావు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి లక్ష్మణ్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, దళిత సంఘ నాయకులు, ప్రజా సంఘ నాయకులతో కలిసి పూలమాల వేశారు.బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులముల వెల్ఫేర్ అధికారి ఎస్ లక్ష్మణ్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులా రవి , డి సి ఓ సర్దార్ సింగ్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, కలెక్టరేట్ కార్యాలయ ఏవో రాజ్ కుమార్ , జేఏసీ అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ సభ్యులు జన్ను రవి, చుంచు రవి, మహేష్ నాయక్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నక్క బిక్షపతి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇరుగుపైడి, నెమలి నరసయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బురి సతీష్,మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ సాగర్, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ప్రధాన కార్యదర్శి నూనె రాములు, తెలంగాణ నిరుపేదల సంక్షేమ సొసైటీ నాయకులు కొట్టేపాక ప్రభాకర్, మేడిపల్లి శ్యాము ప్రజాసేన వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మ కంటి రమేష్ వర్మ, చిందు హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు, మైనార్టీ నాయకులు హైమద్ పాషా, సిపిఐ నాయకులు జంపాల రవీందర్, సారంగపాణి రజక హక్కుల పోరాట సమితి అధ్యక్షులు, బీసీ అధ్యక్షులు చింత నిప్పుల బిక్షపతి,అంబేద్కర్ వాదులు వివిధ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ యూనివర్సిటీ కాలేజీ గోడలకు 'ఆవు పేడ' పూతలు



**ఢిల్లీ :**చదవేస్తే ఉన్నమతి పోయినట్టుగా ఉంది.. ఢిల్లీ యూనివర్సిటీ వ్యవహారం అంటూ.. నెటిజన్లు నిప్పులు చెరుగుతున్నారు. ఇక, మేధావులు, హక్కుల సంఘాలు, కమ్యూనిస్టు నాయకులు అయితే.. దుమ్ము రేపుతున్న స్థాయిలో.. ఆర్ ఎస్ ఎస్ భావజాలం పూర్తిగా యూనివర్సిటీ కాలేజీలకు అలుముకుందని అంటున్నారు. ఇంతకీ.. ఇంత వివాదానికి కారణం.. కాలేజీలోపలి గోడలకు స్వయంగా ప్రిన్సిపాల్ ఒకరు ఆవుపేడను పూతలుగా పూయడమే!చిత్రంగా ఉన్నప్పటికీ.. నిజం. ఢిల్లీ యూనివర్సిటీ పరిధిలో.. ఢిల్లీలోనే ఉన్న ఝున్సీలక్ష్మీబాయి కాలేజీలో ఈ ఘన కార్యం జరిగింది. సాక్షాత్తూ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రత్యూష వత్సల.. కాలేజీలోని తరగతి గదుల లోపలి గోడలకు రైతుల నుంచి సేకరించిన.. ఆవు పేడను ముద్దలు ముద్దలుగాతీసుకుని స్వయంగా అలికారు. దీనికిగాను ఆమె ఉపాధ్యాయులను కూడా ఆదేశించారు. కానీ, వారు రాబోమని నిరసన వ్యక్తం చేయడంతో స్వయంగా ప్రిన్సిపాలే రంగంలోకి దిగారు.ఇదీ.. వాదన..ఇక, ఈ వ్యవహారం.. వీడియోలుగా మారి.. సోషల్ మీడియాలో రచ్చ రేగింది. చదవేస్తే ఉన్నమతి పోయిన ట్టు కళాశాల లోపలి గోడలకు ఆవుపేడ పూతలేంటి? మహాప్రభో అంటూ.. కామెంట్లు తీవ్రమయ్యాయి. దీనిపై కాలేజీ ప్రిన్సిపల్ సుదీర్ఘవివరణ ఇచ్చారు. ప్రస్తుతం వేసవి తారెత్తుతున్న నేపథ్యంలో విద్యార్థులు ప్రశాంతంగా.. చల్లదనంలో చదువుకునేందుకు గాను.. ఇలా క్లాస్ రూమ్ గోడలకు ఆవుపేడ పూసినట్లు ప్రిన్సిపాల్ డా. ప్రత్యూష్ వత్సల వివరణ ఇచ్చారు.అయితే.. దీనిపై విపక్షాలు మాత్రం మోడీ సర్కారుపై విరుచుకుపడుతున్నాయి. గోవు.. ఇప్పుడు కాలేజీ గోడలకు సైతం ఎక్కిందంటూ ఎద్దేవా చేస్తున్నారు. మేధావులు కూడా.. ఆవు పేడతో చల్లదనం వస్తుందని ఎక్కడాలేదని.. పైగా తడిస్తే.. దాని నుంచి వాసన వస్తుందని.. విద్యార్థులకు ఏమాత్రం అది సౌకర్యంగా కూడా ఉండబోదని పెదవి విరుస్తున్నారు.

# టీటీడీకి భారీ విరాళం అందించిన పవన్ కళ్యాణ్ భార్య



**తిరుమల:**ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజినోవా తిరుమల శ్రీవారికి భారీ విరాళం అందజేశారు. ఇటీవల సింగపూర్‌లో జరిగిన అగ్నిప్రమా దంలో గాయపడిన తన కుమారుడు మార్క్ శంకర్ సురక్షితంగా బయటపడటంతో ఆమె మొక్కు తీర్చుకున్నారు. ఇందులో భాగంగానే ఆమె టీటీడీ ఎస్వీ అన్నదానం ట్రస్టుకు రూ.17 లక్షల విరాళం అందజేశారు. ఈ మొత్తాన్ని తన కుమారుడు మార్క్ శంకర్ పేరు మీద చెక్కు రూపంలో అధికారులకు అందజేశారు.అంతకుముందు అన్నా లెజినోవా వేకువజామున శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆమెకు వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆదివారం నాడు ఆమె శ్రీవారికి తలనీలాలు సమర్పించి, కుమారుడు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.శ్రీవారికి మొక్కులు చెల్లించుకునే క్రమంలో అన్నా లెజినోవా తిరుమలలోని గాయత్రి సదనంలో టీటీడీ ఉద్యోగుల సమక్షంలో డిక్లరేషన్ పత్రాలపై సంతకం చేశారు. అనంతరం ఆలయ సంప్రదాయాలను అనుసరించి, మాడ వీధుల్లో శ్రీ భూ వరహా స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భూ వరహా స్వామి దర్శనం తర్వాత కల్యాణకట్టకు చేరుకొని భక్తులతో కలిసి తలనీలాలు సమర్పించారు.వివాహానికి ముందు క్రిస్టియన్ అయిన అన్నా లెజినోవా, పవన్ కళ్యాణ్ ను వివాహం చేసుకున్న తర్వాత హిందూ ధర్మాన్ని ఆచరిస్తున్నారు. ఆమె గతంలో పలుమార్లు పవన్ కళ్యాణ్ తో కలిసి వివిధ దేవాలయాలను సందర్శించారు. ఇటీవల కుంభమేళాలో కూడా పవన్ తో కలిసి పవిత్ర స్నానం చేశారు.అయితే తిరుమలలో ఆమె సాధారణ భక్తురాలిగా తలనీలాలు సమర్పించడం .. డిక్లరేషన్ ఇవ్వడంపై సోషల్ మీడియాలో హర్షం వ్యక్తమవుతున్నాయి. పవన్ కళ్యాణ్ అభిమానులు , జనసేన కార్యకర్తలు ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు. ఆమె వ్యక్తిగత విశ్వాసాలను గౌరవించాలని కోరుతున్నారు.మొత్తానికి తన కుమారుడి క్షేమం కోసం అన్నా లెజినోవా చేసిన ఈ భారీ విరాళం.. ఆమె తిరుమల సందర్శనపై అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# టెట్రా ప్యాకెట్లలో మద్యం ఆదాయం కోసం రేవంత్ యత్నం



**హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయానికి మించిన ఖర్చులు పెరిగాయి. అమలు చేయాల్సిన పథకాలు బారెడు ఉండగా.. వస్తున్న ఆదాయం.. మూరెడు కూడా లేకపోవడంతో నానా తిప్పలు పడుతు న్నారు. ఇక, కేంద్రం నుంచి సహకారం.. నేతి బీరలో నెయ్యి ఎంతో ఉంటుందో ..ఖచ్చితంగా అంతే ఉంది. దీంతో ఇప్పుడు ఆదాయార్జన పై సర్కారు దృష్టి పెట్టింది. ఈ క్రమంలో మద్యాన్ని మించిన మహత్తర వనరు లేదని భావించిన సర్కారు.. దీనిని మరింత చేరువ చేసేందుకు.. ప్రయత్నించింది.ఈ క్రమంలోనే ఫ్రూట్ జ్యూస్ తరహాలో టెట్రా ప్యాకెట్లలో మద్యం విక్రయాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇదంతా లోగుట్టుగా జరిగినా.. మీడియా పెరుమాళ్లు పట్టేసి.. బహిరంగం చేసేశాడు. ఈ క్రమంలో ఇప్పటి వరకు.. బాటిళ్లలో విక్రయించిన 180 ఎంఎల్ స్థానంలో ఇక నుంచి పెగ్గు మందును కూడా.. టెట్రా ప్యాకెట్లో విక్రయించనున్నారు. అదేవిధంగా 90 ఎంఎల్‌కు కూడా.. ఈ మహర్దశ పట్టింది. దీంతో మందు బాబు ఖుషీఅవుతున్నారు. దీనికి ఆ.. ఈ.. అనే మాటే లేకుండా.. అన్నిబ్రాండ్లకు అనుమతి ఇచ్చేశారు.దీనిని తొలుత మహబూబ్‌నగర్ జిల్లాలో విక్రయాలు ప్రారంభించారు. ప్రభుత్వంతో మెక్‌డొవెల్స్ కంపెనీ మంతనాలు కూడా జరిపి.. మహబూబ్‌నగర్‌లో విక్రయాలకు 2 లక్షల 60 ఎంఎల్, లక్షకుపైగా 90 ఎం ఎల్ టెట్రాప్యాక్‌లను విక్రయానికి పంపించింది. ఇది సక్సెస్ అయితే.. తెలంగాణ అంతటా త్వరలో టెట్రా ప్యాకెట్లలో మద్యం అందుబాటులోకి రాబోతోంది. ఇక, ఇప్పటికే కాంగ్రెస్ పాలిత కర్ణాటకలోనూ ఈ తరహాలో మద్యం విక్రయిస్తున్నారు.ఫ్రూట్ జ్యూస్ తరహాలో మద్యం ప్యాకెట్లను 60 ఎంఎల్, 90 ఎంఎల్, 180 ఎంఎల్ ప్యాకెట్లను అమ్మడం ద్వారా.. బాటిల్ ఖర్చు కంపెనీకి తగ్గుతుండగా.. విక్రయాలు పెరిగి.. సర్కారుకు ఎక్సైజ్ సుంకాల రూపంలో ఆదాయం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.

# కరిగిపోయిన అంబానీ, అదానీ, ధనికుల సంపద..

**అమెరికా:**ఈ సంవత్సరం భారతీయ సంపన్నులకు అంతగా కలిసి రాలేదని చెప్పక తప్పదు. 2025 ప్రారంభం నుండి వారి సంపద ఒక్కసారిగా భారీగా తగ్గిపోయింది. ముఖ్యంగా భారతదేశంలోని అగ్రశ్రేణి వ్యాపారవేత్తలు ఊహించని నష్టాలను చవిచూశారు. దీనితో వారి మొత్తం సంపద దాదాపు 30.5 బిలియన్ల అంటే సుమారు రూ. 2.6 లక్షల కోట్లకు పైగా ఆవిరైపోయింది. ఈ అనూహ్యమైన పరిణామానికి ప్రధాన కారణాలు స్టాక్ మార్కెట్ అస్థిరత్వం.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న అనిశ్చితులు. అయితే, ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరించిన విధానాలు ఈ పరిస్థితిని మరింత దిగజార్చాయి.ట్రంప్ తన పదవీకాలంలో అమెరికా దిగుమతులు.. ఎగుమతులపై భారీగా పన్నులు విధించిన విషయం తెలిసిందే. ఈ చర్య ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య యుద్ధానికి దారితీసింది. దీని ప్రభావం నేరుగా స్టాక్ మార్కెట్లపై పడింది. భారతదేశంతో సహా అనేక దేశాల స్టాక్ మార్కెట్లు ఒక్కసారిగా కుప్పకూలాయి. ఈ ఆర్థిక సంక్షోభం కేవలం ప్రపంచంలోని అత్యంత ధనవంతులనే కాకుండా, భారతదేశంలోని ముఖేష్ అంబానీ, గౌతమ్ అదానీ, శివ్ నాడార్, సావిత్రి జిందాల్, దిలీప్ సంఘ్వి, అజీమ్ ప్రేమ్‌జీ వంటి ప్రముఖ పారిశ్రామికవేత్తల ఆర్థిక పరిస్థితిని కూడా తీవ్రంగా ప్రభావితం చేసింది.

-అంబానీ నుండి అదానీ వరకు అందరూ నష్టాల్లో:భారతదేశంలోనే అత్యంత ధనవంతుడైన ముఖేష్ అంబానీ ఈ సంవత్సరం ఏకంగా బిలియన్ల సంపదను కోల్పోయారు. దీంతో ప్రపంచంలోని టాప్ 10 ధనవంతుల



జాబితా నుండి ఆయన వైదొలగాల్సి వచ్చింది. ప్రస్తుతం అంబానీ 17వ స్థానంలో కొనసాగుతున్నారు. ఆయన మొత్తం సంపద %వి%87.2 బిలియన్లుగా ఉంది. అంతేకాకుండా ఈ సంవత్సరం రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు కూడా 0.10% మేర క్షీణించాయి. మరోవైపు, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ ఏకంగా 24% నష్టాన్ని చవిచూసింది.ఇక గౌతమ్ అదానీ విషయానికి వస్తే, ఆయన సంపద కూడా భారీగా %వి%6.05 బిలియన్లు తగ్గింది. మార్కెట్లో నెలకొన్న ప్రతికూల పరిస్థితుల కారణంగా ఆయన వ్యాపారాలు కూడా దెబ్బతిన్నాయి. అదానీ గ్రూప్‌కు చెందిన అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఈ సంవత్సరం దాదాపు 9% నష్టపోయింది. సావిత్రి జిందాల్ కూడా బిలియన్ల నష్టాన్ని చవిచూశారు. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ అధినేత శివ్ నాడార్ అయితే అత్యధికంగా నష్టపోయారు. ఆయన సంపద ఏకంగా బిలియన్లు పడిపోయింది.-స్టాక్ మార్కెట్‌లో భారీ పతనం:ఈ సంవత్సరం భారతీయ స్టాక్ మార్కెట్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంది. ప్రధాన సూచీలు అయిన సెన్సెక్స్, నిఫ్టీ దాదాపు 4.5% మేర క్షీణించాయి. అంతేకాకుండా, చిన్న - మధ్య తరహా కంపెనీల సూచీలు అయిన బిఎస్ఇ మిడ్‌క్యాప్ మరియు స్మాల్‌క్యాప్ వరుసగా 14% మరియు 17% చొప్పున భారీగా పతనమయ్యాయి. ఈ క్షీణతకు ప్రధాన కారణం విదేశీ పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను ఉపసంహరించుకోవడం. స్టాక్ మార్కెట్ షేర్ల ధరలు పడిపోవడం.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మాంద్యం వస్తుందనే భయాల కారణంగా భారతీయ స్టాక్ మార్కెట్ నుండి భారీగా నిధులను తరలించుకుపోయారు.-సుంకాల ప్రభావంతో సన్నగిల్లిన నమ్మకం:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరించిన విధానాలు ప్రపంచ వాణిజ్య ఉద్రిక్తతలను మరింత పెంచాయి. ఇది భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపింది. పెట్టుబడిదారుల విశ్వాసం సన్నగిల్లింది. ముఖ్యంగా ఎగుమతి ఆధారిత పరిశ్రమలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అంతేకాకుండా దేశంలో నెలకొన్న రాజకీయ అస్థిరత కూడా భారత ఆర్థిక వ్యవస్థను కొంతమేరకు ప్రభావితం చేసింది.

మొత్తానికి, 2025 సంవత్సరం భారతీయ సంపన్నులకు.. ముఖ్యంగా అంబానీ , అదానీ వంటి దిగ్గజాలకు అంతగా కలిసి రాలేదని చెప్పవచ్చు. ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, స్టాక్ మార్కెట్ ఒడిదుడుకులు.. ముఖ్యంగా డొనాల్డ్ ట్రంప్ విధానాల కారణంగా వారి సంపద భారీగా కరిగిపోయింది. ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో భారత ఆర్థిక వ్యవస్థపై ఎలాంటి ప్రభావం చూపుతాయో వేచి చూడాలి.

# హైదరాబాద్ కన్నా అతిపెద్ద నగరంగా అమరావతి



**అమరావతి :**రాజధాని అమరావతి నిర్మాణంపై ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంటోంది. ప్రస్తుతం 33 వేల ఎకరాల్లో రాజధాని నిర్మిస్తున్నారు. దీనిపూర్తి వైశాల్యం 217.23 చదరపు కిలోమీటర్లు. ఇది ప్రస్తుత హైదరాబాద్ జిల్లా విస్తీర్ణంతో సమానం. విభజిత రాష్ట్రంలో హైదరాబాద్ అంత పెద్ద నగరం రాజధానిగా ఉండాలని భావించిన ముఖ్యమంత్రి చంద్రబాబు దాదాపు 54 వేల ఎకరాలను సేకరించాలని గతంలో నిర్ణయించారు. అయితే అప్పట్లో ఎదురైన సవాళ్లతో 33 వేల ఎకరాలకు కుదించి సీఆర్డీఏను ఏర్పాటు చేశారు. అయితే ఇప్పుడు రాజధాని అమరావతిలో వివిధ సంస్థలు ఏర్పాటుకు అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. అంతేకాకుండా, విమానాశ్రయం, రైల్వేలైన్, మెట్రో వంటి కోసం అదనంగా భూమి అవసరం ఏర్పడింది. ఇదే సమయంలో కొందరు రైతులు తమ భూములు ఇచ్చేందుకు స్వయంగా ఆసక్తిచూపుతున్నారు. దీంతో రాజధాని అమరావతిని మరింత విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోందని ప్రచారం జరుగుతోంది. రాజధాని అమరావతి విస్తీర్ణం కాబోతోందని, ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ ద్వారా మరో 44 వేల ఎకరాలను సేకరించాలని ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని అంటున్నారు. ఇందుకోసం సీఆర్డీఏ వెలుపల ఉన్న గ్రామాల్లోనూ ప్రజల అభిప్రాయాలను సేకరించాలని ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నారని చెబుతున్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల నుంచి ప్రజాభిప్రాయాన్ని ప్రాథమికంగా సేకరించారని అంటున్నారు. గతంలో రాజధానికి భూమిని ఇవ్వడానికి వ్యతిరేకించిన వారు ఇప్పుడు మనసు మార్చుకున్నారని, తమ గ్రామాల్లో భూమిని ప్రభుత్వానికి ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నారని అంటున్నారు. దీంతో రాజధానికి మరో 44 వేల ఎకరాలు సమకూరితే హైదరాబాద్ నగరాన్ని మించిన సిటీ రూపుదిద్దుకుంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.రాజధాని అమరావతిని మూడేళ్లలోగా నిర్మించాలని సీఎం చంద్రబాబు కంకణం కట్టుకున్నారు. ప్రస్తుతం టెండర్ల ప్రక్రియ పూర్తవడంతో పనుల ప్రారంభానికి సరైన ముహూర్తం చూస్తున్నారు. ఈ నెలాఖరులోగా ప్రధాని మోదీ చేతుల మీదుగా అమరావతి పునఃనిర్మాణ పనులు స్టార్ట్ చేయాలని ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇలాంటి సమయంలో రాజధాని కోసం మరో 44 వేల ఎకరాలను సేకరించాలనే ప్రతిపాదన ఆసక్తి రేపుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని అమరావతిలో మొత్తం 92 ప్రాజెక్టులను చేపట్టాలని ప్రతిపాదనలను సిద్ధం చేసింది. ఇందుకోసం రూ.65 వేల కోట్లు నిధులు అవసరమని అంచనా వేస్తోంది. ఈ నిధుల్లో దాదాపు సగం మొత్తం ఇప్పటికే ప్రభుత్వం సమీకరించింది. దీంతో రాజధాని పనులు ప్రారంభానికి ఎలాంటి ఆటంకం లేదని చెబుతున్నారు. అయితే రాజధాని నగరానికి అదనపు హంగులు అద్దడానికి ప్రస్తుతం అందుబాటులో ఉన్న భూమి చాలదని ప్రభుత్వం భావిస్తోంది. ప్రధానంగా అమరావతి పురోగతికి అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు చేయాల్సివుంటుంది. ఇందుకోసం 5 నుంచి 7 వేల ఎకరాల భూమి అవసరమని అంచనా వేస్తోంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న భూమిలో విమానాశ్రయం నిర్మాణానికి భూమి కేటాయించే పరిస్థితి లేకపోవడంతో సమీప గ్రామాల నుంచి ఆ భూమి తీసుకోవాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది.అదేవిధంగా అమరావతి రైల్వేలైన్, అంతర్జాతీయ స్టేడియం, మెట్రో రైలు ఇలా చెప్పుకుంటే పోతే భవిష్యత్తు అవసరాలకు మరింత భూమి అవసరం అంటున్నారు. ప్రస్తుత ప్లాన్ ప్రకారం నవ నగరాలకు సరిపడా భూమి సిద్ధంగానే ఉన్నా, కొన్ని అంతర్జాతీయ సంస్థలు రాజధానిలో భూమిని అడుగుతుండటంతో డిమాండ్ పెరిగిపోయింది. అమరావతిని బెంగళూరు తరహాలో దేశంలోనే టాప్-10 రియాలిటీ సంస్థల భాగస్వామ్యంతో ప్రజల నివాసానికి అనుగుణంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోంది. గ్రూప్ హౌస్‌లు, హైరైజ్ భవనాలు, కమర్షియల్ కాంప్లెక్స్ లు అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.

అమరావతి విస్తరణ కోసం తుళ్లూరు, అమరావతి, తాడికొండ, మంగళగిరి మండలాల పరిధిలో మొత్తం 11 గ్రామాల్లో 18,080 హెక్టార్లు అంటే సుమారు 44,670 ఎకరాలు భూములు సమీకరించాలని అనుకుంటోంది. కోట్ల విలువ చేసే ఈ భూములను సమీకరణ చేయడం అంటే ప్రభుత్వానికి చాలా భారం. అదే ప్రజలకు భాగస్వామ్యం కల్పించి సమీకరిస్తే ఉభయ తారకంగా ఉంటుందని అంటున్నారు. దీంతో తుళ్లూరు మండలం హరిశ్చంద్రాపురం, వడ్డమాను, పెదపరిమి, అమరావతి మండలం వైకుంఠపురం, ఎంద్రాయి, కర్లపూడి, మోతడక, నిడుముక్, తాడికొండ మండలం తాడికొండ, కంతేరు, మంగ ళగిరి మండలం కాజ గ్రామాల్లో భూ సమీకరణకు ప్లాన్ చేస్తున్నారు.

# లిక్కర్ స్కాంలో వాట్ నెక్ట్స్..

## ఆచూకీ లేని రాజ్ కసిరెడ్డి

**అమరావతి :**ఏపీ లిక్కర్ స్కాంలో ఎలా ముందుకు వెళ్లాలనే అంశం పోలీ సులకు సవాల్ గా మారింది. స్కాంలో కీలక నిందితుడిగా అను మానిస్తున్న వైసీపీ నేత రాజ్ కసిరెడ్డి పరార్ తో పోలీసులు ముం దడుగు వేయలేకపోతున్నారని అంటున్నారు. వైసీపీ మాజీ నేత విజయసాయిరెడ్డి ఇచ్చిన సమాచారంతో మాజీ ఐటీ సలహా దారు రాజ్ కసిరెడ్డికి ప్రత్యేక పోలీసు బృందం (సిట్) నోటీసులు జారీ చేసింది. సిట్ నోటీసులపై హైకోర్టును ఆశ్రయించిన రాజ్ కసిరెడ్డి.. హైకోర్టు ఆదేశాలను భేఖాతరు చేస్తూ విచారణకు ముఖం చాటేశారు. దీంతో ఆయనను అరెస్టు చేసేందుకు సిట్ ఏర్పాట్లు చేస్తోందని అంటున్నారు. అయితే ఈ పరిస్థితిని ముందే ఊహించిన కసిరెడ్డి రాజ్ రెడ్డి అండర్ గ్రౌండుకు వెళ్లి పోయినట్లు చెబుతున్నారు.స్కాంలో కీలక నిందితుడిగా భావి స్తున్న రాజ్ కసిరెడ్డి పత్తా లేకపోవడంతో సిట్ అధికారులు సవాల్ గా తీసుకున్నారని అంటున్నారు. ఆయన కాంట్రాక్టులపై ఫోకస్ చేసినట్లు చెబుతున్నారు. అయితే గత ప్రభుత్వంలో పోలీసు శాఖలో కీలక బాధ్యతలు చూసిన ఓ ఐపీఎస్ అధికారి సలహాలు



సూచనలతో సిట్ కు అందుబాటులో లేకుండా, ఎలాంటి ఆధారాలు వదలకుండా రాజ్ కసిరెడ్డి తప్పించుకుంటున్నారని పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం సస్పెన్షన్ లో ఉన్న ఆ పోలీసు అధికారి వైసీపీలో బడా నేతలను రక్షించేందుకు రంగంలోకి దిగారని అంటున్నారు. దీంతో ఆ పోలీసు అధికారి కదలికలు, ఆయన ఫోన్, ఇతర సాంకేతిక అంశాలపైనా పోలీసులు ఫోకస్ చేశారంటున్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన నుంచి లిక్కర్ స్కాంను బయటపెట్టేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. బెవరేజస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డిని అదుపులోకి తీసుకుని, కొన్ని కీలక పత్రాలను స్వాధీనం చేసినా, ఇంతవరకు సూత్రధారులు, పాత్రధారులు ఎవరన్న విషయంపై ఓ అంచనా చిక్కడం లేదంటున్నారు. అందుకే ఈ స్కాంలో అరెస్టుల ప్రక్రియ ఆలస్యమవుతోందని అంటున్నారు. ప్రస్తుతానికి అందరినీ అనుమానితులుగానే భావిస్తున్నారని, నిందితులుగా గుర్తించేందుకు అవసరమైన ప్రక్రియనే కొలిక్కి రావడం లేదని అంటున్నారు. రాజ్ కసిరెడ్డి విచారణకు వస్తేనే ఈ విషయంపై ఓ స్పష్టత వస్తుందని సిట్ అధికారులు భావించారని అంటున్నారు. అయితే ఆయన పరారీతో ఇప్పుడు ఎలా ముందడుగు వేయాలనేది సిట్ అధికారులు ఆలోచిస్తున్నారు. రాజ్ కసిరెడ్డిని అరెస్టు చేయడం ఒక్కటే వారి ముందున్న మార్గంగా చెబుతున్నారు. అయితే ప్రస్తుతం రాష్ట్రం విడిచి వెళ్లిపోయిన రాజ్ కసిరెడ్డి.. దేశం దాటిపోకుండా లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. అయితే ఆ నోటీసులు జారీ కాకముందే కూడా నడుస్తోంది.

# దారుణం.. మద్యం మత్తులో భార్యపై దాడి.. చివరికి ఏమైందంటే..

**సంగారెడ్డి:** ఇటీవల కాలంలో భార్యాభర్తల బంధం నీటి బుడగల మారిపోయింది. వేదమంత్రాల నడుమ నిండునూరేళ్లు కలిసి ఉంటామని ప్రమాణం చేస్తూ ఆ వాగ్దానాన్నే మరచిపోతున్నారు. చిన్నచిన్న విషయాలకే గొడవ పడుతూ సంసారాన్ని నాశనం చేసుకుంటున్నారు. వివాహేతర సంబంధాలతో కొందరు, క్షణికావేశంలో మరికొందరూ, ఆస్తుల కోసం ఇంకొందరు భార్యభర్తల బంధాన్ని తృణప్రాయంగా తెంపుకుంటున్నారు. మరికొందరు అయితే విపరీత ధోరణితో ఏకంగా భాగస్వామినే కడతేరుస్తున్నారు.తాజాగా అలాంటి ఘటనే సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పెద్ద కంజర్లలో చోటు చేసుకుంది. మత్తుకు బానిసైన ఓ వ్యక్తి తన భార్యను హతమార్చాడు. రమేశ్(32) అనే వ్యక్తికి పెద్దకంజర్ల గ్రామానికి చెందిన ప్రమీల(25)తో రెండేళ్ల క్రితం వివాహం అయ్యింది. కొనాళ్లపాటు బాగానే సాగిన వారి సంసారంలో మెల్లిగా కలతలు మ్మొదలయ్యాయి. రమేశ్ మత్తుకు బానిసయ్యాడు. కూలినాలి చేసుకుంటూ వచ్చిన కాస్త డబ్బులతో మద్యం తాగుతూ జల్సా చేసేవాడు. కుటుంబ పోషణ కోసం డబ్బులు అడిగితే ప్రమీలను కొట్టేవాడు. మరికొన్నాళ్లకు ఆమెను అనుమానించడం మ్మొదలుపెట్టాడు. భర్త వేధింపులు భరించలేని సదరు మహిళ చివరికి పుట్టింటికి వెళ్లిపోయింది.కొన్నాళ్లపాటు ఒంటరిగా జీవించిన రమేశ్‌కు మళ్లీ భార్య కావాలని అనిపించింది. దీంతో




పెద్దకంజర్ల గ్రామానికి చేరుకున్నాడు. తనతోపాటు రావాలని భార్యను కోరాడు. అయితే అందుకు ప్రమీల నిరాకరించింది. ప్రతి రోజూ తాగు తూ హింసించే భర్తతో ఉండలేనని తేల్చి చెప్పింది. మాటమాట పెరిగి వివాదం చెలరేగింది. దీంతో ప్రమీల తల్లి కవిత సైతం రమేశ్‌ను దూషించింది. కోపంతో రగిలిపోయిన అతను పక్కనే ఉన్న రోకలిబండతో వారిపై దాడి చేశాడు. తొలుత భార్యపై దాడి చేయగా.. ఆమె తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. అడ్డుకోబోయిన అత్తపైనా దాడి తెగబడ్డాడు రమేశ్. దీంతో కవితకూ తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు ఘటనా తీసుకున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# వైసీపీలో వింత పరిస్థితి.. నియోజకవర్గ సమన్వయకర్తలు కావలెను



**అమరావతి** :అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి వైసీపీలో తీవ్ర నిస్తేజాన్ని తీసుకువచ్చింది. 30 ఏళ్లు అధికారం గ్యారెంటీ అన్న కలలు కల్లలైపోవడంతో వైసీపీలో బాటమ్ టు టాప్ నేతలు అంతా డీలా పడ్డారు. అయితే ఎన్నికలు ముగిసిన పది నెలలకు నేతలు కాస్త తేరుకున్నట్లు కనిపిస్తున్నారు. ఇదే సమయంలో పార్టీ కూడా బలోపేతంపై దృష్టి పెట్టింది. పార్టీలో కీలకమైన రాజకీయ సలహాల మండలిని పునర్ వ్యవస్థీకరించింది. అధినేతకు రాజకీయ సలహాలిచ్చేందుకు ఏర్పాటు చేసిన పీఏసీలో దాదాపు 33 మందిని నియమించారు. ఇందులో అన్నివర్గాలు, ప్రాంతాల వారికి చోటివ్వడంతో తమ ఆలోచనలను పార్టీ దృష్టికి తీసుకువెళ్లే అవకాశం ఉందని కేడర్ భావిస్తోంది. అయితే ఈ మార్పుతో పాటు పార్టీ మరో కీలక నిర్ణయం తీసుకోవాలని సూచనలు వస్తున్నాయి.ఎన్నికలకు 175/175 టార్గెట్ గా వైసీపీ ప్రచారం చేసుకుంది. అయితే సీట్ల సాధన అటుంచితే.. ఇప్పుడు 175 నియోజకవర్గాల్లో సగానికి పైగా ఇన్చార్జిలు లేకపోవడంతో కేడర్ డీలాపడుతున్నారు. రాజీనామాలో కొన్నిచోట్ల, ఎన్నికలకు ముందు చేసిన మార్పులతో కొన్నిచోట్ల ఇన్చార్జిలు లేకపోయారని అంటున్నారు. చిలకలూరిపేట, ఒంగోలు వంటి కొన్ని నియోజకవర్గాల్లో ఇన్ చార్జులను నియమించినప్పటికీ, ఇంకా చాలా చోట్ల సమన్వకర్తలు లేరనే టాక్ వినిపిస్తోంది. ప్రధానంగా గత ఎన్నికలకు ముందు పార్టీ చేసిన మార్పులతో నియోజకవర్గాలు మారిన నేతలు.. అక్కడ ఉండలేక, వెనక్కి రాలేక సతమతమవుతున్నట్లు చెబుతున్నారు. ఎన్నికలకు ముందు సుమారు 80 నియోజకవర్గాల్లో మార్పులు చేశారు. ఇందులో కేవలం రెండు చోట్ల మాత్రమే గెలుపొందారు. సంతనూతలపాడులో తాటిపర్తి చంద్రశేఖర్, దర్శిలో బూచేపల్లి శివప్రసాద్ మాత్రమే ఎన్నికయ్యారు. దీంతో ఎన్నికల ముందు చేసిన ప్రయోగం విఫలమైందనే అభిప్రాయమే ఎక్కువగా ఉంది. అయితే ఇలా మార్చిన వారిని మళ్లీ సొంత స్థానాలకు పంపడంలో వైసీపీ ఆసక్తి చూపకపోవడంతో పార్టీ సమన్వయకర్తలు అందుబాటులో ఉండటం లేదని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం సగం నియోజకవర్గాలలో పార్టీ ఇన్చార్జులు పత్తాలేకపోవడంతో పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని అంటున్నారు. పార్టీ కార్యక్రమాలు కూడా నడవడం లేదని చెబుతున్నారు. ఎన్నికలకు ముందు కొత్త స్థానాలకు వెళ్లిన నేతలు అక్కడ ఎదురుగాలి వీయడంతో ఫలితాలు వచ్చాక మళ్లీ ఆ నియోజకవర్గాల వైపు కన్నెత్తి చూడలేదని అంటున్నారు. నేతలకు సంబంధం లేనిచోట, అసలు వారికి పరిచయం, అవగాహన లేనిచోటకు పంపడం, ఆ తర్వాత ఓటమితో నేతలు మళ్లీ ఆ నియోజకవర్గాల వైపు చూడటం లేదని చెబుతున్నారు. అదేసమయంలో రాజకీయాలకు కొత్తగా వచ్చివారిని కూడా కొన్ని నియోజకవర్గాలకు ఇన్ చార్జిలుగా నియమించారు. అలాంటివారు కూడా ఓటమి తర్వాత మళ్లీ పాలిటిక్స్ అన్న పేరు ఎత్తడం మానేశారు.ఈ పరిస్థితుల్లో ఇన్ చార్జిలను మార్చాలని కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. అయితే పార్టీ ఇంతవరకు ఈ సమస్యపై దృష్టి పెట్టలేదని అంటున్నారు. దీంతో హైకమాండ్ ఆలోచన ఏంటో అంతుబట్టడం లేదని ఆవేదన చెందుతున్నారు. మరో ఏడాదిలో స్థానిక ఎన్నికలు జరగనున్నాయని, బలమైన కూటమి ప్రభుత్వాన్ని ఢీకొట్టాలంటే సమర్థులైన ఇన్ చార్జులు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం చాలా నియోజకవర్గాల్లో స్థానికేతర నేతలు ఉండటంతో స్థానిక ఎన్నికలను ఎదుర్కోవడం సవాలే అంటున్నారు. ఈ పరిస్థితులను పార్టీ ఎలా చక్కదిద్దుతుందో చూడాల్సివుందని అంటున్నారు.

# అమరావతి జోష్ అంతా ఇంతా కాదు.. కాదన్నవారే వస్తున్నారే



**అమరావతి:**ఏపీ రాజధాని అమరావతి విషయంలో జోష్ మరింత పెరిగింది. నిజానికి ఒకప్పుడు రాజధాని విషయాన్ని పక్కన పెట్టిన ఆర్థిక సంస్థలు కూడా ఇప్పుడు క్యూ కడుతున్నాయి. రాష్ట్రంలో కూటమి సర్కారు వచ్చిన దరిమిలా.. ఆర్థికంగా గూడగట్టి అయినా.. వచ్చే ఎన్నికల లోపే.. రాజధాని అమరావతిని పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. దీనికి సంబంధించి కేంద్రం నుంచి ఆర్థికరూపంలో కొంత వెసులుబాటు వచ్చింది. ప్రపంచ బ్యాంకు కూడా పరమితులతో కూడిన రుణాన్ని అందించేందుకు రెడీ అయింది.దీంతో పాటు ఆసియా అభివృద్ధి బ్యాంకు కూడా.. రాజధానికి రుణం అందించేందుకు రెడీ అయింది. ఇలా మొత్తంగా.. రాజధానిని కొంత మేరకు ప్రారంభించేందుకు ఆయా సంస్థలు రుణాలు అందించాయి. అయి తే.. అనుకున్న లక్ష్యం చేరేందుకు.. ఇవి మాత్రమే సరిపోయే పరిస్థితిలేదు. ఈ నేపథ్యంలో చంద్రబాబు ప్రభుత్వం మరిన్ని మార్గాలను అన్వేషించడం ప్రారంభించింది. ఈ క్రమంలో కొందరు పిలిస్తే వచ్చారు. మరికొందరు పిలవకుండానే వస్తున్నారు.ఈ నేపథ్యంలో తాజాగా మరికొన్ని దేశీయ బ్యాంకులు కూడా.. అమరావతికి రుణాలు ఇచ్చేందుకు ముం దుకు రావడం గమనార్హం. వీటిలో జర్మనీ బ్యాంక్ కేఎఫ్‌డబ్ల్యూ రూ.5 వేల కోట్లు ఇచ్చేందుకు సిద్ధమైంది. ఇది ఊహించని పరిణామం. అదేవిధంగా దేశీయ బ్యాంకులు ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, ఎస్‌బీఐల కన్సార్షియం(ఉమ్మడిగా) కూడా రాజధాని నిర్మాణానికి నిధులు ఇచ్చేందుకు ముందుకు వచ్చా యి. అలాగే.. ఇతర ఆర్థిక సంస్థలు కూడా..రుణాలు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేయడం గమనార్హం.పరుగులు ఖాయం..ప్రస్తుతం రాజధాని నిర్మాణానికి అవసరమైన సంపూర్ణ నిధులు అందడంతో.. పనులు వేగంగా ముందుకు సాగేందుకు అవకాశం ఏర్పడింది. ఈ నెల 15-20 మధ్య ప్రధాని నరేంద్ర మోడీని పిలిచి.. శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని సర్కారు భావిస్తోంది. అన్నీ అనుకున్నట్టుగా జరిగితే.. ఈ క్రతువు నిర్వి ఘ్నంగా ముందుకు సాగనుంది. తద్వారా వచ్చే మూడేళ్లలోనే రాజధాని నిర్మాణం పూర్తయ్యే అవకాశం ఉంది.

# అభిమానుల హృదయాలను గెలుచుకున్న విజయ్ గారి నిరాడంబరత



**చెన్నై** :తమిళ సూపర్ స్టార్ విజయ్ మరోసారి తన నిరాడంబరతతో అభిమా నుల హృద యాలను గెలుచుకున్నారు. అంబేద్కర్ జయ ంతి సందర్భంగా ఆయన చేసిన ఒక సాధార ణమైన పని ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తమిళగ వెట్రి కళగం పార్టీ అధ్యక్షుడు అయిన విజయ్, చెన్నైలోని పల్లవక్కంలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి నివాళులర్పించడానికి ఎలాంటి హంగులు లేకుండా ఒక సాధారణమైన కారులో వచ్చారు. ఆయన వెంట పెద్దగా హడావుడి లేదు, కేవలం కొద్దిమంది సన్నిహితులు మాత్రమే ఉన్నారు.విజయ్ స్వయంగా విగ్రహానికి పూలమాల సమర్పించి, చేతులు జోడించి అంబేద్కర్ గారికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ దృశ్యం అక్కడున్న వారిని ఎంతగానో ఆకట్టుకుంది. ఒక పెద్ద సినీ నటుడు, రాజకీయ నాయకుడు అయి ఉండి కూడా ఇంత సాధారణంగా రావడం చూసి అభిమానులు ఆశ్చర్యపోయారు.ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. విజయ్ గారి నిరాడంబరతను చూసి అభిమానులు ముగ్ధులవుతున్నారు. "ఇంత పెద్ద స్టార్ అయి ఉండి కూడా ఎంతో సింపుల్‌గా ఉండటం ఆయన గొప్పతనాన్ని తెలియజేస్తుంది" అంటూ కామెంట్లు పెడుతున్నారు. మరికొందరు "సామాన్యుడిలా వచ్చి అంబేద్కర్ గారికి నివాళులర్పించడం ఆయన మంచి మనసుకు నిదర్శనం" అని కొనియాడుతున్నారు.

విజయ్ గారి సింప్లిసిటీని మెచ్చుకుంటూ అభిమానులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఆయన చేస్తున్న ఈ సాధారణమైన పనులు ఆయనపై మరింత అభిమానాన్ని పెంచుతున్నాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. భవిష్యత్తులోనూ విజయ్ గారు ఇలాగే ప్రజల మనిషిగా ఉంటారని అభిమానులు ఆశిస్తున్నారు.

# జవహర్‌కు బాబు గ్రీన్ సిగ్నల్.. తెరవెనక ఏం జరిగింది

**గుంటూరు:**టీడీపీ మాజీ మంత్రి, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కొత్తపల్లి శ్యామ్యూల్ జవహర్‌కు సీఎం, టీడీపీ అధినే త చంద్రబాబు నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిందని తెలుస్తోంది. గత ఎన్నికల్లో టికెట్ త్యాగం చేసిన జవహర్.. కొన్నాళ్లుగా మౌనంగా ఉన్నారు. గతంలో ఆయన మంత్రిగా ఉన్న సమయంలో ఆయన పార్టీ తరఫున , ప్రభుత్వం తరఫున బలమైన గళం వినిపించారు. ముఖ్యంగా వైసీపీలోని ఎస్సీ నాయకులు చేసే విమర్శలకు బలమైన కౌంటర్లు కూడా ఇచ్చారు.అయితే.. గత ఎన్నికల్లో ఆయనకు టికెట్ దక్కని దరిమిలా.. జవహర్ మౌనంగా ఉంటున్నారు. పైగా.. ఆ యన సొంత నియోజకవర్గం తిరువూరులోనే ఏదో పొరుగు నేతను చూస్తున్నట్టుగా చూస్తున్నారన్న విమ ర్శలు కూడా ఉన్నాయి. తిరువూరు నియోజకవర్గం నుంచి 2019లో పోటీ చేసిన జవహర్.. ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ, ఆయన ఓడిపోయారు. ఇక, 2024కు వచ్చే సరికి ఆయన గ్రాఫ్



పెరిగినప్పటికీ.. గుంటూరు జిల్లాకు చెందిన కొలికపూడి శ్రీనివాసరావును చంద్రబాబు ఎంచుకున్నారు.ఈ క్రమంలో నామినేషన్ల ఘట్టానికి ముందు అనూహ్యంగా కొలిక పూడికి ఇక్కడి టికెట్ ఇచ్చారు. దీంతో జవహర్ హర్ట్ అయ్యారు. ఇక, అప్పటి నుంచి ఆయన పార్టీ కార్యాలయానికి కూడా రావడం తగ్గించారు. అయితే.. చంద్రబాబు పెట్టుకున్న ఆశలు.. ఆయన వ్యూహాలను కొలిక పూడి ఛిద్రం చేశారన్న చర్చ పార్టీలో ఉంది. దీంతో చంద్రబాబు మరోసారి జవహర్ వైపు చూస్తున్నారు. తాజాగా దేవినేని ఉమా కుమారుడి ఫంక్షన్ లోనే జవహర్‌తో చంద్రబాబు చర్చించినట్టు తెలిసింది.నియోజకవర్గంలో యాక్టివ్ కావాలని.. ప్రజల సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని.. ఆయన జవహర్ కు సూచించినట్టు సమాచారం. అంతేకాదు.. ఏ అవసరం వచ్చినా.. నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కూడా.. చంద్రబాబు చెప్పినట్టు తెలిసింది. దీంతో జవహర్ మళ్లీ యాక్టివ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటి వరకు జవహర్ సుప్తచేతనావస్థలో ఉండడం.. కొలిక పూడి వివాదాలకు కేంద్రంగా మారడంతో వైసీపీ పుంజుకునే పరిస్థితి వచ్చింది. దీనికి అడ్డుకట్ట వేస్తూ.. ఉభయ కుశలోపరి అన్నట్టుగా చంద్రబాబు తీసుకున్న నిర్ణయం.. తిరువూరు టీడీపీలో జోష్ నింపుతోంది.

# కారుమూరిని తిట్టేందుకు ఇన్ని బూతులు వాడాలా వర్మగారు



**పశ్చిమగోదావరి:**ఒకరు తప్పు చేశారని వేలెత్తి చూపే వేళ.. మాటలు అనే వారు అదే తప్పు చేయకుండా ఉండాలి. నువ్వు ఒకటంటే నేను రెండు అంటా? అంటూ విరుచుకుపడటంలో అర్థం లేదు. నేతల మాటల మీద విమర్శలు పెరుగుతూ.. గౌరవప్రద రాజకీయాల దిశగా ఏపీలో అడుగులు పడాలని ఆశించే వారి సంఖ్య పెరుగుతోంది. ఇలాంటి వేళ.. కొందరు నేతలు ఇష్టారాజ్యంగా విర్రవీగుతున్న వేళ.. వారిని సంస్కారవంతమైన భాషలో కౌంటర్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. అందుకు భిన్నంగా నోటికి వచ్చినట్లుగా తిట్టే నేతను.. అంతకు రెట్టింపు స్థాయిలో తిట్టేయటంలో అర్థం లేదు.తాజాగా అలాంటి పనే చేసి అందరిని విస్మయానికి గురి చేస్తున్నారు కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మ. పెద్ద మనిషిగా ఉన్న ఆయన నోటి నుంచి తాజాగా వచ్చిన మాటల్ని తప్పు పడుతున్నారు. మాజీ మంత్రి, వైసీపీ నేత కారుమూరి నాగేశ్వరరావుపై మాటల దాడి చేశారు. మాజీ మంత్రి కారుమూరి మాటలు ఎలా ఉంటాయో తెలిసిందే. ఆయన్ను తప్పు పట్టే క్రమంలో.. వర్మ సైతం అలాంటి భాషను ఎంచుకోవటంలో అర్థం లేదు.తాజాగా పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలిలో ఆదివారం పలు డెవలప్ మెంట్ పనుల్లో పాల్గొన్న ఆయన కారుమూరి నాగేశ్వరరావుపై తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. "ఎర్రిపప్ప కారుమూరి తణుకు మున్సిపాలిటీలో వందల కోట్లు టీడీఆర్ నిధులు స్కామ్ చేశాడు. ఈ పిచ్చి నా.. కొ.. త్వరలో జైలుకు వెళ్లి చిప్ప కూడా తింటాడు' అని ఒక సందర్భంలో మరో సందర్భంలో.. 'ఎర్రిపప్పకారుమూరి.. నీ నాలుక కోసేస్తాం. కాళ్లు చేతులు నరిక్సేతాం. అన్నీ మూసుకుని ఇంట్లో కూర్చో' అంటూ ఇష్టారాజ్యంగా చేసిన వ్యాఖ్యల్ని తప్పు పడుతున్నారు.కారుమూరితో పాటు వైసీపీ సీనియర్ నేతలు కొడాలి నాని.. పేర్ని నాని.. అనిల్ కుమార్ యాదవ్.. అంబటి రాంబాబు.. సిదిరి అప్పలరాజు పైనా విరుచుకుపడ్డారు. కేంద్ర సహాయ మంత్రి హోదాలో ఉండి.. ఈ తరహా భాషను ఉపయోగించటాన్ని తప్పు పడుతున్నారు.

# ఏపీ పాలిటిక్స్‌లో కొత్తా దేవుడండీ.. ఏపీకి కొత్త నేత ఏబీవీ



**అమరావతి:**రాష్ట్రంలో కొత్త రాజకీయ నేత రానున్నారు. తానే స్వయంగా ప్రకటించినట్టు ఇప్పటికే ఆయన రాజకీయాల్లోకి వచ్చేసే ఉంటారు. ఆయనే ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్, కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఆలూరి బాల వెంకటేశ్వరరావు ఉరఫ్ ఏబీ వెంకటేశ్వర రావు. దీంతో ఏపీలో ఆయనపర్వం ప్రారంభం కానుంది. వస్తూ వస్తూనే ఆయన ఏం చేస్తారన్నది పక్కన పెడితే.. లక్ష్యం-కార్యం.. అన్నీ ఆయన మాటల్లోనే స్పష్టంగా కనిపించాయి. జగన్-జగన్-జగన్ ఈ మూడు నినాదాలతోనే ఆయన రానున్నారు. జగన్ కేంద్రంగా పోరాటం చేసేందుకు ప్రత్యేకంగా ఆయన రంగంలోకి దిగుతున్న సంకేతాలు ఇచ్చేశారు.ప్రస్తుతం ఏబీవీ ఏ పార్టీలో చేరనున్నారు? అనేది కూడా ఆసక్తిగానే ఉంది. ప్రస్తుతం ఉన్న అంచనాల ప్రకారం.. అయితే, టీడీపీ, లేకపోతే జనసేన ఈ రెండు పార్టీల్లోనే ఏబీవీకి స్వేచ్ఛ, ఇతరత్రా అవకాశాలు కనిపిస్తున్నాయి. పైగా.. ఆయన ఎంచుకున్న లక్ష్యం కూడా.. నెరవేరాలంటే..(జగన్‌ను ఢీకొట్టే వ్యూహం) ఆయన ఈ రెండు పార్టీలకు మినహా బీజేపీలో చేరితే అయ్యే పనికాదు.ఇక, ఏబీవీ చెప్పిన సారాంశం ప్రకారం.. ఆయన జగన్ అక్రమాలను, అవినీతిని, వైసీపీ ఏలుబడిలో జరిగిన దుర్మార్గాలను వెలికి.. తీస్తానని చెబుతున్నారు. ఇప్పటి వరకు టీడీపీ ప్రభుత్వం కూడా.. ఇదే చేసిన దరిమిలా.. ఆయన ఏం చేస్తారన్నది చూడాలి.అయితే.. ఏబీవీ ద్వారా.. జగన్‌పై నిరంతరం.. గతంలో రఘురామకృష్ణరాజు మాదిరిగా యుద్ధం చేసే అవకాశం ఉంటుందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. గతంలో రఘురామ కూడా.. నిరంతరం ... జగన్ తప్పులు ఎత్తి చూపుతూ.. సోషల్ మీడియా సహా.. ఇతర ప్రధాన మీడియాల్లోనూ చర్చలకు వచ్చారు. ఇప్పుడు ఏబీవీ కూడా అదే పాత్రను దాదాపు పోషించే అవకాశం ఉంటుంది. ఇక, చట్టసభల్లోకి అడుగు పెడతారా? పెట్టరా? అనేది ఆయన చేరే పార్టీని బట్టి.. ఆయన వేసే అడుగులను బట్టి ఉంటుంది. ఇప్పటికిప్పుడు ఈ విషయంపై తేల్చే పరిస్థితి లేదు.కానీ, జగన్ కేంద్రంగా రాజకీయాలు చేయాలని అనుకుంటున్న నేపథ్యంలో ఏబీవీ పాత్రను హైలెట్ చేసేందుకు మీడియా కూడా సిద్ధంగానే ఉంటుంది. సో.. ఆయన పాత్ర పరిమితం కాదు.. అపరిమితమనే చెప్పాలి. అయితే.. ఇలాంటి వారిని జగన్ చాలా మందే చూశారంటూ..ఏబీవీ ప్రకటన తర్వాత.. వైసీపీ నుంచి విసుర్లు వచ్చాయి. జగన్ ఇలాంటి వారితోనే కాదు.. ఎంతో మందితో పోరాడిన ధీశాలి అంటూ.. మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించేశారు. సో.. వైసీపీ కూడా రెడీ అయిపోయింది. ఇక, రాజకీయంగా చూసుకుంటే..ఏబీవీని అనుసరించేవారు ఎవరు? ఆయన విధానాలతో పొసిగేది ఎవరికి అనేది తేలాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఏబీవీ రాక మాత్రం ఖాయమైనా.. ఆయన ఎంచుకు పంథాలో ఎంత దూరం వెళ్తారు? ఎలా విజయం దక్కించుకుంటారన్నది మాత్రం చూడాలి.

# గ్రూప్ 1 పరీక్షల్లో భారతదేశ చరిత్రలోనే అతి పెద్ద స్కామ్

**హుజురాబాద్** :హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు గ్రూప్ వన్ రిక్రూట్మెంట్ విషయం పైన తెలంగాణ భవన్ లో నిర్వహించిన ప్రెస్మీట్లో ఆయన షాకింగ్ కామెంట్స్ చేశారు. తెలంగాణ గ్రూప్ 1 పరీక్షలలో భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద స్కాం జరిగిందని ఆయన ఆరోపించారు. గ్రూప్ వన్ మెయిన్స్ కు ఒక హాల్ టికెట్, ప్రిలిమ్స్ కు మరొక హాల్ టికెట్ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు.పరీక్ష రాయకుండానే పదిమందికి ఫలితాలు: పాడి కౌశిక్ రెడ్డి ఆరోపణఅంతేకాదు పరీక్ష రాసింది 21,093 మంది అయితే ఫలితాలు 21 వేల 103 మందికి ఇచ్చారని, పరీక్ష రాయకుండానే పదిమందికి ఫలితాలు ఎలా ఇచ్చారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. హాల్ టికెట్ పక్కపక్కనే ఉన్న 654 మందికి ఒకే మార్కులు వచ్చాయని, ఇది ఎలా సాధ్యమో చెప్పాలని ఆయన నిలదీశారు. ప్రొఫెసర్ల తో ఎందుకు వీటిని కరెక్షన్ చేయించలేదు చెప్పాలని ఆయన ప్రశ్నించారు.ఇదే సమయంలో పలు అనుమానాలను వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సెంటర్ నెంబర్ 19 లో పరీక్ష రాసిన మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ కోడలుకు 206 ర్యాంకు వచ్చిందని, ఎస్టీలలో ఈమెకు ఫస్ట్ ర్యాంకు వచ్చిందని, ఇక ఈ వ్యవహారం పైన తనకు అనుమానం ఉందని ఆయన అన్నారు .పేపర్ కరెక్షన్ లో తప్పులు.. ఇదే ఉదాహరణఇక పూజిత రెడ్డి అనే అమ్మాయి పరీక్ష రాయగా



ఆమెకు 483 మార్కులు వచ్చాయని, ఆమె రీకౌంటింగ్ పెట్టుకుంటే 423 మార్కులు వచ్చాయని పేర్కొన్నారు. రీకౌంటింగ్ చేస్తే 60 మార్కులు తగ్గాయని, అంత వ్యత్యాసం ఎలా ఉంటుంది అంటూ పాడి కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. ఒక పేపర్ కరెక్షన్ లో ఎన్ని తప్పులు ఉన్నాయో ఈ వ్యవహారంతో అర్థమవుతుందని ఆయన పేర్కొన్నారు.గ్రూప్ 1 పరీక్షల స్కాం పై సిబిఐ ఎంక్వయిరీ వెయ్యాలిఇక గ్రూప్ వన్ పరీక్షల స్కాం పైన జుడిషియల్ ఎంక్వయిరీ లేదా సిబిఐ ఎంక్వయిరీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రూప్ వన్ లో కోట్ల రూపాయల స్కామ్ జరిగిందని దీనిని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వ హయాంలో ఏదైనా పేపర్ లీక్ జరిగితే వెంటనే రద్దు చేశామని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అలాంటిదేమీ చేయడం లేదని పేర్కొన్నారు.

# సలేశ్వరం జాతరలో అపశృతి.. తొక్కిసలాట, పలువురికి గాయాలు



**కర్నూలు:** తెలంగాణలోని నాగర్ కర్నూలు జిల్లా నల్లమల అభయారణ్యంలో గల 'సలేశ్వరం లింగమయ్య జాతర' ముగిసింది. తెలంగాణ అమరనాథ్ యాత్రగా ప్రసిద్ధిగాంచిన ఈ వేడుకలో అపశృతి చోటు చేసుకున్నట్టు తెలుస్తోంది. నిన్న జాతర చివరి రోజు కావడం.. అలాగే వారాంతం కూడా కావడంతో వేలాదిగా భక్తులు ఆలయాన్ని దర్శించేందుకు పోటెత్తారు. ఈ క్రమంలోనే ప్రత్యేకంగా చెప్పుల కురవ ప్రాంతం దాటి వెళ్తున్న ఇరుకు మార్గంలో భక్తులు ఒకరినొకరు నెట్టుకోవడంతో స్వల్ప తోపులాట జరిగిందని తెలుస్తోంది. ఈ ఘటనలో పలువురికి గాయాలు కాగా.. ఒక చిన్నారి తీవ్ర అస్వస్థతకు గురైనట్టు సమాచారం అందుతోంది. ఊపిరితిత్తుల సమస్యతో బాధ పడుతున్న ఆమెను వెంటనే ఆస్పత్రికి తరలించినట్టు చెబుతున్నారు. అంతే కాకుండా ఓ భక్తుడిపై పైనుంచి బండరాయి పడటంతో తలకు గాయమైందని వాపోతున్నారు. గాయపడిన వారికి చికిత్స అందించినట్టు వైద్యులు చెబుతున్నారు. తక్కువ సమయంలోనే అధిక సంఖ్యలో భక్తులు జాతరకు చేరుకోవడంతో ఈ పరిస్థితి నెలకొందని చెబుతున్నారు. అయితే తగిన ఏర్పాట్లు లేకపోవడం వల్లే ఈ గందరగోళం జరిగిందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మరెన్నడూ జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## మూడు నెలల్లో 43 ఆవులు చనిపోయాయి టీటీడీ ఈవో




**తిరుపతి:** తిరుపతి ఎస్వీ గోశాలలో ఆవుల మృతిపై వివాదం కొనసాగుతోంది. టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేసారు. గోశాలలో ఆవులు మరణిస్తున్న పట్టించుకోవటం లేదని ఆరోపించారు. ఇప్పుడు ఈ ఆరోపణలతో పాటుగా గోశాల నిర్వహణ.. గత మూడు నెలల కాలంలో చనిపోయిన ఆవుల లెక్కలను టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడించారు. 2024-24 మధ్య కాలంలో టీటీడీ గోశాలలో అనేక అవకతవకలు జరిగాయని ..వీటి పైన విజిలెన్స్ నివేదికలు కూడా ఉన్నాయని వివరించారు. ఇవీ వాస్తవాలుఆవుల మృతి వివాదం పై ఈవో శ్యామల రావు స్పందించారు. గత ఐదేళ్లలో చనిపోయిన ఆవుల వివరాలు దాచిపెట్టారన్నారు. ఆవులు లేని గోశాలకు దాణా పేరుతో నిధులు దుర్వినియోగం చేశారని, 2023లో విజిలెన్స్ అధికారులను గోశాలకు అనుమతించలేదన్నారు. గోశాలలో అక్రమాలు బయటపెడతారని భయంతో విజిలెన్స్ అధికారులను రానివ్వలేదని, భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీ బోర్డు మాజీ ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారన్నారు. మూడు నెలల్లో వంద ఆవులు చనిపోయాయని తెలిపారని, అసత్యాలు ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్ఠ దెబ్బతీసేలా వ్యవహరించారని అన్నారు. సగటున నెలకు 15 ఆవులు చనిపోతాయని, గడిచిన మూడు నెలల్లో 43 ఆవులు చనిపోయాయ ని వెల్లడించారు. దాతల నుంచి తీసుకున్న ఆవుల్లో కొన్ని అనారోగ్యంతో చనిపోయాయని, మృతి చెందిన ఆవులకు పోస్టుమార్టం చేయలేదనడం అవాస్తవమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో గోవులు తాగే నీళ్లు కూడా నాచు పట్టేసినా పట్టించుకోలేదని తెలిపారు. ప్రస్తుతం గతంలో జరిగిన తప్పులన్నింటిని ప్రక్షాళన చేశామని పేర్కొన్నారు. తిరుమల శ్రీవారి దర్శనాలకు సంబంధించి దళారులను నియంత్రించామని, దళారులపై పోలీసు, విజిలెన్స్ విభాగం నుంచి చర్యలు తీసుకున్నామన్నారు. ఆవు నెయ్యి కల్తీ విషయం అందరికీ తెలిసిందేనని, ఏఆర్ డెయిరీని బ్లాక్‌లిస్టులో పెట్టామని చెప్పారు.

## దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 20 రైళ్ల రద్దు, 22 దారి మళ్లింపు



**తిరుపతి:** దక్షిణ మధ్య రైల్వే పరిధిలో జరుగుతున్న మరమ్మత్తు పనుల కారణంగా భారీగా రైళ్లు రద్దు కాబోతున్నాయి. అలాగే పలు రైళ్లను దారి మళ్లిస్తున్నారు. వీటి వివరాలను ఇవాళ అధికారులు విడుదల చేసారు. ఇందులో తిరుపతి, గుంతకల్, బెంగళూరు, ధర్మవరం, మహారాష్ట్రలోని లాతూర్, నాసిక్ వంటి స్టేషన్ల మధ్య రాకపోకలు సాగించే రైళ్లు ఉన్నాయి. ఇవి ఏయే తేదీల్లో రద్దయ్యాయో, దారి మళ్లింపు జరిగాయో తెలుసుకుని ప్రయాణికులు ప్రయాణాలు చేయాల్సి ఉంటుంది. తిరుపతి-గుంతకల్ మధ్య రాకపోకలు సాగించే అన్ని రైళ్లు రేపటి నుంచి ఈ నెల 19వ తేదీ వరకూ రద్దయ్యాయి. అలాగే తిరుపతి-కదిరిదేవరపల్లి మధ్య రాకపోకలు సాగించే అన్ని రైళ్లు రేపటి నుంచి ఈ నెల 17వ తేదీ వరకూ రద్దయ్యాయి. బెంగళూరు-ధర్మవరం మధ్య నడిచే అన్ని రైళ్లు మే 5వ తేదీ నుంచి 17వ తేదీ వరకూ రద్దు కానున్నాయి. గుంతకల్-హిందూపూర్ మధ్య మే 4వ తేదీ నుంచి 18వ తేదీ వరకూ నడిచే రైళ్లు రద్దయ్యాయి. తిరుపతి-అమరావతి మధ్య నడిచే రైళ్లు మే 5, 6, 8, 10, 12, 13, 15, 17 తేదీల్లో రద్దయ్యాయి. యశ్వంత్ పూర్-బీదర్ మధ్య మే 12 నుంచి 16వ తేదీ మధ్య పలు సర్వీసులు రద్దయ్యాయి. అలాగే యశ్వంత్ పూర్-లాతూర్ మధ్య మే 14, 17 తేదీల మధ్య నడిచే పలు సర్వీసులు రద్దయ్యాయి. అలాగే సోలాపూర్-హసన్ మధ్య మే 11నుంచి 17వ తేదీ మధ్య పలు రైళ్లు రద్దయ్యాయి. అలాగే రేపటి నుంచి మే 17 వరకూ నరసాపురం-ధర్మవరం మధ్య నడిచే రైళ్లు రద్దయ్యాయి. మచిలీపట్నం -ధర్మవరం మధ్య మే 1 నుంచి 17వ తేదీ వరకూ నడిచే రైళు రద్దయ్యాయి. మరోవైపు ముంబై- త్రివేంద్రం, తిరుపతి-అకోలా, సికింద్రాబాద్-తిరుపతి, కాచిగూడ-మధురై, ముంబై-నాగర్ సోల్, హుబ్బళ్లి-మైసూర్, యశ్వంత్ పూర్-గోరఖ్ పూర్, హౌరా-యశ్వంత్ పూర్, బెంగళూరు-అజ్మీర్, భగత్ కీ కోటీ-బెంగళూరు, షిర్డీ సాయినగర్-చెన్నై సెంట్రల్, త్రివేంద్రం-ముంబై మధ్య నడిచే రైళ్లను మే 4 నుంచి 17వ తేదీ వరకూ దారి మళ్లిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది.

## మంత్రి పదవి ఇవ్వాల్సిందే అన్యాయం చేస్తే సహించబోను : ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



**మంచిర్యాల:** మంచిర్యాల మంత్రివర్గంలో నాకు చోటు లేకుంటే.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు అన్యా యం చేసినట్టే అని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానంపై ప్రేమ్‌సాగర్ రావు మండిపడ్డారు. ఇంద్రవెల్లి సభతో పార్టీకి ఊపిరిపోశానని గుర్తు చేశారు. అధిష్టానం తనకు అన్యాయం చేస్తే సహించనని స్పష్టం చేశారు. ఆదివాసీలకు, పార్టీ కార్యకర్తలకు ఊపిరిగా నిలిచిన తనకే అన్యాయం చేస్తారా? అని ప్రశ్నించారు. పదేళ్లు పార్టీని కాపాడుకుంటే ఇదేనా గౌరవం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోజు జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ప్రేమ్ సాగర్ రావు ఈ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్, బీజేపీ అన్ని పార్టీలు వేశారు.

# కొడాలి నాని హెల్త్ పై బిగ్ అప్డేట్ షిఫ్టింగ్, జగన్ కు సమాచారం



**అమరావతి:** వైసీపీ నేత కొడాలి నాని ఆరోగ్యం పైన కీలక అప్డేట్ అందుతోంది. గుండె సంబంధిత సమస్యలతో కొడాలి నాని ముంబాయిలోని మాజీ మంత్రి కొడాలి నాని ఆరోగ్యం పై వైద్యులు కీలక అంశాలను వెల్లడించారు. నానికి గుండె శస్త్ర చికిత్స విజయవంతం అయింది. ముంబైలోని ఏషియన్ హార్ట్ కేర్ సెంటర్ లో చీఫ్ సర్జన్ డాక్టర్ రమాకాంత్ పాండే నేతృత్వంలో బైపాస్ సర్జరీ నిర్వహించారు. సర్జరీ తరువాత కొడాలి నాని క్రమేణా కోలుకుంటున్నారు. మాజీ సీఎం జగన్ వైద్యులతో మాట్లా డారు. జగన్ సూచనల మేరకు మాజీ మంత్రి ముంబాయి వెళ్తున్నారు. కోలుకున్న కొడాలి నానిగుండె ఆపరేషన్ తరువాత కొడాలి నాని ఆరోగ్యం నిలకడగా ఉంది. సర్జరీ తరువాత పూర్తిగా వైద్యుల పర్యవేక్షణలో ఉంచారు. ఐసీయూ నుంచి సాధారణ రూమ్ కు తరలించారు. కొడాలి నాని తిరిగి కోలుకుంటున్నట్లు వైద్యులు వెల్లడించారు. ఆస్పత్రిలోనే నెమ్మదిగా నడిపించినట్లు నాని కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం అందుతోంది. కొడాలి నాని ఈ నెల 19 లేదా 20న ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. హైదరాబాద్ లోని ఏజీఐ లో భవిష్యత్ చికిత్స తీసుకోనున్నట్లు సమాచారం. ప్రస్తుతం కొడాలి నాని కోలుకోవటంతో.. మరి కొంత కాలం హైదరాబాద్ లోనే ఉండనున్నారు. వచ్చే నెల మరోసారి ముంబాయి ఆస్పత్రిలో చెకప్ కోసం వెళ్లాల్సి ఉంటుందని తెలుస్తోంది. కొడాలి నాని ఆరోగ్యం పైన మాజీ సీఎం జగన్ ఆరా తీసారు. కాగా, తాజాగా కొడాలి నాని డిశ్చార్జ్ సమాచారం జగన్ కు అందించారు. దీంతో, కొడాలి నాని పరామర్శ కోసం మాజీ మంత్రి పేర్ని నాని ముంబాయి వెళ్లనున్నట్లు పార్టీ నేతల సమాచారం. నాని కోలుకున్నా.. కొంత కాలంగా పూర్తిగా రాజకీయాలకు దూరంగా ఉండాల్సిందేనని చెబుతున్నారు. కాగా, నాని తిరిగి ఆరోగ్యంగా రావాలని ఆయన అభిమానులు.. పార్టీ కేడర్ పూజలు చేసింది. తొలుత హైదరాబాద్ లో నానికి వైద్య పరీక్ష లు చేసిన సమయంలో గుండెలో మూడు రక్త నాళాలు పూడుకుపోయినట్లు గుర్తించారు. బైపాస్ అవసరమని నిర్ధారించటంతో ప్రత్యేక విమానంలో ముంబాయికు తరలించారు. దీంతో, ఈ నెల 2వ తేదీన ఏషియన్ హార్ట్ కేర్ సెంటర్ లో చీఫ్ సర్జన్ డాక్టర్ రమాకాంత్ పాండే నేతృత్వంలో దాదాపు 8 గంటల పాటు బైపాస్ సర్జరీ నిర్వ హించారు. సర్జరీ నిర్వహించిన తరువాత వీడియో కాల్ ద్వారా తొలుత కుటుంబ సభ్యులతో వైద్యులు మాట్లాడించారు. ఇప్పుడు ఆస్పత్రిలోనే నెమ్మదిగా నడిపిస్తున్నారు. సర్జరీ తరువాత తొలుత నెల రోజుల వరకు ఆస్పత్రిలో నే నాని ఉండాల్సి ఉంటుందని వైద్యులు వెల్లడించారు. ఇప్పుడు నాని కోలుకోవటంతో.. మిగిలిన చికిత్స హైదరాబాద్ లో కొనసాగించేలా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో.. ఈ నెల 20న నాని ముంబాయి నుంచి హైదరాబాద్ వచ్చే అవకాశం ఉంది. అయితే, నాని ఆరోగ్య కారణాలతో ఎవరినీ కలిసే అవకాశం లేదని తెలుస్తోంది.

# ఆవర్తనం ఎఫెక్ట్ ఏపీలో ఈ జిల్లాలకు తీవ్ర హెచ్చరిక



**అమరావతి:** తెలుగు రాష్ట్రాల్లో విభిన్నమైన వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఓ వైపు ఎండలు మండిపోగా, మరోవైపు అకాల వర్షాలు కురుస్తున్నాయి. దీంతో, జనం తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. రానున్న రెండు రోజులు పాటు రాష్ట్రానికి వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది సోమ, మంగళవారం ఎండలు దంచి కొడతాయని హెచ్చరించింది. ఇప్పటికే రికార్డు స్థాయిలో నమోదు అవుతున్న ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఎండ సమయంలో బయటకు రావద్దని అప్రమత్తం చేస్తున్నారు. అదే విధంగా ఈదురు గాలుల కారణంగా పలు ప్రాంతాల్లో పంట నష్టం జరిగింది. పెరుగుతున్న వడగాల్పులుఏపీలో పలు జిల్లాల్లో ఈ రోజు, రేపు వడ గాల్పుల తీవ్రత పెరగనుంది. ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లోనూ ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఏపీలో అటు అకాల వర్షాలతో పాటుగా ఈదురు గాలులు .. ఇటు ఎండల తీవ్రతతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నరు. విపత్తు నిర్వహణ సంస్థల తాజా బులెటిన్ ప్రకారం రాయలసీమ, పల్నాడు ప్రాంతాల్లో 41 నుంచి 43 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. తెలంగాణలో ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 42.7 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు రికార్డు అయ్యాయి. ఈ రోజు, రేపు మరింతగా ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అలర్ట్ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో అకాల వర్షాలు కురుస్తున్నాయి. ఏపీలోని 66 మండలాల్లో స్వల్పంగా, 7 మండలాల్లో వడగాల్పులు తీవ్రంగా నమోదయ్యాయి. రాయలసీమలో వడగాల్పులు మరింత తీవ్రంగా ఉన్నాయి, ముఖ్యంగా వైఎస్సార్ జిల్లా అట్లూరులో 41.4 డిగ్రీలు నమోదైంది. తెలంగాణలో ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో వడగాలులు ప్రజల రోజువారీ పనులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల మధ్య వడగాలుల తీవ్రత అధికంగా ఉంది. ఈ సమయంలో ఇంట్లో నుంచి బయటకు రావొద్దని వాతావరణ శాఖ సూచించింది. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అకాల వర్షాలు కురుస్తున్నాయి. ఏప్రిల్ 13-16 మధ్య తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. తెలంగాణలో హైదరాబాద్ సహా 16 జిల్లాల్లో వర్షాలు నమోదయ్యే అవకాశం ఉంది. ఏప్రిల్ నెలలో అసాధారణంగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనాలే ఈ విభిన్న వాతావరణానికి కారణమంటున్నారు వాతావరణ నిపుణులు. వర్షాలు, సముద్రతీర ప్రాంతాల సామీప్యత వల్ల ఆర్ద్రత స్థాయిలు పెరుగుతున్నాయి., ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ విభాగం సూచిస్తోంది. కోస్తాలో పలుచోట్ల ఉరుములు, పిడుగులు, ఈదురుగాలులతో వర్షం కురిసింది. ఉత్తరాంధ్రలో అల్లూరి జిల్లా సహా అక్కడక్కడా వడగండ్ల వాన కురిసింది.

# కారులో ఊపిరాడక ఇద్దరు చిన్నారులు


**రంగారెడ్డి, ఏప్రిల్ 14:** జిల్లాలోని దామరగిద్దలో విషాదం చోటు చేసుకుంది. కారులో ఊపిరి ఆడక ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడ్డారు. తనయ శ్రీ, అభినయ శ్రీ ఆడుకుంటూ ఇంటి ముందు పార్క్ చేసిన కారులోకి వెళ్లారు. వీరు కారులోకి వెళ్లిన వెంటనే డోర్ లాక్ అవడంతో ఊపిరాడక అల్లాడిపోయారు. ఆ తరువాత కొద్దిసేపటికే ప్రాణాలు కోల్పోయారు చిన్నారులు. తనయ శ్రీ, అభినయ శ్రీ అనే ఇద్దరు చిన్నారులు తల్లిదండ్రులతో కలిసి అమ్మమ్మ ఇంటికి వచ్చారు. పెద్ద వాళ్లంతా ఇంట్లో ఉండగా చిన్నారులు ఆడుకుంటూ బయటకు వచ్చారు. తాము కారులో ఆడుకుంటామని పెద్దవాళ్లకు చెప్పారు చిన్నారులు. ఇందుకు వాళ్లు ఓకే చెప్పారు కూడా. దీంతో ఇంటి ఎదురుగా ఉన్న కారులోకి వెళ్లి ఆటల్లో మునిగిపోయారు. కానీ చిన్నారులు కారులోకి వెళ్లిన వెంటనే కారు డోర్ లాక్ అయ్యింది. కొద్దిసేపు ఆడిన చిన్నారులు కారు మొత్తం లాక్ పడిపోవడంతో ఊపరి ఆడక అవస్థలు పడ్డారు. కార్ డోర్ తీసేందుకు ప్రయత్నించినప్పటికీ అది రాలేదు. పెద్దవాళ్లను పిలిచేందుకు ఎంత ప్రయత్నించినప్పటికీ వీరి మాటలు బయటకు వినిపించలేదు. దీంతో కాసేపు కారులో ఊపిరి అందక ఇబ్బంది పడిన చిన్నారులు ఆ తరువాత ప్రాణాలు విడిచారు. అయితే చిన్నారులు కారులో వెళ్లి ఆడుకుంటున్న విషయాన్ని పెద్దలు మరిచిపోయారు. కాసేపటి చిన్నారులు ఇంకా రాలేదని వారు వెళ్లి కారులో చూడగా అప్పటికే ఇద్దరు చిన్నారులు కూడా కారులో విగతజీవులుగా పడి ఉన్నారు. వెంటనే వారిని హుటాహుటిన చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అప్పటికే ఆ ఇద్దరు చిన్నారులు శ్వాస తీసుకోలేక ప్రాణాలు కోల్పోయారని వైద్యులు నిర్ధారించారు. ఇద్దరు చిన్నారులు ఒకేసారి మరణించడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. విషయం తెలిసిన పోలీసులు



ఘటనా స్థలికి చేరుకుని ఏం జరిగింది అనే దానిపై ఆరా తీస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఏది ఏమైనా.. అమ్మమ్మ ఇంటికి వచ్చి ఆడుకుంటూ చిన్నారులు ఇలా కారులో ఊపిరాడక చనిపోవడం ఆ ప్రాంతంలో తీవ్ర విషాదాన్ని నింపింది.

# స్నేహితుడిని కలిసేందుకు జైలు లోపలికి వెళ్లిన యువకులు.. తిక్క పని చివరికి..

**హైదరాబాద్:** సోషల్ మీడియా వచ్చిన తర్వాత వెర్రి వేషాలు, వింత చేష్టలు ఎక్కువైపోతున్నాయి. ఫేమస్ అవ్వాలనే మోజులో పడి తిక్క పనులు చేస్తున్నారు. ప్రజల మధ్య కొంతమంది యువకులు బైక్ స్టంట్స్ చేస్తూ ఆ వీడియోలను యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వాటిల్లో పోస్ట్ చేస్తుంటే.. మరికొంతమంది విచిత్రంగా ప్రవర్తిస్తూ నలుగురితో తిట్లు తింటున్నారు. అయితే ఇవన్నీ బోర్ కొట్టిన హైదరాబాద్ యువకులు కొత్తగా ట్రై చేసి చిక్కుల్లో పడ్డారు. వారు తీసిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో భయంతో వణికిపోతున్నారు. హైదరాబాద్ నగరానికి చెందిన అహ్మద్ బిన్ హసన్ అల్ జాబ్రీ అనే యువకుడిని టాస్క్ ఫోర్స్ పోలీసులు ఓ కేసులో అరెస్టు చేశారు. కోర్టు రిమాండ్ విధించడంతో చంచల్ గూడ జైలుకు తరలించారు. ఈ క్రమంలో నిందితుడి స్నేహితులు అతన్ని కలవాలని అనుకున్నారు. ఈ మేరకు నిబంధనలు అనుసరించి




ములాఖత్ అనుమతి తీసుకున్నారు. జైలు లోపలికి వెళ్లి అతనితో మాట్లాడారు. ఇందులో ఏముందని అనుకుంటున్నారా? ఇక్కడ ఉంది అసలు ట్విస్ట్. వారంతా జైలు నిబంధనలు ఉల్లఘించారు. జైలు సిబ్బంది కళ్లు కప్పి దొంగచాటుగా మొబైల్ ఫోన్ తీసుకెళ్లారు. సరదాగా స్నేహితుడి(ఖైదీ)తో మాట్లాడుకుని ఆ వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. దీంతో అది కాస్త వైరల్‌గా మారింది. జైలు ములాఖత్ గది వద్ద కట్టుదిట్టమైన భద్రత, పటిష్ట నిఘా ఉన్నప్పటికీ వారంతా ఫోన్ ఎలా తీసుకెళ్లారంటూ నెటిజన్లు ఫైర్ అవుతు న్నారు. జైలు భద్రతా వ్యవస్థపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

అయితే ఈ ఘటనపై పోలీసులు ఇంకా ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడం గమనార్హం.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# భావితరాలకు ఆదర్శప్రాయుడు బిఆర్.అంబేద్కర్

**న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్**
**అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన న్యూ పవర్ కుంగ్ ఫు విద్యార్థులు**



**షాద్ నగర్ ఏప్రిల్14:**నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని,ఆయన యావత్ ప్రపంచానికి ఆదర్శనీయం అని షాద్ నగర్ పట్టణ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ అభివర్ణించారు. భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఫరూక్ నగర్ గోల్డెన్ పార్క్ ముందర ఉన్న అంబెద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ..నవభారత నిర్మాణంలో డా. బి.ఆర్.అంబేద్కర్ పోషించినపాత్రవిశేషమైందన్నారు.ఈ కార్యక్రమంలో న్యూ పవర్ కుంగ్ ఫు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**టియుడబ్ల్యూజె (ఐజేయు) మఫిషియల్ కమిటీ కన్వీనర్ జి. శ్రీనివాస్**





**షాద్ నగర్ ఆప్రిల్14:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని టియుడబ్ల్యూజే ఐజేయు మఫిషియల్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ జి. శ్రీనివాస్ సూచించారు. సోమవారం కొందుర్గు మండల పరిధిలోని బైరంపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జి శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే నేడు సమాజంలో ఫలాలను పొందుతున్నామని గుర్తు చేశారు. వారు కన్నా కలలను నిజం చేసేందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగంలో అనేక వెసులుబాటులో కల్పించారని గుర్తు చేశారు. నేడు సమాజంలో స్వేచ్ఛ, సమానత్వం లభిస్తున్నాయంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే అనే విషయాన్ని ప్రజలందరూ గుర్తించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి నాయకుడు జరుపుల రాజు నాయక్, మీడియా ప్రతినిధులు శ్రీనివాసులు, రాజు తోపాటు గ్రామస్తులు సిహెచ్ సిద్ధు, చిన్న చంద్రయ్య, ప్రసాద్, శ్రీకాంత్, నర్సింలు, రవి, అరుణ్ కుమార్, చెన్నయ్య, ప్రవీణ్ కుమార్, ప్రకాష్, నర్సింలు, మల్లేష్, పి రమేష్, భాస్కర్ పాల్గొన్నారు.

# భారతరత్న డా.బి.ఆర్. అంబేడ్కర్ ఆశయాలను..కొనసాగిద్దాం

**షాద్ నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ కొందూటి నరేందర్**
**షాద్ నగర్ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా డా. బీ.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు**



**షాద్ నగదు ఏప్రిల్14:**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని షాద్ నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ కొందూటి నరేందర్ కొనియాడారు.సోమవారం135వ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. షాద్ నగర్ ముఖ్య కూడలి మరియు ఫరూఖ్ నగర్ అంబేద్కర్ విగ్రహాలకు మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్, ఎమ్మె సత్యనారాయణ,కొత్తూరు మున్సిపల్ చైర్మన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,వెంకట్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కానుగు అంతయ్య,జిటి శ్రీనివాస్,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్,మాజీ ఎంపిటిసి రామకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు పిల్లి శేఖర్,లక్ష్మణ్ నాయక్,చీపిరి రవి యాదవ్,అహ్మద్ ఏజాజ్ అడ్డు,యాదగిరి చిన్న,సుధీర్,రాఘవేందర్,లంకాల రాఘవేం దర్,గుండు అశోక్,శ్రీశైలం, మహిమూద్,సాదిక్,గుట్క పాండు,శీలం శ్రీకాంత్, భువనేశ్,కటిక బళ్ళు,చెరుకు శివ,శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత ప్రగతి శీల విద్యార్థి సంఘం.134 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది





**తేదీ, ఏప్రిల్, 14, 2025 నిర్మల్ జిల్లా** : భైంసా మండలం తిమ్మాపూర్ గ్రామం లోని %ూాఖూాఖ% విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటి కోశాధికారి ఆనంద్ కుమార్ ఆద్వర్యంలో డా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పూల మాలలు వేసి 134 వ జయంతి కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లోని రాష్ట్ర కోశాధికారి చాకటి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ డా బాబా సాహెబ్ అంబేద్కర్ అంటరాని తనానికి వ్యతిరేకంగా కులవివక్ష కు వ్యతిరేకంగా భారత దేశ ప్రజాస్వామ్యం లోని ప్రజల న్యాయం కోసం అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తి డా బాబా సాహెబ్ అంబేద్కర్ మరియూ స్వతంత్రం వచ్చిన తర్వాత మన దేశాన్ని పరిపాలించడం కోసం ఒక గ్రంథం అవసరం వచ్చింది ఆ గ్రంథమే భారత రాజ్యాంగం ఈ రాజ్యాంగాన్ని రద్దు చేసి మతోన్మాద ధర్మ శాస్త్ర రాజ్యాంగాన్ని అమలులోకి తిసుకొస్తం అన్నటు వంటి వారికి వ్యతి రేకంగా పని చేసి భారత రాజ్యాంగం నీ కాపాదు కోవాలని భారత దేశ పౌరులందరికీ వినవిస్తున్నాను

# గొప్ప సామాజిక సంస్కర్త, రాజనీతిజ్ఞుడు, ఆర్థిక వేత్త భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్**
**ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్**
**బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు**



**షాద్ నగర్ ఏప్రిల్14:**భారతదేశ గొప్ప సామాజిక సంస్కర్త, రాజనీత జ్ఞుడు, ఆర్థిక వేత, భారత రాజ్యా ంగ నిర్మాత, స్వతంత్ర భారతదేశపు తొలి చట్ట మంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన జీవన విధానం నేటితరం నాయకులకు ఆదర్శనీయమని మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతినీ పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. మధ్యప్రదేశ్ లోని మౌ అనే గ్రామంలో సాధారణ కుటుంబంలో జన్మించిన ఆయన కొలంబియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించి దేశ రాజ్యాంగాన్ని లిఖించే స్థాయికి ఎదిగారని చెప్పారు. శిక్షణ పొందండి- సంఘటితం కండి, మనమందరం సమానమే- సమాన హక్కులు ఉండాలి అనే నినాదాలతో దళిత బహుజన జాతిని జాగృతం చేసి, అన్ని రంగాలలో రాణించే విధంగా చైతన్య పరిచ్చారని అభిప్రాయపడ్డారు. ఆయన రచించిన రాజ్యాంగమే దేశానికి దిక్సూచి అయిందని, రాజ్యాంగ ఫలాలను దళిత బహుజనులు అనుభవించినప్పుడే ఆయన ఆశయ సాధనకు నిజమైన ఫలితం దక్కుతుందని అన్నారు. ఆయన అనుసరించిన విధానం, ఎదిగిన తీరు మనందరికీ ఆదర్శనీయమని, అన్ని వర్గాల ప్రజలు ఆయన సూచించిన మార్గంలో పయనించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్యాన్స్ చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**14/4/2025/ నారాయణపేట జిల్లా :**మక్తల్ మండలం లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి 134 వ జయంతి వేడుకల్లో భాగంగా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొని యువతీ యువకుల తో కలిసి సంతోషం తో డ్యాన్స్ చేసిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవ శ్రీ డా"వాకిటి శ్రీహరి

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**అంబేద్కర్ ని ఓడగొట్టి ఆయనను అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ**
**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**
**అందే బాబయ్య**

**షాద్ నగర్ ఏప్రిల్14:**అంబేద్కర్ జయంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని ముఖ్య



కూడలిలో బిజెపి పట్టణ అధ్యక్షులు హరిభూషణ్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈయొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అందే బాబాయ్య రావడం జరిగింది. అంబేద్కర్ విగ్రహానికిపూలమాలలతో నివాళులు అర్పించడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ని ఉద్దేశపూర్వకంగా ఓడించి అవమానపర్చారని అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ కి భారతరత్న ఇవ్వకపోగా కనీసం పార్లమెంట్ లో అంబేద్కర్ గది ఫొటో పెట్టలేక పోయారని అన్నారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చాక అంబేద్కర్ కి భారత రత్న ఇచ్చి పార్లమెంట్ హాల్ లో అయన ఫొటో పెట్టి గౌరవించిన పార్టీ మా బిజెపి పార్టీ అని అన్నారు..
అంబేద్కర్ ఆశయ సాధన లో బిజెపి ప్రభుత్వం దళితులకు అనేక సంక్షేమ పథకాలను కల్పించడం జరిగినదన్నారు.ఈయొక్క కార్యక్రమంలో బిజెపి దళితమోర్చా రాష్ట్ర నాయకులు వెంకనోళ్ల వెంకటేష్, శేరి విష్ణువర్ధన్ రెడ్డి, ఇస్నాతి శ్రీనివాస్,వంశీకృష్ణ, చెట్ల వెంకటేష్, కందూరి మనోహర్ రెడ్డి,ప్రశాంత్, బోయ కుర్మయ్య, మల్ చలం మురళి,శ్రీనివాస్ చారి, హరీష్ ముదిరాజ్,రమణ,జంబుల నర్సింహా,రంగన్న గౌడ్, విట్యాల నర్సింహా,శ్రీరామ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా అంబేద్కర్ జయంతి..



**ములుగు రిపోర్టర్ తేదీ 14/04/2025 సోమవారం :**ఈరోజు తాడ్వాయి మండలం ఊరట్టం గ్రామపం చాయతీ లో మాజీ వార్డ్ మెంబెర్ గజ్జెల రాంబాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్, జీపీ పెద్దలు కొమరం రమేష్, రాజయ్య చెర్ప కృష్ణ రావు, యూత్ నాయకులు గజ్జెల స్వామి చీడెం రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# నిర్మల్ పోలీస్.. మీ పోలీస్

**మంగళవారం భైంసాలో జిల్లా ఎస్పీ డాక్టర్**
**జి. జానకి షర్మిల ఐపీఎస్, ఏ ఎస్ పి అవినాష్ కుమార్**



**తేదీ, ఏప్రిల్ 14, 2025 మంగళవారం నిర్మల్ జిల్లా :** బైంసా పట్టణంలో క్యాంపు ఆఫీస్ లో( 15/04/2025) రోజునఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఏ ఎస్ పి అవినాష్ కుమార్, బైంసా క్యాంపు ఆఫీస్ లో పిర్యాదు దారులకు అందుబాటులో ఉంటారు. జిల్లా భరోసా సిబ్బంది కూడా అందు బాటులో అంటారు. బైంసా సబ్ డివిజన్ లొ ఉన్నటువంటి పిర్యాదు దారులు ఎస్పీ గారికి నేరుగా పిర్యాదులు ఇవ్వవచ్చు అని అన్నారు.

# ఈరోజు కాల్వపల్లి గ్రామంలో ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారికి అక్షర నివాళులు



**ములుగు రిపోర్టర్ తేదీ 14/04/2025 సోమవార ం:**బహు జనుల ఆకలి అవమానాలకు కారణ మైన చీకటి సామ్రాజ్యాన్ని చెండాడిన ఓ చైతన్యశీల నిప్పుకణిక..
ధగధగ మేరుస్తూ జాతిని మేల్కోపిన ఒక జగదేక జ్ఞాని..బాబా సాహెబ్ అంబేద్కర్ అందరివాడుప్రపంచానికే గొప్ప అభ్యుదయవాది పోరాడడమంటే భయపడే వాడికి
హక్కులనడిగే హక్కులేదని అంబేద్కర్ చెప్పిన విషయాన్ని ఈసమాజానికి తెలియజేద్దాం జాతి ప్రయోజనమంటే స్వంత ప్రయోజనం కాదని,జాతికోసం జీవితాన్ని త్యాగమయం చేయడమని,ఉద్యోగమంటే అణగారినవర్గాలకు అన్యాయం చేసి, అక్రమ సంపాదనతో కోట్లు కూడబెట్టిన అవినీతిపరులను ఈ సమాజంలో దోషులుగా చూపిద్దాం ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు తిప్పనపల్లి ఎల్లాస్వామి ఆదివాసీ సేన ములుగు జిల్లా కన్వినర్ ఆలం శ్రీను గ్రామ పెద్దలు గోపనబోయిన కొమురయ్య బడే వేణుగోపాల్ పార్టీ జిల్లా నాయకులు సాంబయ్య పురుషోత్తం ధర్మయ్య రమేష్ సమ్మయ్య నారాయణ శ్యామ్ నరేష్ పుర్రి రమేష్ సమ్మయ్య యలం రవి మహిళా సంఘాలు పూర్రి స్వరూప పురుషోత్తం పులక్క యూత్ పురుషోత్తం సాయి లు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ భవనంలో భారత రాజ్యాంగ కర్త, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134, వ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని,జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు





**తేదీ, ఏప్రిల్ 14, 2025-సోమవారం నిర్మల్ :**పట్టణంలోని అంబేద్కర్ భవనంలో భారత రాజ్యాంగ కర్త, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ చిత్రపటానికి పలువులు అధికారులు, కుల సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ గొప్పతనాన్ని తెలియజెప్పారు.అంబేద్కర్ జీవిత చరిత్ర, భారత దేశానికి ఆయన చేసిన సేవలను జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ, సంస్కృతిక సారథి కళాకారులు కళ్ళముందు ఆవిష్కరింపజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూలు కులాల సంక్షేమ అధికారి రాజేశ్వర్ గౌడ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకరయ్య, బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది, సంఘాల నాయకులు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని మార్చే హక్కు ఎవరికీ లేదు

**అంబేద్కర్ ఆశయాల తో ముందుకు సాగుతున్న ప్రధాని నరేంద్ర మోదీ**
**జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**
**రాజ్యాంగాన్ని మార్చే హక్కు ఎవరికి లేదని, అది దేశ ప్రజల పవిత్ర గ్రంథమని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని**



**తేదీ, ఏప్రిల్, 14, 2025 నిర్మల్ జిల్లా :**బైంసా పట్టణంలో బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళు లర్పించి, ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పాటుపడుతున్నారని, ఆయన చేసిన సేవ ప్రపంచానికి చాటాలని కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి, పంచ తీర్థాల పేరుతో అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఏ పార్టీలైనా, ఈ ప్రభుత్వాలైన అంబేద్కర్ గౌరవిస్తున్నాయని, తెలంగాణలో గత ప్రభుత్వం సచివాలయానికి అంబేద్కర్ పేరు నామకరణం చేయడం, ట్యాంక్ బండ్ వద్ద 100 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి, మహనీయుని సేవలను గుర్తించిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంట్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచారన్నారు. న్యాయ మంత్రిత్వ శాఖలో, సుప్రీంకోర్టులో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ మహనీయుని వల్లే నేడు దేశం గౌరవప్రదమైన ప్రజాస్వామ్య దేశంగా వెలుగొందుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఆయన సూచించిన మార్గంలో నడుచుకోవాలన్నారు ఉన్నారు.

# నిర్మల్ పోలీస్.. మీ పోలీస్..

**అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా నిర్మల్ జిల్లా ఎస్పీ**
**డా .జి.జానకి షర్మిల ఐపిఎస్ చేతులమీదుగా బ్రోచర్ ఆవిష్కరణ**





**తేదీ, ఏప్రిల్, 14, 2025 నిర్మల్ :**పట్టణంలో ఈ రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ వారోత్సవాలకు సంబంధించిన గోడ ప్రతులు మరియు బ్రౌచర్ లను
ఏప్రిల్ 14 నుంచి ఏప్రిల్ 20వ తారీకు వరకు జరగబోవు అగ్నిమాపక వారోత్సవాలో బాగంగా ఈ రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ వారోత్సవాలకు సంబంధించిన గోడ ప్రతులు మరియు బ్రౌచర్ లను నిర్మల్ ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పి డా.జి.జానకి షర్మిల మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలలో అసువులు బాసిన అగ్నిమాపక సిబ్బంది స్మారకార్థము ప్రతి సంవత్సరం అగ్నిమాపక వారోత్సవాలు వారు నిర్వహిస్తారు. అగ్ని ప్రమాదాల నివారణ కొరకు ఆసుపత్రులలో సినిమా థియేటర్లు గ్యాస్ గోడౌన్స్ వివిధ పరిశ్రమలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో వివిధ పబ్లిక్ ప్లేసెస్ లో అపార్ట్మెంట్లలో నివసించే ప్రజలకు వివిధ షాపింగ్ కాంప్లెక్స్ లలో పనిచేసే సిబ్బందికి అగ్ని ప్రమాదాలు జరగకుండా ఏ విధంగా నివారణ చర్యలు చేపట్టాలో అగ్ని మాపక సిబ్బంది వివరిస్తారు. ప్రజలు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ శ్రీ డి ప్రభాకర్ గారు నిర్మల్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బి రాజలింగం గారు. సిబ్బంది అజయ్ కుమార్, సునీల్ హుస్సేన్, సుభాష్ పాల్గొన్నారు

# మహనీయుడు డిఆర్ బీఆర్ అంబెడ్కర్

**జయంతి అంటే పాలతో ఫోటో లు కడగడం కాదు ఆయన ఆశయాలు ముందుకు తీసుకుపోవడం**

**ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్**

**అణగారిన వర్గాల ఆశజ్యోతి పేదల పక్షణ నిలబడిన మహెూన్నత మైన నాయకుడు డి ఆర్. అంబెడ్కర్**



**షాద్ నగర్ ఏప్రిల్14:** మనుషుల్ని మనుషులుగా చూడని ఈ దేశంలో మనుషులంతా సమానమే అని తాను రచించిన రాజ్యాంగం ద్వారా నిరూపించడం జరిగింది. ఓటు అనే ఆయుధన్ని అందరి చేతులో పెట్టడంతో ప్రతి పేదవాని దగ్గరికి ప్రజానా యకుడు వేళల్సి వస్తుంది అది డిఆర్ అంబెడ్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే.కాబట్టి ఈ రోజు హా మహాత్ముడి పుట్టినరోజు కావడం విశేషం. అంబెడ్కర్ ని ఈ ఒక్క రోజే కాకుండా ప్రతి విషయంలోనూ ఆదర్శంగా తీసుకోవాలి అని వారు అన్నారు...పేద ప్రజల కోసం తన కుటుంబాన్ని సైతం లెక్క చేయకుండా పోరాడిన మహా వ్యక్తి డిఆర్ అంబెడ్కర్ అలాంటి వ్యక్తిని ఈ రోజు పాలకులు అంబెడ్కర్ అసలు రాజ్యాంగం రాలేదు అని అంటున్నారు.. ఆయన రాసిన రాజ్యాంగం వాళ్ళ పదవులు అనుభవిస్తున్న ఈ నాయకులు అంబెడ్కర్ ని విమర్శించడం సిగ్గుచేటు.కాబట్టి ఎప్పటికైనా నాయకులు డా ఆర్ అంబెడ్కర్ గారిపై విమర్శలు చేయడం ఆపేసి ఆయన ఆశయాలు ముందుకి తీసుకుపోవాలి అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి శివశంకర్, అశోక్, భగత్ సింగ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవితానికి సంబంధించిన 5 స్థలాలను పుణ్యక్షేత్రాలుగా మార్చిన చరిత్ర బీజేపీ

**బీజేపీ నాయకులు ప్రశాంత్**



**షాద్ నగదు ఏప్రిల్14:**షాద్ నగర్ లో బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూల మాల నివాళి అర్పించి మాట్లాడుతున్న ప్రశాంత్ మంచి రోజులు మన దేశానికి వచ్చిన పుడు ,పేదోడు పీఠం ఎక్కినపుడు,దళితుడు గ్రామ అభివృద్ధిలో ముందుండినపుడు,ఒక గిరిజన మహిళ రాష్ట్రపతిగా ఎన్నికైపోయినపుడుఅది అంబేద్కర్ రాజ్యాంగ విజయగాథ!అందుకే మనమందరం మోకాలీలపై వంగి, గర్వంగా గొంతెత్తి చెప్పాలి "జై భీమ్!"బాబాసాహెబ్ ఒక నేత కాదు ఒక యుగం.ఆయన రాసిన రాజ్యాంగమే ఈ దేశానికి నిజమైన జ్యోతి.ఈరోజు ఓ పేద కుటుంబం నుంచి వచ్చిన నాయకురాలు ఇందిరాగాంధీ ప్రధానమంత్రి అయ్యారు.ఓ గిరిజన మహిళ ద్రౌపది ముర్ము గారు దేశపు మొదటి ఆదివాసి రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టారు.ఇది వారి కుటుంబ శక్తి వల్ల కాదుబాబాసాహెబ్ రాసిన రాజ్యాంగం వల్లే సాధ్యమైంది!అలాంటి మహానేత జ్ఞాపకార్థంగాబీజేపీ ప్రభుత్వం అయిదు పవిత్ర స్థలాలను "పంచతీర్థ"గా అభివృద్ధి చేసింది.మౌ, నాగ్‌పూర్, ముంబై, లండన్, దిల్లీ ఈ ఐదు ప్రదేశాల్లో అంబేద్కర్ జ్ఞాపకాలను పదిలపరిచింది.ఢిల్లీలో అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ ఏర్పాటు ఇదే బీజేపీ పాలనలో జరిగింది రాజ్యాంగ నిర్మాతకు ఇవ్వాల్సిన గౌరవం చేతల్లో చూపింది బీజేపీనే!ఎస్సీ వర్గీకరణ దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న డిమాండ్‌కు న్యాయం చేసింది బీజేపీ.ఒక మండలానికి దళితుని అధ్యక్షునిగా నియమించింది నిజమైన సామాజిక న్యాయం అంటే ఇదే!ఒక్కో గ్రామంలో మొదటి సీసీ రోడ్డు దళిత వాడలో వేసింది అభివృద్ధి ముందు అక్కడ నుంచే ప్రారంభమవుతుంది.దేశవ్యాప్తంగా బీజేపీ విగ్రహాలను పాలతో శుద్ధిచేయాలని పిలుపునిచ్చింది ఇది నమ్మకానికి నిలువెత్తు ఉదాహరణ.ఇంకా మన యువత కోసం ముద్రా యోజన, స్టాండ్ అప్ ఇండియా స్కీంల ద్వారా దళిత యువతకు స్వయం ఉపాధికి మార్గం వేసింది.ఇది మాటల్లో కాదు బీజేపీ చేతల్లో బాబాసాహెబ్‌కు గౌరవం ఉంది!ఈరోజు మనమందరం ఈ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఒక్క ప్రతిజ్ఞ తీసుకుందాం బాబాసాహెబ్ చూపిన మార్గంలో నడుస్తూ మోడీ నాయకత్వంలో, బీజేపీ సిద్ధాంతాలపై మన నమ్మకంతో ముందుకు సాగుదాం

## డా,బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా నేటి యువత నడుం బిగించి ఆయనను

**ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలి**

**కొండన్న గూడా మాజీ సర్పంచ్ వై, శ్రీనివాస్ యాదవ్**

**ఎమ్ ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు ఇప్పల పల్లి దర్శన్**





**షాద్ నగర్ అప్రి14:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొండన్న గూడా గ్రామం లొ ఘనంగా డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత దళిత హక్కులకు మార్గదర్శకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రనికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ భీంరావ్ రాంజీ అంబేద్కర్ ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది ఆర్థిక శాస్త్రవేత్త రాజకీయ నేత సంఘ సంస్కర్త అని అంటరానితనం కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని స్వాతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పిఅని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశానిర్దేశంచేసిన మహానీయుడని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా నేటి యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోవాలని ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో. పాప యాదవ్, విష్ణు, మల్లేష్,నాగి రాములు, ముసలయ్య, యాదయ్య గౌడ్, చంటి, మహిళలు గ్రామస్తులు యువత పాల్గొన్నారు..

# సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**షాద్ నగర్ ఏప్రిల్14:**సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలోబ్లాక్ ఆఫీస్ ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా 134 జయంతి వేడుకలను జరుపుకున్నారు ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నరసింహారెడ్డి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దులు జంగయ్యలు మాట్లాడుతూ అంబేద్కర్ ఒక వ్యక్తి కాదని మహాశక్తి అని అంబేద్కర్ చిన్నతనంలోనే కులవివక్ష అంటరానితనం ఎదుర్కొని చదువు కాడ దూరం మంచినీళ్ల కాడ దూరం అన్నం తినెకాడా దూరం పెట్టిన పరిస్థితులు ఉన్నాయి. అవి అన్నిటిని కూడా ఓర్చుకొని ప్రపంచంలో ఎవ్వరు చదవలేనని డిగ్రీలు చదివి భారత దేశ తలరాతనుమార్చిన మహెూన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు అణగారిన వర్గాల కోసం పోరాటం చేసి మహారాష్ట్ర లోనిమహార్



చెరువులో మంచినీళ్ళను అనాగారికి జనానికి తాపించిన ఘనుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొని ఆడారుజన్మనంత భారతావని జనం కోసం త్యాగం చేసిన త్యాగశీలుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని సంతానం చనిపోయిన భార్య చనిపోయిన ఎన్ని బాధలు ఉన్నా ఓర్చుకొని భారతావని తలరాతను మార్చడానికి ఉద్భవించి మరో సూర్యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారు పొగిడారు నేడు రాజకీయ పార్టీలు అంబేద్కర్ను రాజకీయంగా వాడుకుం టునా ్నయి తప్ప అంబేద్కర్ చేసిన సేవలను గుర్తించి ఆయన రాసిన రాజ్యాంగాన్ని కరెక్టుగా అమలు పరచలేక ొపోతున్నా రురా జ్యాంగాన్ని మార్చే కుట్ర కూడా జరుగుతుందని దాన్ని వ్యతిరేకించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లేడు చౌదరిగూడ మండల కార్యదర్శి జిల్లెల్ల వెంకటేష్, కొందుర్గు మండల కార్యదర్శి భాగాల నరసిఓహ నందిగామ మండల కార్యదర్శి గడ్డం జంగయ్య బి కే యం యు జిల్లా కోశాధికారి ఎం కృష్ణ ఏఐటియుసి కొత్తూరు మండల కార్యదర్శి శేఖర్ రెడ్డి బి కే ఎం యు కేశంపేట మండల నాయకులు దామోదర్ రెడ్డి ఏఐటీయూసీ చౌదరిగుడా మండల నాయకులు జి శేఖర్ గడ్డం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో "రాజ్యాంగ నిర్మాతకు 134వ జయంతి సందర్భంగా ఘనమైన నివాళులు

**సామాజిక సమానత్వం, న్యాయం, మానవ హక్కుల పరిరక్షణకు నిలువెత్తు ప్రతిరూపం**

**134 వ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ అని స్థానిక శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు**

**నిర్మల్ జిల్లా :**కేంద్రంలో

సోమవారం భారతరత్న, రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ, జయంతి వేడుకలు జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ పై ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, అధికారులు, నాయకులు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశ చరిత్రలో మరిచిపోలేని మహానాయకులని, అణచివేతల నుంచి ప్రజలను విముక్తి చేయాలన్న తపనతో ఆయన సాగించిన ఉద్యమం భవిష్యత్ తరాలకు



మార్గదర్శిగా నిలుస్తోందని తెలిపారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ప్రపంచానికే మార్గదర్శకమైన భారత దేశ రాజ్యాంగాన్ని రూపొందించారని, ప్రపంచ మేధావులలో అంబేద్కర్ ముందు వరుసలో నిలుస్తారని అన్నారు. రాజ్యాంగాలు మనుగడలో ఉన్నంతకాలం అంబేద్కర్ పేరు చిర స్థాయిలో నిలుస్తుందని తెలిపారు. భారత రాజ్యాంగం నేటికీ ఇంత పటిష్టంగా ఉందంటే దానికి కారణం అంబేద్కర్ కృషియేనని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల వల్లనే నేడు బడుగు, బలహీన వర్గాల ప్రజలు సైతం అన్ని రంగాలలో రాణించగలుగుతున్నారని తెలిపారు.అనంతరం అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, మాట్లాడుతూ, భారత రాజ్యాంగం రూపొందించడంలో బి. ఆర్ అంబేద్కర్ ముఖ్య భూమిక పోషించారని తెలిపారు. ఆనాడు దేశంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న అసమానతలు రూపుమాపాలనే ఉద్దేశంతో రాజ్యాంగంలో వారి హక్కులు పొందుపరచారని తెలిపారు. పేద కుటుంబంలో జన్మించి, ఎన్నో ఉన్నతమైన చదువులు చదివి, ప్రపంచమే గర్వించదగ్గ గొప్ప మేధావిగా అంబేద్కర్ వెలుగొందారని తెలిపారు. సమాజంలో ఉన్న అసమానతలు తొలగించేందుకై అనుక్షణం పోరాడారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో అంబేద్కర్ ను మార్గదర్శకంగా తీసుకొని, వారు చూపిన బాటలో నడుస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, శంకర్, శ్రీనివాస్, లత, అధికారులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# చదువు పట్టుదల ఉంటే, పేడోడైన ప్రపంచమేదావి కాగలడని నిరూపించిన అంబేద్కర్

**ఆయన ఆశయాలకు అనుగుణంగా"రాజ్యాంగబద్ధంగా సుపరిపాలన అందిస్తున్నది ప్రధాని మోదీ గారు**

**అందే బాబయ్య " బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**

**బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్**

**అంబేద్కర్ ను అవమానించిన"అంటరాని వారిగా చూసిన" ఈ దేశానికి రాజ్యాంగ రూపకర్త అయ్యారు**

**యెంకనోళ్ళ వెంకటేష్ " బీజేపీ. ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**

**షాద్ నగర్ ఏప్రిల్14:** భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా షాద్ నగర్ ముఖ్య కుదలిలోని అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ పార్టీ పట్టణ అధ్యక్షుడు కోరమోని హరిభూషణ్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులు ఆ జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పాల్గొన్న బీజేపీ షాద్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య,మరియు పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి,శేరి విష్ణు వర్ధన్ రెడ్డి,మనోహార్ రెడ్డి,వంశి క్రిష్ణ, యెంకనోళ్ళ



వెంకటేష్,ప్రశాంత్ ముదిరాజ్,చెట్ల వెంకటేష్, మల్చలం మురళీ, విట్యాల నర్సింహ,గంగాపూరి సురేష్ తదితరులు పాల్గొన్నారుఅందే బాబయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ అణగారిన వర్గాల అభివృద్ధికి అలుపెరుగని పోరాటం చేసిన సంఘ సంస్కర్త" అంబేద్కర్నిరుపేద కుటుం బంలో పుట్టిన అంబేద్కర్" భారత రాజ్యాంగ రూపకర్త అయ్యారు అంటే ఆయన చదువుకున్న చదువే ఎన్ని అవమానాలు ఎదురైనా పట్టుదలతో నా జాతిని మేల్కొల్పాలని,స్వేచ్ఛా సమాన త్వం కోసం ఉద్యమమే చేశారు అంబేద్కర్భారత రత్న డా,ఆర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సుపరిపాలన అందిస్తున్న ప్రధాని నరేంద్రమోదీ అంబేద్కర్ కు భారత రత్న ఇచ్చి"పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో ఆయన విగ్రహం పెట్టి ఆయనను గౌరవించింది బీజేపీ పార్టీ స్వతంత్రం వచ్చిన తరువాత ఈదేశాన్ని పాలించిన గత ప్రభుత్వం అంబేద్కర్ ను అడుగడునా అవమనపర్చినారని అన్నారుయెంకనోళ్ళ వెంకటేష్" మాట్లాడుతూ లిపట్టుదల ఉంటే ప్రపంచ మెదవి కాగలడని నిరూపించి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చదువుతో దేనైన సాధించవచ్చని నిరూపించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ఆయన ఆశయ సిద్ధాంతాలను అనుగుణంగా పనిచేస్తున్న బీజేపీస్వేచ్ఛా సమానత్వ కోసం పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త అంబేద్కర్ అంబేద్కర్ ను అంటరాని వారిగా చూసిన" ఎన్నో అవమానాలు చేసిన ఈ దేశానికి రాజ్యాంగ రూపకర్త అయ్యారు ఆయన ఆశయాలను అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి లోబడే ప్రధానిమోదీ గారు ఈ దేశానికి సుపరిపాలన అందిస్తున్నారుబీజేపీ ప్రభుత్వం నరేంద్రమోదీ గారు అంబేద్కర్ ఐదు స్థలాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దారుఅంబేద్కర్ స్మారక చిహ్నాలు మ్యూజియం లు ఏర్పాటు చేసి అంబేద్కర్ చరిత్ర అందరికీ తెలిసేలా చేశారు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుంది ఒక్క బీజేపీ పార్టీనే అని పేర్కొన్నారు

ఈకార్యక్రమంలో బోయ కుర్మయ్య,శ్రీనివాస్ చారి,ఇస్నాతి శ్రీనివాస్, హరీష్ ముదిరాజ్,రమణ,జంబుల నర్సింహా,రంగన్న గౌడ్,బి మల్లేష్ ,శ్రీరామ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి.**

**డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన కలెక్టర్, అదనపు కలెక్టర్లు, ఎస్పీ**

**నారాయణపేట్ జిల్లా :**భారత రత్న బాబా సాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తుందని, ఎస్సీ వర్గీకరణతో మూడు దశాబ్దాల పోరాట ఆకాంక్షలు నెరవేర్చడమేనని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి అన్నారు. సోమవారం డా. బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సీతాదయాకర్ తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూజలు చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేసి ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అందరికీ న్యాయం చేయాలని అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారని, ఇటీవలే నిర్వహించిన కుల గణన నిర్వహించారని, అలాగే అంబేద్కర్ నాలెడ్జి సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంబేద్కర్ రాసిన




రాజ్యాంగం ద్వారానే నేడు తాము రాజకీయ పదవులను అనుభవిస్తున్నామని ఆమె చెప్పారు. నియోజక వర్గంలో ఎవరికీ ఏ కష్టం వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే సాధ్యమైనంత వరకు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సీతాదయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళల అభివృద్ధి, సమానత్వం కోసం అంబేద్కర్ రాజ్యాంగం రచించారని ఆయన చూపిన మార్గంలో మనమంతా ముందుకు సాగాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కులాంతర వివాహం చేసుకున్న ఇద్దరు దంపతులకు ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.

అంతకు ముందు జిల్లా అదనపు కలెక్టర్లు బెన్ షాలోమ్, సంచిత్ గ్యాంగ్వార్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్, ఆర్టీవో మెంబర్ పోషల్ రాజేష్, మార్కెట్ చైర్మన్ సదాశివ రెడ్డి, వైస్ చైర్మన్ కొన%శీ%గేరి హనుమంతు, డీఎస్పీ నల్లపు లింగయ్య, సీ ఐ శివ శంకర్, దామర గిద్ద విండో చైర్మన్ ఈదప్ప, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఉమా పతి, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డీపీఆర్ఓ ఎం. ఏ. రషీద్, అంబేద్కర్ సంఘ నాయకులు శరణప్ప, సూర్యకాంత్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అంబేడ్కర్ ఆశయాలకు తూట్లు!

అంబేడ్కర్ ఆశయాలను పాటించడం.. ఆయన ప్రవచించిన సిద్ధాంతాలను అమలు చేయడం అన్నది పైకి కనిపిస్తున్న ముసుగు మాత్రమే. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్య కాలంలో మన నాయకులంతా సమాజాన్ని విచ్ఛిన్నం చేసే దిశగా కులాల కుంపట్లు రగిలిస్తున్నారు. ఇప్పుడు రాజకీయ పార్టీలకు, నాయకులకు ఆయన పేరును జపించడం నిత్యకృత్యం కావడం వెనక ఓటుబ్యాంక్ రాజకీయం తప్ప మరోటి లేదు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందాన అంబేడ్కర్ పేరు చెప్పుకుని అణగారిన వర్గాలను బుట్టలో వేసుకోవడం అన్న కళలో మన నాయకులు ఆరితేరారు. ఆయనకు భారీ విగ్రహాలు పెట్టి దండలు వేసి చేతులు దులుపు కుంటున్నారు. ఆయన ఆశయాలను తుంగలో తొక్కామన్న భావన రాకుండా నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్నారు. ఎంతో జాగ్రత్తగా అన్ని రాజకీయ పార్టీలు అణగారిన వర్గాల ఓట్లకోసం అంబేడ్కర్ పేరును వాడుకుంటున్నారు. నిజంగానే మనం అంబేడ్కర్ మహానుభావుడి ఆశయాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామా లేదా అన్నది నేతలతో పాటు దళితులు కూడా ఆలోచన చేయాలి. ఎన్ని దళిత వాడలను పురుద్ధరించారో.. ఎందరికి చదువు, ఉద్యోగాలు కల్పించారో ఆత్మవిమర్శ చేసుకోవాలి. అంబేడ్కర్ ఆశించిన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లడంలో రాజకీయ పార్టీలు చేస్తున్న మోసాలు గుర్తించాలి. దళితులంతా ఒక్కటే అన్న పట్టుదలతో సాగితే రాజకీయాల్లో పట్టు సాధించగలమని దళితులు గుర్తించాలి. అంతరాలు లేని సమాజం నిర్మించేందుకు ప్రయత్నించిన దాఖలాలు లేవు. రాజకీయ నాయకులే కులాల కుంపట్లు సృష్టించి దేశంలో అసమానాతలను పెంచి పోషిస్తున్నారు. దీంతో కులవ్యవస్థ మరింత బలంగా వేళ్లూనుకుని సమాజాన్ని అతలాకుతలం చేస్తోంది. దళిత జనోద్ధరణలో అన్ని పార్టీలది ఒకటే విధానంగా ఉంది. నేటికీ దళితుల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు లేవు. వారిని ఓటుబ్యాంక్‌గా చూస్తున్నారు తప్ప తమలో ఒకరిగా చూడడం లేదు. దీనికితోడు దళితుల్లో ఉపకులాల ద్వారా వారి ఐక్యతను దెబ్బతీస్తున్నారు. అలాగే మాల, మాదిగ అంటూ దళితులే రోడ్డెక్కేలా చేస్తున్నారు. దీని ఆధారంగా ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నాల్లో ఉన్న ఆయా పార్టీల పన్నాగాలను దళితులు గుర్తించడం లేదు. ఏటా అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహాలకు దండలేయడం...కొత్తగా విగ్రహాలు పెట్టడం వరకే ప్రభుత్వాలు బాధ్యత వహిస్తున్నాయి. భారీ విగ్రహాలను పెట్టి దళితజనోద్ధరణ అంటూ కాలం గడిపేస్తున్నారు. నేతలు కూడా అంబేడ్కర్ విగ్రహాలను పెట్టాలన్న డిమాండ్ తీసుకుని వచ్చి వారిని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ రకంగా వారిని ఎప్పటికప్పుడు మోసం చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుం టున్నారే తప్ప వారిని తోటి మానవులుగా రాజకీయ నాయకులు భావించడం లేదు. వారికి సమాజంలో గౌరవం దక్కేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదు. గ్రామాల్లో ప్రజలమధ్య వైషమ్యాలు లేకున్నా నాయకుల ఆలోచనలో అవి ఉన్నాయనడానికి మన నాయకుల తీరే నిదర్శనం. ప్రతి ఎన్నికల్లో అది బాగా కనిపిస్తోంది. ప్రధాని మోడీ అయితే అంబేడ్కర్ పేరు ఉచ్ఛరించ కుండా ఉండలేకపోతున్నారు. ఆయనకు మేమిచ్చిన గౌరవం మరెవరూ ఇవ్వలేదంటున్నారు. కానీ ఈనాడు నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్న వారంతా ఉన్నత కులాలు వారే. వారు ఏనాడు దళితులను ఉన్నతికి తీసకుని వచ్చేందుకు ప్రయత్నించడం లేదు. రాష్ట్రపతిని చేయడం దళిత ఉద్దరణ అనుకుంటారు. పాలనా పగ్గాలు వారి చేతుల్లో లేకుండా ఉత్సవ విగ్రహాలుగానే వారిని చూస్తున్నారు. దేశంలో పరిస్థితులు చూస్తుంటే అంబేడ్కర్, పూలేలు ఎదుర్కొన్న వర్ణవివక్ష, కులవివక్ష జాడ్యాలు ఇంకా సమిసి పోయాయని చెప్పగలమా ? అంటే చెప్పలేం. ఇంతగా విద్య అందుబాటులోకి వచ్చినా ఇంకా వారు అణగారిన వర్గాలు గానే మిగిలిపోతున్నారు. ఒకటి రెండు పదవులు వారి మొహాన పడేసి దళితజన ఉద్దరణ జరిగిందన్న ప్రచారం చేసుకుంటే మనల్ని మనం మోసం చేసుకోవడ మే అవుతుం ది. దళితబం దు, పెన్షన్లు వంటివి ఇచ్చి ఆహా.. ఓహో అంటూ కాలం గడుపు తున్నారు. దళిత ఉద్దరణ గురించి గొప్పగా చెప్పుకునే కాంగ్రెస్ జగ్జీవన్ రామ్‌కు ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చినా అడ్డుకున్న చరిత్రను మరచిపోలేం.. అందుకే దళితనేతను పాలనకు దగ్గరగా చేసిన చరిత్రను చూడడం లేదు. దళితులను సిఎం చేస్తానన్న కెసిఆర్ సైతం వారిని ఓటుబ్యాంక్ కోసం మభ్యపెట్టారు. తొలి దళిత ముఖ్యమంత్రి అంటూ ఊదరగొట్టి తెలంగాణ సమాజాన్ని మోసం చేసి, పదేళ్ల పాటు ఆయనే సిఎంగా కొనసాగారు. దళితబంధు పేరుతో అక్రమాలకు తెరతీసారు. రాజకీయ నాయకులు ఎలాగూ మంచి చేయరు. కనీసం ప్రజలుగా మనమంతా ఆ మహనీయుడికి నివాళి అర్పించేందుకు ఆయన చూపిన మార్గంలో నడిచే ప్రయత్నం చేయాలి.అంటరాని కులాలు ఆర్థికంగా బలపడనిదే,



రాజకీయాధికారం పొందనిదే వారి సమస్యకు సమగ్రమైన పరిష్కారం దొరకదని అంబేద్కర్ ఆనాడే ప్రకటించారు. వారికి రాజ్యాధికారం వస్తే తప్ప ఈ అంటరానితనం, చిన్నచూపు చూడడం వేరుగా చూడడం వంటి సమస్యలు సమిసిపోతాయని భావించాడు. భారత జాతీయ కాంగ్రెస్ నడిపే జాతీయోద్యమంలో అంటరానితన నిర్మూలన కోసం గాంధీ కృషి చేస్తూ ఉంటే ఆ కృషికి కాంగ్రెస్ సభ్యులనుండి పూర్తిస్థాయిలో మద్దతు లభించనేలేదు. గాంధీజి వర్ణ వ్యవస్థను భారత సమాజం ప్రత్యేక లక్షణమని, ఎవరి కుల వృత్తిని వారు అనుసరించడం వల్ల ఎటువంటి పోటీలేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉన్నదని సమర్థించాడు. ఆనాడే అంబేద్కర్‌ను ప్రధాని చేయాలన్న ఆలోచనకూడా గాంధీజీకి రాలేదు. ఇప్పటికైనా దళితులు ఐక్యత ప్రదర్శించాలి. అంబేడ్కర్ పేరుతో చేసే రాజకీయాలను దునుమాడాలి. ఎన్నికల్లో ఐక్యత చాటాలి. తమను రాజకీయంగా వాడుకుంటున్న నేతల నిజస్వారూపాలను గుర్తించాలి. అప్పుడే అంబేడ్కర్ మహాశయుడి ఆశయాలను సాధించగలం. కులరహిత సమాజం సాధించగలం.

# రాజ్యాంగ రచనతో బృత్తర కార్యక్రమం

- అంబేడ్కర్ పుస్తకాలు నేటికీ ప్రామాణికం
- ప్రధాని కాకుండా అడ్డుకున్నదెవరు?

**న్యూఢిల్లీ,ఏప్రిల్14:** రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా, మంత్రివర్గ సభ్యుడిగా అంబేద్కర్ చేసిన కృషి అనన్య సామాన్యమైనది. ఆయన రాజ్యంగ భారాన్నంతా ఒక్కడే తన భుజస్కంధాలపై మోసాడు. రాజ్యాంగ పరిషత్తు సభ్యుడుగా అంబేద్కర్ విశేషంగా శ్రమించి రాజ్యాంగం రచించటం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టం. నాటి కేంద్రమంత్రి టి.టి కృష్ణమాచారి ఒకమారు రాజ్యాంగ పరిషత్తులో మాట్లాడుతూ 'రాజ్యాంగ రచనా సంఘంలో నియమితులైన ఏడుగురిలో ఒకరు రాజీనామా చేశారు. మరొకరు మరణించారు. వేరొకరు అమెరికాలో వుండి పోయారు. ఇంకొకరు రాష్ట్ర రాజకీయాలలో నిమగ్నులయ్యారు. ఉన్న ఒక్కరిద్దరు ఢిల్లీకి దూరంగా ఉన్నారు. అందువల్ల భారత రాజ్యాంగ రచనా భారమంతా డా.అంబేద్కర్ మోయవలసి వచ్చింది. రాజ్యాంగ రచన అత్యంత ప్రామాణికంగా వుంటుందనటంలో ఏలాంటి సందేహం లేదన్నాడు. కేంద్ర మంత్రిమండలిలో న్యాయశాఖ మంత్రిగా వుండి 1951 అక్టోబరులో మంత్రి పదవికి రాజీనామా చేశాడు. ముఖ్యంగా సాంఘిక సంస్కరణలకు శ్రీకారం చుడుతూ అంబేద్కర్ పెక్కు గ్రంథాలు వ్రాశాడు. 'ది ప్రాబ్లం ఆఫ్ ది రూపీ', 'ప్రొవిన్షియల్ డీ సెంట్రలైజేషన్ ఆఫ్ ఇంపీరియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటీష్ ఇండియా', 'ది బుద్దా అండ్ కార్ల్ మార్క్స్', 'ది బుద్ధా అండ్ హిజ్ ధర్మ' ప్రధానమైనవి. ప్రసిద్ధ రచయిత బెవెర్లి నికొలస్ డాక్టర్ అంబేద్కర్ భారతదేశపు ఆరుగురు మేధావులలో ఒకరు అని ప్రశంసించాడు. మహామేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా, కీర్తిగాంచిన డాక్టర్ భీమారావ్ అంబేద్కర్ 1956 డిసెంబర్ 6 న కన్ను మూశాడు. భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, మహామేధావిగా విఖ్యాతుడిగా పేరొందారు. అంబేద్కర్ స్మృతికి నివాళులర్పిస్తూ, ఆ మహనీయునికి ' భారతరత్న ' అవార్డును భారత ప్రభుత్వం ప్రకటించింది. ఇక లోతుల్లోకి వెళితే.. అంబేద్కర్ ఎదుర్కొన్న వర్ణవివక్ష అంతాఇంతా కాదు. ఆయన జీవితమే అనుభవ పాఠంగా మారింది. స్వాతంత్ర్యానంతరం అంబేద్కర్‌ను ప్రధానిని చేసివుంటే దేశ పరిస్థితి మరోటా ఉండేది. గాంధీ సైతం ఈ విషయంలో అంబేద్కర్‌ను పక్కన పెట్టారనే చెప్పాలి. నెహ్రూ ప్రభావంతో ఆయన సుభాస్ చంద్రబోస్‌ను, స్వాతంత్ర్యానంతరం అంబేద్కర్‌ను పక్కన పెట్టారు. 1927లో అంబేద్కర్ 'బహిష్కృత భారతి' అనే మరాఠి పక్ష పత్రిక ప్రారంభించాడు. ఆ పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ అంబేద్కర్ ఇలా అన్నాడు. బాలగంగాధర్ తిలక్ గనుక అంటరానివాడుగ పుట్టివుంటే 'స్వరాజ్యం నా జన్మ హక్కు'అని ఉండేవాడు కాదంటాడు. అస్పృశ్యతా నివారణే నా ధ్యేయం, నా జన్మ హక్కు' అని ప్రకటించి ఉండేవాడని వ్రాశాడు. అంటే ఆనాడు అంబేద్కర్ కులతత్వవాదుల బాధను ఎంతగా అనుభవించాడో దీన్ని బట్టి తెలుసుకోవచ్చు. అయితే అంటరాని వారుగా చూడబడుతున్న కులాల వారు తమ ఆత్మగౌరవాన్ని త్యాగం చేస్తూ సమాజ బాగు కోసం తాము చేసే వృత్తులను చేస్తున్నారని అటువంటి వారిని ఇతర వర్ణాల వారందరూ గౌరవించాలని పేర్కొన్నారు. ఇలా కుల, అంటరానితన సమస్యకు గాంధీ సామాజిక, సాంస్కృతిక పరిష్కారం చూపగా అంబేద్కర్ ఈ విషయంలో గాంధీతో విభేదించాడు. ఎందుకంటే దాని పర్యవసానాలు ఎలా ఉన్నాయో ఈనాడు చూస్తున్నాం. దీనిని ఆనాడే అంబేద్కర్ మహాశయుడు ఊహించి ఉంటాడు. అందుకే ఆనాడే గాందీతో అంబేద్కర్ విభేదించాడు. నిజానికి ఆనాడే గాంధీ చిత్తశుద్ధితో ప్రయత్నం చేసివుంటే ఇవాళ సమాజం ఇంకెంతో ముందుకు..అంటే అంబేద్కర్ ఆశించిన విధంగా పోయి వుండేది. గాంధీజీతో అనేక విషయాలలో విభేదించినా తాను మతం మారదలచు కున్నప్పుడు మాత్రం దేశానికి చాలా తక్కువ ప్రమాదకరం అయిన దానినే ఎన్నుకుంటానని ప్రకటించాడు. బౌద్ధం భారతీయ సంస్కృతిలో భాగమని, ఈ దేశ చరిత్ర సంస్కృతులు, తన మార్పిడివల్ల దెబ్బతినకుండా చూచానన్నాడు. హిందువుగా పుట్టిన అంబేద్కర్ హిందువుగా మరణించలేదు. నిరంతర కృషితో సాగిన ఆయన జీవితం ఉద్యమాలకు ఊపిరిపోసింది. నిజానికి ఆయన అనుభవించిన కులవివక్ష కారణంగానే పట్టుదలతో సమాజంలో ముందుకు రాగలిగాడు. ఆయన అనుసరించిన లేదా ప్రవచించిన మార్గం సాకారం కావాలంటే దళితుల కు అధికారం దక్కాలి. వారు ధైర్యంగా పాలకులుగా నిలబడగలగాలి. అగ్రవర్ణాల పెత్తనంలో వారు మగ్గినంత కాలం ఈ దేశంలో కులవ్యవస్థ పోదు. కులరహిత సమాజం కోసం గట్టిగా పోరాడాలి. భారత సమాజంలో ఇంకా కులవ్యవస్థను ప్రోత్సహించే చర్యలకు మంగళం పాడాలి.



# రామానుజుల దళిత జనోద్ధరణ





- ఆళ్వారుల్లో వారికే పెద్దపీట

**హైదరాబాద్,ఏప్రిల్14:** ఇటీవల హైదరాబాద్ ముచ్చింతల్‌లో సమతామూర్తి రామానుజల విగ్రహావిష్కరణతో ఆయన గొప్పతనమేంటో ప్రపంచానికి తెలిసే అవకాశం వచ్చింది. నిజానికి తమిళనాట అప్పట్లో కులాచారాలు బలంగా ఉండేవి. ఆ కాలంలోనే దళితజనోద్ధరణకు రామానుజులు విశేషంగా కృషి చేశారు. చాపకూడు సహా దళితులను ఆళ్వారులుగా స్వీకరించి వారికి మంత్రోపదేశం ఇచ్చారు. అలా చేరిన వారిలో అగ్రగణ్యులు దళితులే. ఇలా రామానుజా చార్యుల వారు ఆనాడే సంఘసంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఎప్పుడూ విభిన్నంగా ఆలోచించే ఆయన ఓ రకంగా సంస్కరణ వాది. ఆనాడే అస్పృశ్యతను వ్యతిరేకించారు. ఆయన నిర్మించిన ఆచార్య పరంపరలో దళితులుకూడా ఉన్నారు. చాపకూడు అంటే సహపంక్తి భోజనాన్ని ఆనాడే ఏర్పాటు చేసి ఆచరించి చూపారు. నేర్చుకోవాలన్న తపన ఉన్నవారు ఎవరైనా కులాలకు అతీతంగా ఆహ్వానించారు. అలా వచ్చిన వారు ఎందరో ఆయన శిష్యగణంగా ఉండిపోయారు. ఆకాలంలో ఆడవారికి, బ్రాహ్మణేతరులకి ఉపదేశం అనేదే లేదు. విలువైన మంత్రాలను ఇతరకుల ఉపదేశించకుండా ఉంటే, విలువైనవి మన వద్ద ఉండి కూడా నష్టం ఎందుకు పొందాలి అని రామానుజాచార్యుల వారు ఆనాడే ఆలోచన చేశారు. రుచి ఉన్న వారికి, మేము కూడా బాగుపడతాం, నాకూ తెల్సుకోవాలని ఉంది అనే వారందరికీ అందించాలి అని ఆచార్య పరంపర ఏర్పాటు చేసారు. అలా ఆయన సంస్కరణలకు శ్రీకరాం చుట్టారు. తనవరకు తీసుకుంటే సుమారు 40 సంవత్సరాలు దాటి, సన్యాసాశ్రమాన్ని స్వీకరించిన జ్ఞాని అయి ఉన్నప్పటికీ చరమ శ్లోకలో ఉన్న గంభీరమైన తాత్పర్యాన్ని తెలుసుకోవడానికి 300 మైళ్ల దూరంలో ఉన్న ఆచార్యుడి వద్దకి నడిచి 18 సార్లు వెళ్తే కానీ అవకాశం లభించలేదు. నాలాంటికే అంత కష్టంగా లభిస్తే సామాన్యులకు మంత్ర ఉపదేశం జరిగే ప్రశ్నే రాదు. అందుకే రామానుజాచార్యుల వారు ఇంత కష్టంగా ఉన్నా మనకే లభించకపోతే మనకు జరిగే నష్టం ఏంతో కదా అని ఆలోచన చేశారు. అట్లా అష్టాక్షరీ, ద్వయ మంత్రం, చరమ శ్లోకాన్ని ఒకేసారి ఉపదేశంగా అందేట్టు చేసారు. రామానుజులకు ముందు ఈ మూడు మంత్రాలు ఒకే సారి ఉపదేశం చేసేవారే కాదు. మంత్రం, మంత్రార్థం కూడా ఒకేసారి లభించేది కాదు. మరిలా అందరికీ చెబితే దాని విలువ పోదా అంటే, మనిషికి ఒకసారి అంటూ సంస్కారం ఏర్పడితే, లోన నిలిచి పోతుంది, క్రమేపి మనపై ప్రభావం చూపుతుంది. మానవ దేహం అనేది సులభంగా లభించలేదు. ఎన్నో జన్మల క్లేషాల తర్వాత వచ్చింది. ఈ మానవ శరీరం అనేది మెరుపు తీగ పాటి అంత కూడా లేదు అని చెబుతారు అళ్వార్లు. అందుకే సంస్కారం అంటూ ఎర్పడితే మానవ జన్మ కంటే క్రిందకి దిగజార కుండా ఉంటుంది.

# బుమ్రానే వణికించాడు భయ్యా.. కరుణ్ నాయర్ దెబ్బకు ముంబై దిమ్మదిరిగిపోయింది



ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఆదివారం ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో ఢిల్లీ బ్యాటర్ కరుణ్ నాయర్ అద్భుతంగా ఐపీఎల్ లోకి రీఎంట్రీ ఇచ్చాడు. అతను కేవలం 22 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. మరీ ముఖ్యంగా ప్రపంచంలోని టాప్ బౌలర్ గా కొనసాగుతున్న స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్ ను టార్గెట్ చేసి సిక్సర్ల మోత మోగించాడు. బుమ్రాతో పాటు ముంబై ఇండియన్స్ ఇతర బౌలర్లను చెగుడు ఆడుకున్నాడు. పవర్ ప్లే చివరి ఓవర్ లో జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్ పై అటాక్ చేస్తూ సిక్సర్లు, ఫోర్లు బాదాడు. అతని అద్భుతమైన ఆటను చూసి ప్రేక్షకులతో పాటు ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్యా కూడా చప్పట్లుకొట్టారు. 206 పరుగుల బిగ్ టార్గెట్ తో బరిలోకి దిగిన డీసీ తొలి బంతికే వికెట్ కోల్పోయింది. కానీ 2022 తర్వాత తొలి ఐపీఎల్ మ్యాచ్ ఆడుతున్న కరుణ్ నాయర్ అభిషేక్ పోరెల్ తో కలిసి దుమ్మురేపే ఇన్నింగ్స్ ను ఆడారు. ఈ జోడీ ఐదు ఓవర్లలోనే యాభై పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. అభిషేక్ నాయర్ 40 బంతుల్లో 12 ఫోర్లు, 5 సిక్సర్లతో 89 పరుగుల ఇన్నింగ్స్ ను ఆడాడు. ఈ సమయంలో అతను 222 స్ట్రైక్ రేటుతో బ్యాటింగ్ చేశాడు. పవర్ ప్లే లోనే హాఫ్ సెంచరీ కొట్టాడు. డీసీ తరపున పవర్ ప్లే లో హాఫ్ సెంచరీ కొట్టిన ప్లేయర్ల వివరాలు గమనిస్తే.. జేక్ ఫ్రేజర్ మెక్ గుర్క్ 2024లో ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో 24 బంతుల్లోనే 78 పరుగుల ఇన్నింగ్స్ ను ఆడాడు. అలాగే, అదే ఏడాది రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచ్ లో కేవలం 20 బంతుల్లో 50 పరుగుల ఇన్నింగ్స్ ను ఆడాడు. ఈ మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ పై కరుణ్ నాయర్ 22 బంతుల్లోనే తన హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఆరో ఓవర్ లో బుమ్రా తన రెండో ఓవర్ బౌలింగ్ చేయడానికి వచ్చాడు. ఆ సమయంలో కరుణ్ నాయర్ 32 పరుగులతో క్రీజులో ఉన్నాడు. బుమ్రా వేసిన తొలి బంతిని సిక్సర్ కొట్టాడు. ఆ తర్వాత బౌండరీతో ఆ తర్వాత మరో సిక్స్ కొట్టాడు. చివరి బంతికి మరో రెండు పరుగులు కొట్టి కేవలం 22 బంతుల్లోనే కరుణ్ నాయర్ ఐపీఎల్ హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. బుమ్రా ఓవర్ లో ఏకంగా 18 పరుగులు రాబట్టాడు. ఫ్రేజర్-మెక్ గుర్క్ తర్వాత పవర్ ప్లేలో హాఫ్ సెంచరీ సాధించిన రెండో డీసీ బ్యాట్స్ మన్ గా నిలిచాడు. బుమ్రా ఓవర్ చివరి బంతికి కరుణ్ నాయర్ 2 పరుగులు తీస్తున్న సమయంలో అతన్ని తాకాడు. అప్పుడు ఇద్దరు వాగ్వాదానికి దిగారు. కరుణ్ క్షమాపణలు చెప్పినా బుమ్రా అసంతృప్తి వ్యక్తిం చేశాడు. ఇది వైరల్ గా మారింది. చివరికి 12వ ఓవర్లో 89 పరుగుల వద్ద కరుణ్ నాయర్ ను మిచెల్ సాంట్నర్ ఔట్ చేశాడు. 40 బంతుల్లో 5 సిక్సర్లు, 12 ఫోర్లతో తన ఇన్నింగ్స్ ను కొనసాగించాడు. పోరెల్ (25 బంతుల్లో 33)తో కలిసి తొలి వికెట్ కు 119 పరుగుల భాగస్వామ్యం ఏర్పడేలా చేశాడు. అంతకుముందు తిలక్ వర్మ 33 బంతుల్లో 59 పరుగులు చేసి పరుగులు చేసింది.

# హ్యాట్రిక్ రనౌట్.. ఢిల్లీని దెబ్బకొట్టిన కర్ణ్ శర్మ.. క్యాపిటల్స్ అడ్డాలో ముంబై ఇండియన్స్ గెలుపు



ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్ మళ్లీ విన్నింగ్ ట్రాక్ లోకి వచ్చింది. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడిన తర్వాత ముంబైకి లక్ కలిసివచ్చింది. దాదాపు ఓడిపోయేలా కనిపించిన ఈ మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ సొంత మైదానంలో ముంబై విజయం సాధించింది. ఢిల్లీ బ్యాట్స్‌మెన్ అనవసరంగా రన్ కోసం పరుగెత్తి హ్యాట్రిక్ రనౌట్‌లతో మ్యాచ్‌ను కోల్పోయారు. ముంబై జట్టు ఢిల్లీని ఒక ఓవర్ ముందుగానే ఆలౌట్ చేసి 12 పరుగుల తేడాతో మ్యాచ్ గెలిచింది. దీంతో ఐపీఎల్ 2025లో అక్షర్ పటేల్ కెప్టెన్సీలోని ఢిల్లీ క్యాపిటల్స్ తొలి ఓటమిని చవిచూసింది. ఇప్పటివరకు ఈ సీజన్ లో ఢిల్లీ జట్టు విజయాల ఊపు మీద ఉంది. ఈ మ్యాచ్‌లో కూడా ఢిల్లీ జట్టు విజయానికి దగ్గరగా వచ్చింది కానీ, 19వ ఓవర్ లో హ్యాట్రిక్ రనౌట్లతో మ్యాచ్ ను కోల్పోయింది. ఆరంభంలో అదరిపోయేలా దంచికొట్టిన ఢిల్లీ క్యాపిటల్స్ చివరి 64 పరుగుల సమయంలో 9 వికెట్లు కోల్పోయింది. ఈ మ్యాచ్ లో ఢిల్లీ జట్టు తమ సొంత మైదానంలో టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. ముంబై టాప్ ఆర్డర్ అద్భుతంగా బ్యాటింగ్ చేసింది. ర్యాన్ రికెల్టన్ 41, సూర్యకుమార్ యాదవ్ 40, తిలక్ వర్మ 59 పరుగులు చేయగా, నమన్ ధీర్ కూడా 38 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. వీరి మంచి ఇన్నింగ్స్‌లతో ముంబై టీమ్ 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది. 206 పరుగుల బిగ్ టార్గెట్ తో సెకండ్ బ్యాటింగ్ మొదలుపెట్టిన ఢిల్లీ క్యాపిటల్స్ కు ఫస్ట్ బాల్ కే బిగ్ షాక్ తగిలింది. ఓపెనర్ మెగ్ తొలి బంతికి బౌల్డ్ అయ్యాడు. కానీ, రెండవ వికెట్ 119 పరుగుల అద్భుతమైన భాగస్వామ్యం లభించింది. చాలా కాలం తర్వాత ఐపీఎల్ ఆడుతున్న కరుణ్ నాయర్ ధనాధన్ ఇన్నింగ్స్ తో ముంబై బౌలింగ్ ను దంచికొట్టాడు. 40 బంతుల్లో 89 పరుగుల సూపర్ ఇన్నింగ్స్ ఆడాడు. అయితే, ఎప్పుడైతే అతను అవుట్ అయ్యాడో.. ఆ తర్వాత ఢిల్లి వికెట్లు కోల్పోతూనే ఉంది. 9 బంతుల్లో 15 పరుగులు అవసరమైనప్పుడు, హ్యాట్రిక్ రనౌట్లతో ఆలౌట్ అయి మ్యాచ్ ను కోల్పోయింది. 18వ ఓవర్ నాలుగో బంతికి అశుతోష్ శర్మ ఔటయ్యాడు, ఆ తర్వాత కుల్దీప్, మోహిత్ శర్మ కూడా రనౌట్ అయ్యారు. ఢిల్లీ క్యాపిటల్స్ 19 ఓవర్లలో 193 పరుగులు చేసి అన్ని వికెట్లు కోల్పోయింది. దీంతో ముంబై జట్టు 12 పరుగుల తేడాతో విజయం సాధించింది.
కీలక సమయంలో 3 వికెట్లు తీసుకుని కర్ణ్ శర్మ ముంబై ఇండియన్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. మిచెల్ సాంట్నర్ 2 వికెట్లు పడగొట్టాడు. ఈ గెలుపుతో ముంబై ఇండియన్స్ ఐపీఎల్ 2025 పాయింట్ల పట్టికలో 7వ స్థానంలోకి చేరింది. ఢిల్లీ క్యాపిటల్స్ రెండో స్థానంలో ఉంది.

# రారా చూసుకుందాం ఢిల్లీ ఆటగాడిపై దూసుకెళ్లిన బుమ్రా



ఆదివారం ఢిల్లీ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. ముంబై ఇండియన్స్ 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది. తిలక్ వర్మ అత్యధికంగా 59 పరుగులు (33 బంతుల్లో, 6 ఫోర్లు, 3 సిక్సర్లు) చేశాడు. రయాన్ (41), సూర్యకుమార్ యాదవ్ (40) ,నామన్ ధీర్ (38లి) విలువైన పరుగులు చేశారు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో కుల్దీప్ యాదవ్ , విప్రాజ్ నిగమ్ చెరో 2 వికెట్లు తీశారు. ఢిల్లీ క్యాపిటల్స్ 19 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 193 పరుగులు చేసింది. కరుణ్ నాయర్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అతను కేవలం 40 బంతుల్లో 89 పరుగులు (12 ఫోర్లు, 5 సిక్సర్లు) చేశాడు. అభిషేక్ పోరెల్ (33) , కెఎల్ రాహుల్ (15) కొంత సహకారం అందించారు. ముంబై ఇండియన్స్ బౌలర్లలో కర్ణ్ శర్మ 3 వికెట్లు, మిచెల్ సాంట్నర్ 2 వికెట్లు తీశారు. ఢిల్లీ క్యాపిటల్స్ ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ చేతిలో 12 పరుగుల తేడాతో ఓడిపోయింది. అయితే ఈ మ్యాచ్‌లో అనూహ్య సంఘటన చోటు చేసుకుంది. బుమ్రా , కరుణ్ నాయర్‌ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కరుణ్ నాయర్ పరుగులు తీస్తున్న క్రమంలో, నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న బుమ్రాను ఢీకొట్టాడు. ఇది ప్రమాదవశాత్తు జరిగినట్లుంది, కానీ బుమ్రా దీనిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఢీకొన్న తర్వాత, బుమ్రా కరుణ్ నాయర్‌తో వాగ్వాదానికి దిగాడు. కరుణ్ నాయర్ క్షమాపణ చెప్పడానికి ప్రయత్నించినప్పటికీ, బుమ్రా శాంతించలేదు. పరిస్థితిని చక్కదిద్దడానికి ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా జోక్యం చేసుకున్నాడు. కరుణ్ నాయర్‌తో మాట్లాడి వివాదానికి ముగింపు పలికాడు. ఈ సంఘటన జరుగుతున్నప్పుడు, ముంబై ఇండియన్స్ ఆటగాడు రోహిత్ శర్మ వెనుక నుండి నవ్వుతూ, వ్యంగ్యంగా తల ఊపుతూ కనిపించాడు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. బుమ్రా ఆగ్రహానికి ప్రధాన కారణం కరుణ్ నాయర్ తన బౌలింగ్‌లో భారీగా పరుగులు చేయడమేనని కొందరు భావిస్తున్నారు. నాయర్ ఒక ఓవర్‌లో బుమ్రా బౌలింగ్‌లో రెండు సిక్సర్లు , ఒక ఫోర్‌తో సహా 18 పరుగులు రాబట్టాడు. దాన్ని తట్టుకోలేని బుమ్రా ఇలా తన ఆవేశాన్ని వెళ్లకక్కాడని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. కరుణ్ నాయర్ చాలా కాలం తర్వాత ఆడుతున్నాడు మరియు ఈ మ్యాచ్‌లో అద్భుతమైన బ్యాటింగ్ చేశాడు. అతను కేవలం 40 బంతుల్లో 89 పరుగులు చేశాడు. అతను అవుట్ కావడంతో ఢిల్లీ ఓటమి పాలైంది.

## చెన్నై లఖ్‌నవూ.. ఇరు జట్లలో కీలక ఆటగాళ్లపై ఓ లుక్కేయండి



తాజా ఐపీఎల్‌తొలి స్టేజ్ ముగింపు (ఏడు మ్యాచ్‌లు) దశకు చేరుకుంటున్న దశలో చెన్నై పరాజయాలతో సతమవుతుంటే, లఖ్‌నవూ ఆత్మవిశ్వాస్వంతో దూసుకెళ్తోంది. ఇప్పటివరకు ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో ఐదింట్లో ఓటమి పాలైన చెన్నై పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో ఉంది. మరోవైపు ఇప్పటివరకు జరిగిన ఆరు మ్యాచ్‌ల్లో నాలుగింట్లో గెలిచి పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉంది. ఈ మ్యాచ్‌లో లఖ్‌నవూ గెలిస్తే పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. ఈ మ్యాచ్‌లో ధోనీ సేన గెలిస్తే ప్లే ఆఫ్స్ అవకాశాలు సజీవంగా ఉంటాయి. లఖ్‌నవూలోని ఏకనా స్టేడియంలో ఈ రోజు (ఏప్రిల్ 14) లఖ్‌నవూ, చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్ జరగబోతోంది. టోర్నీ ప్రారంభానికి ముందు అటు బ్యాటింగ్, ఇటు స్పిన్, మరోవైపు పేస్ అటాక్ పరంగా చూస్తే చెన్నై జట్టు సమతూకంగా కనిపించింది. అంచనాలకు తగినట్టుగానే తమ తొలి మ్యాచ్‌లో ముంబైని చిత్తు చేసింది. అయితే ఆ తర్వాత పరిస్థితి మారింది. వరుసగా ఐదు మ్యాచ్‌లు ఓడిపోయింది. ఓపెనర్లు రచిన్, కాన్వే విఫలమవుతున్నారు. కొద్దో గొప్పో రాణించిన రుతురాజ్ గాయం కారణంగా వైదొలగడం చెన్నై మిడిలార్డర్‌ను దెబ్బతీసింది. విజయ్ శంకర్, దీపక్ హుడా,
జడేజా పరుగులు చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. ఇక, చివర్లో బ్యాటింగ్‌కు వస్తున్న ధోనీ కేవలం ఫ్యాన్స్‌ను ఉత్సాహ పరిచేందుకే ఆడుతున్నాడు. అటు బౌలింగ్‌లో కూడా చెన్నై జట్టు పరిస్థితి ఏమంత ఆశాజనకంగా లేదు. మరోవైపు లఖ్‌నవూ జట్టుకు ఓపెనర్లు మార్‌క్రమ్, మిచెల్ మార్ష్‌తో పాటు నికోలస్ పూ రన్ కొండంత అండగా నిలుస్తున్నారు. ఈ ముగ్గురిలో ఎవరో ఒకరు రాణించి భారీ స్కోరు అం దిస్తున్నారు. చివర్లో డేవిడ్ మిల్లర్ చెలరేగుతున్నాడు. పంత్ ఫామ్ మాత్రమే ఆ జట్టుకు ఆం దోళ న కలిగిస్తోంది. బౌలింగ్‌లో శార్దూల్ ఠాకూర్, ఆవేశ్ ఖాన్, దిగ్వేష్ రాఠి, రవి బిష్ణోయ్ అదరగొడుతున్నారు.

## ఓయోలో ఇంత మోసం జరుగుతోందా తప్పుడు దారిలో డబ్బులు సంపాదిస్తున్న యాజమాన్యం

ఓయో.. ఈ పేరును ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పనిలేదు. హోటల్ రూమ్ బుకింగ్ ప్రక్రియను సులభతరం చేసిన ఈ సంస్థకు ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది. ఇదిలా ఉంటే తరచూ వార్తల్లో నిలిచే ఓయో ఈసారి రూ. 22 కోట్ల మోసం వ్యవ హారంతో వార్తల్లోకి ఎక్కింది. నకిలీ బుకింగ్‌ల పేరుతో ఓయో డబ్బులు సంపాదిస్తున్న ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే ఓయో యజమాని రితేష్ అగర్వాల్ పై రూ.22 కోట్ల మోసం కేసు నమోదైంది. రాజస్థాన్‌లోని జైపూర్‌లోని కొంతమంది హోటల్ యజమానులు ఓయో మోసం చేశారని ఆరోపించారు. ఓయో తమ హోటళ్లలో నకిలీ బుకింగ్‌లు చేయడం ద్వారా డబ్బు సంపాదించిందని ఆరోపణలు వచ్చాయి. ఓయో తప్పుడు విధానంలో హోటళ్లను బుక్ చేసుకోవడం ద్వారా తన ఆదాయాన్ని పెంచుకుంది, దీని కారణంగా హోటళ్లు తీవ్రంగా నష్టపోయాయని వార్తలు వచ్చాయి. ఈ విషయంపై హోటల్ ఫెడరేషన్ ఆఫ్ రాజస్థాన్ అధ్యక్షుడు హుస్సేన్ ఖాన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇది హోటల్ యజమానులకు పెద్ద సమస్యగా మారిందన్నారు. ఓయో వ్యవస్థాపకుడు రితేష్ అగర్వాల్ పై ఒక హోటల్ నిర్వాహకుడు రూ.22 కోట్ల మోసం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఎఫ్ఐఆర్ కూడా నమోదైంది. జోధ్‌పూర్‌లోని 10 కి పైగా హోటళ్ల యజమానులకు రాష్ట్ర జీఎస్టీ, కేంద్ర జీఎస్టీ నుంచి నోటీసులు అందాయి. ఓయో ద్వారా హోటళ్లను మొదట ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుని, కొంత సమయం తర్వాత రద్దు చేస్తున్నారని హోటల్ యజమానులు ఆరోపించారు. దీనికి జీఎస్టీ వసూలు చేస్తారు, దీనిని హోటల్ యజమానులు చెల్లించాల్సి ఉంటుంది. ఇలా అడ్డదారిలో ఓయో డబ్బులు సంపాదిస్తోందని ఆరోపణలు వచ్చాయి. ప్రస్తుతం ఇందుకు సంబంధించి విచారణ జరుగుతోంది.




## ఫ్యాన్లు, ఏసీలు వాడితే.. ఎన్ని యూనిట్లు ఖర్చవుతుంది ఎంత బిల్లు వస్తుంది



ఫ్యాన్, ఏసీ లేదా ఇతర ఇతర ఎలక్ట్రానిక్ వస్తువు ఏదైనా మీరు వాడే పవర్ రేటింగ్ వాట్స్ మీదే ఆధారపడి ఉంటుంది. దానికి అనుగుణంగానే కరెంటు ఖర్చు మారుతుంది. ఉదాహరణకు, మీరు వాడే ఫ్యాన్ పవర్ రేటింగ్ 7మధ్యలో ఉందనుకుందాం. దానికి అనుగుణంగానే బిల్లులు ఉంటాయి. ఈ రోజుల్లో అందరూ హైస్పీడ్ ఫ్యాన్స్ కొంటున్నారు. వాటి వాట్స్ 100 వరకు ఉంటాయి. ఫ్యాన్ పవర్ రేటింగ్ యితే, 100 ఫ్యాన్ గంటకు కరెంటు ఖర్చు చేస్తుంది. అంటే, ఒక కిలోవాట్-గంట 1000 వాట్స్ కి సమానం. ఇప్పుడు ఫ్యాన్ 10 గంటలు నడిస్తే ఒక యూనిట్ కరెంటు ఖర్చవుతుంది. గంటకు 100 ఫ్యాన్ = 0.1 యూనిట్లు, ఇలా 24 గంటలకు = 0.1 లి 24 = 2.4 యూనిట్లు ఖర్చవుతుంది. ఈ లెక్కన ఒక ఫ్యాన్ తో నెలకు 72 యూనిట్ల వరకు కరెంటు ఖర్చవ్వచ్చు. ఇంట్లో ఏసీ విషయానికి వస్తే, పవర్ రేటింగ్ వరకు ఉంటుంది. ఏసీ సాధారణంగా వద్ద స్టార్ట్ అవుతుంది. సాధారణంగా వాడే ఏసీలు కరెంటు వాడుకుంటాయి సందర్భాల్లో ఏసీ మోడల్, సామర్థ్యంపై ఆధారపడి వాడకం మారుతుంది. ఏసీ కరెంటు వాడకం: ఏసీ గంటకు 1.5 యూనిట్లు ఖర్చు చేస్తుంది. ఇలా 24 గంటలకు = 1.5 లి 24 = 36 యూనిట్ల వరకు ఖర్చవుతుంది. ఇంతసేపు యూనిట్ల లెక్క తెలుసుకున్నారు, ఇప్పుడు ఈ యూనిట్లకు కరెంటు బిల్లు ఎంత వస్తుందో తెలుసుకుందాం. యూనిట్ ధర ప్రాంతాన్ని బట్టి మారుతుంది. పట్టణాల్లో ఒకలా, గ్రామాల్లో ఒకలా యూనిట్ ధర ఉంటుంది. ఉదాహరణకు, ఒక యూనిట్ ధర రూ.5 అయితే, ఫ్యాన్ ఒక రోజు అంటే 24 గంటలు నడిస్తే 2.4 యూనిట్లు, దీని ఖర్చు రూ.12. ఏసీ ఒక రోజుకు 36 యూనిట్లు నడిస్తే రూ.180 వరకు ఖర్చవుతుంది. ఈ లెక్కన ఏసీ, ఫ్యాన్ హైస్పీడ్‌లో వాడితే రోజుకు రూ.192 వరకు ఖర్చవ్వచ్చు. ఇప్పుడు మీకు ఒక అవగాహన వచ్చి ఉంటుంది. దీనికనుగుణంగా ఎలా పొదుపుగా వాడుకోవాలో మీ చేతుల్లోనే ఉంటుంది.

## ఇన్వెస్ట్ చేస్తున్నారా, లోన్ తీసుకుంటున్నారా.. కొత్త వడ్డీ రేట్లు చూశారా



ఇటీవల భారత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించిన తర్వాత, దేశంలోని కీలక బ్యాంకులు తమ వడ్డీ రేట్లను పునఃసమీక్షించాయి. దీంతోపాటు బ్యాంకింగ్ రంగంలో మరిన్ని మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో ప్రధాన బ్యాంకులైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటివి ఇప్పటికే తమ డిపాజిట్, లోన్ సంబంధిత వడ్డీ రేట్లను సవరించాయి. ఈ పరిణామాలు మీ పొదుపులు, పెట్టుబడులు లేదా లోన్లపై ఎలా ప్రభావం చూపిస్తాయి అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ బ్యాంక్ అయిన బ్యాంక్ తన సేవింగ్ ఖాతా వడ్డీ రేటును తగ్గించింది. ఈ క్రమంలో రూ. 50 లక్షల లోపు నిల్వలకు: వడ్డీ రేటు 3% నుంచి 2.75%కి తగ్గింది. రూ. 50 లక్షలకంటే ఎక్కువ నిల్వలకు: వడ్డీ రేటు 3.5% నుంచి 3.25%గా ఉంది. ఇది కస్టమర్లకు చాలా ముఖ్యమైన మార్పు. ఎందుకంటే గత 14 సంవత్సరాలలో సేవింగ్ ఖాతా వడ్డీ మార్పు జరగలేదు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

www.news9-india.com
news9.india News9India_ news9telugudaily



# హిట్ యూనివర్స్‌లో హిట్ ద థర్డ్ కేస్

హిట్' యూనివర్స్‌లో భాగంగా రూపొందుతోన్న సరికొత్త చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్' నాని కథానాయకుడిగా శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈసినిమా సిద్ధమవుతోంది. శ్రీనిధి శెట్టి కథానాయిక. ఇందులో నాని పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో అర్జున్ సర్కార్‌గా కనిపించనున్నారు. తాజాగా ఈసినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. వరుస హత్యలు.. అర్జున్ వాటిని ఎలా ఛేదించాడు అనే కోణంలో ఈ సినిమా సాగనుందనేది ప్రచార చిత్రాలు చూస్తే తెలుస్తోంది. అర్జున్ సర్కార్‌గా నాని సంభాషణలు, నటన విశేషంగా ఆకట్టుకునేలా ఉన్నాయి. 'హిట్ 1, 2'తో పోలిస్తే ఇది చాలా వైల్డ్‌గా ఉన్నట్లు అర్థమవుతోంది. వేసవి కానుకగా మే 1న ఇది విడుదల కానుంది. ఇక ట్రైలర్ విడుదల కార్యక్రమం వైజాగ్‌లో వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో నాని పాల్గొని అభిమానులతో ముచ్చటించారు. సినిమా విశేషాలు పంచుకున్నారు. ఈ సినిమా తప్పకుండా విజయాన్ని అందుకుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. వైజాగ్‌తో తనకు ఉన్న అనుబంధం గురించి మాట్లాడారు. ఈ ప్రాంతవాసులు తనని అల్లుడిగా చూస్తుంటారని చెప్పారు. అభిమానులను ఉద్దేశించి మీ ఎనర్జీ చూస్తుంటే సాయంత్రం వరకూ ఇక్కడే ఉండాలని ఉంది. 15 ఏళ్ల క్రితం నా పెళ్లికి ముందు ఒక అమ్మాయిని కలవడానికి వైజాగ్ వచ్చేవాడిని. ఆ తర్వాత ఆమెనే పెళ్లి చేసుకున్నా. గత 15 ఏళ్ల నుంచి మిమ్మల్ని కలవడానికి వస్తున్నా. అప్పుడు వచ్చిందీ ప్రేమ కోసమే.. ఇప్పుడు వస్తోందీ ప్రేమ కోసమే. ఇక్కడి వారితో అంతటి అనుబంధం ఏర్పడింది. వేరే ఊర్లకు వెళ్తే అక్కడివారు నన్ను ఒక అన్న లేదా తమ్ముడిలా చూస్తారు. కానీ వైజాగ్ వాళ్లు మాత్రం నన్ను అల్లుడిలాగే చూస్తారు. అది నాకెంతో ప్రత్యేకంగా అనిపిస్తుంది. మేమంతా ఒక అద్భుతమైన చిత్రాన్ని అందించనున్నాం. ఇది కొత్త జానర్ సినిమా. మే 1వ తేదీన మనం గెలుస్తాం. నాని యాక్షన్ సినిమాలు చేయాలని కోరుకునే వారంతా ఒకటో తేదీ థియేటర్లకు వచ్చేయండి. నాని లవ్ స్టోరీలు, ఫీల్‌గుడ్, ఫన్ చిత్రాలు చేయాలనుకునేవారు ఆరోజు కాస్త జాగ్రత్తగా ఉండండి. నాని అన్నిరకాల చిత్రాల్లో యాక్ట్ చేయాలనుకునే వారు మా చిత్రాన్ని ఎంజాయ్ చేయండని సరదాగా అన్నారు.

# ఇప్పట్లో పెళ్లి ప్రస్తావన లేదు: తమన్నా



మిల్కీ బ్యూటీ తమన్నా గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ అమ్మడు ఒకప్పుడు టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఇటీవల పెద్దగా అవకాశాలు దక్కించుకోలేకపోతున్న ఈ భామ ఐటమ్ సాంగ్స్ చేస్తూ అదరగొడుతుంది. అయితే తమన్నా కొద్ది రోజులుగా విజయ్ వర్మతో రిలేషన్‌లో ఉంది. కాని ఇటీవల అతనికి బ్రేకప్ చెప్పినట్టు- సమాచారం. విజయ్ వర్మతో డేటింగ్ వరకు ఓకే, పెళ్ళికి సిద్ధంగా లేనని చెప్పడంతో అతనితో తమన్నా బ్రేకప్ చేసుకుందని వార్తలు వినిపించాయి. అయితే తమన్నా ఇప్పుడు ఓదెల2 చిత్ర ప్రమోషన్స్‌తో బిజీగా ఉంది. ఇందులో శివశక్తి రోల్‌లో డిఫరెంట్ పాత్రలో కనిపించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన పెళ్లిపై అడిగిన ప్రశ్నకు ఆమె స్పందించారు. మీరు పెళ్లెప్పుడు చేసుకోబోతున్నారని ఇంటర్వ్యూలో అడగ్గా.. ప్రస్తుతానికి ఆ ఆలోచన లేదని చెప్పుకొచ్చింది. తమన్నా సమాధానం విని అందరు ఆశ్చర్యపోతున్నారు. ఇక తమన్నా కొంతకాలంగా బాలీవుడ్ నటు-డు విజయ్ వర్మతో ప్రేమలో మునిగి తేలింది.. వీరిద్దరికీ బ్రేకప్ అయ్యిందంటూ వార్తలు హల్చల్ చేశాయి. దీనిపై ఇద్దరూ ఇప్పటివరకూ స్పందించలేదు. ఇటీవల వేర్వేరుగా ఈ ఇద్దరు ఫంక్షన్స్ కి , పార్టీలకి హాజరవుతున్నారు. దీంతో వారిద్దరు విడిపోయారని భావిస్తున్నారు. ఇటీవల సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు సైతం ఇద్దరికీ బ్రేకప్ అయ్యిందనే వార్తలకు బలం చేకూరుస్తున్నాయి. ఆఫర్లు లేకపోవడంతోనే చిన్న సినిమాల్లో నటిస్తున్నారా? అనే ప్రశ్నకు తమన్నా బదులిస్తూ.. తన దృష్టిలో చిన్న సినిమా, పెద్ద సినిమా అని ఉండదని.. కంటెంట్ బాగుంటే పెద్ద సినిమా అవుతుందని.. లేకుంటే చిన్న సినిమా అవుతుందని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకూ సినిమాల్లో అమ్మాయిల్ని డాక్టర్‌గా, పోలీస్ ఆఫీసర్‌గా డిఫరెంట్ రోల్స్‌లో చూశాం. కానీ శివశక్తి రోల్‌ను ఎవరూ స్క్రీన్‌పై చూపించలేదు. ఇది ఓ పెద్ద బాధ్యత. శివశక్తులు ఎలా ఉంటారో ప్రజలకు తెలియాలి. ఈ సినిమా చూస్తే అసలు ఎందుకు తీశామో వారికి అర్థమవుతుందని చెప్పారు.

# తల్లీ కుమారులుగా విజయశాంతి, కళ్యాణ్ రామ్

విజయశాంతి, నందమూరి కల్యాణ్‌రామ్ తల్లీ కుమారులుగా నటించిన సినిమా 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో ఇది రానుంది. ఏప్రిల్ 18న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో దర్శకుడు మీడియాతో ముచ్చటించారు. విజయశాంతితో ఫైట్స్ చేయించడానికి ఎలా ఒప్పించారని అడగ్గా.. కథ వినగానే 'నేను రెడీ' అని చెప్పారు. తన పాత్రలో కొన్ని మార్పులు చెప్పారు. ఒక సన్నివేశంలో ఆమె బురదలో 2 గంటలు ఉండాలి. ఆ సీన్ తర్వాత ఆమెకు జ్వరం వచ్చింది. అయినా తర్వాత సన్నివేశంలో అలానే నటించారు. అమ్మ కోసం మనం ఎన్ని త్యాగాలు చేయొచ్చు అనేది చూపించాం. క్లైమాక్స్‌లో కన్నీళ్లు ఆగవు అంటే కథ విషాదాంతం అవుతుందని కాదు.. ఎమోషన్స్ అలా ఉంటాయి. మొదట మాస్ సినిమా చేయాలని అనుకున్నా. హీరో పాత్ర రాసుకున్న తర్వాత తల్లి పాత్ర రాశా. అమ్మ పుట్టినరోజు ఎంత ముఖ్యం అనే పాయింట్ తీసుకొని కథ రాసుకున్నాం. ఆ క్యారెక్టర్ పవర్‌ఫుల్‌గా ఉండాలని విజయశాంతిని తీసుకున్నాం. ఆవిడ కూడా సలహాలు ఇచ్చారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఎన్టీఆర్, విజయశాంతి ఇద్దరూ సినిమాపై ప్రశంసలు కురిపించారు. వాళ్లు




సినిమాను చూశారు. కనెక్ట్ అయ్యారు. ఈ సినిమాలో భావోద్వేగాలు హైలైట్. ఇది కామెడీ, యాక్షన్ సినిమా అని నేను చెప్పను. ఎమోషనల్ మూవీ. పాటలు కూడా ఎక్కువ ఉండవు. నిర్మాతలు కూడా చాలా సపోర్ట్ చేశా రు. ఎక్కడా రాజీపడలేదు. అర్జున్ సన్నాఫ్ వైజయ ంతి'లో ఆడియన్స్‌కు ఏం చూపించనున్నారు? తల్లీ కుమారులు ఎలా ఉండాలో చూపించాం. కొంత వయ సు వచ్చాక అమ్మ తనకు సంబంధించిన విషయాలు మర్చిపోతుంది. ఆ విషయాలు మనం గుర్తుపెట్టుకోవ డం ఎంత ముఖ్యమో చూపించాం. మన చిన్నప్పుడు అమ్మ మన పుట్టినరోజు సెలబ్రేట్ చేయించడం సెలబ్రే షన్.. మనం పెద్ద అయ్యాక అమ్మ పుట్టినరోజును సెలబ్రేట్ చేయడం ఎమోషన్. ఇందులో కల్యాణ్ రామ్, విజయశాంతి ఇద్దరూ పోటీపడి నటించారని వివరించారు.

# ప్రేతాత్మకు, పంచాక్షరీ మంత్రానికి మధ్య కథే ఓదెల-2

తమన్నా ప్రధాన పాత్రలో అశోక్ తేజ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఓదెల 2'. ఏప్రిల్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది. విజయవంతమైన 'ఓదెల రైల్వేస్టేషన్'కు సీక్వెల్‌గా రానున్న చిత్రమే 'ఓదెల 2' ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు సంపత్ నంది కథను అందించారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దీనిపై ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ప్రేతాత్మకు, పంచాక్షరీ మంత్రానికి మధ్య జరిగిన కథే ఈ సినిమా అని అన్నారు. మా నాయనమ్మ శివశక్తి. 98 ఏళ్లు జీవించారు. ఆవిడని దగ్గర నుంచి చూశాను. శివశక్తుల గురించి బాగా తెలుసుకొని ఈ కథను రాశాను. కాస్ట్యూమ్స్ కోసం చాలా పరిశోధించాం. తమన్నా ఈ సినిమాలో మేకప్ లేకుండా నటించారు. గ్రాఫిక్స్ హైలైట్ కానుంది. 'ఓదెల రైల్వేస్టేషన్' సమయంలో నేను దర్శకుడిగా బిజీగా ఉన్నాను. అందుకే ఆ సినిమాకు దర్శకత్వం వహించలేకపోయాను. అశోక్ నాకు స్నేహితుడే. ఇలాంటి కథ రాస్తానని నేను కూడా అనుకోలేదు. ఒకేసారి మూడు భాషల్లో విడుదల చేయాలని అనుకున్నాం. తెలుగులో సెన్సార్ అయిపోయింది. మిగతా భాషల్లో సెన్సార్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. దీన్ని రూపొందించడంలో నిర్మాత ఎక్కడా రాజీ పడలేదు. కాశీలో సినిమాను ప్రకటిద్దాం అని అడగ్గానే ఓకే అన్నారు. కుంభమేళాలో టీ-జర్ లాంఛ్ చేద్దామంటే అంగీకరించారు. అన్నిటికీ చాలా సహకరించారు. సంకల్ప బలంతో మంచి సినిమాను తెరకెక్కించాము కాబట్టే లెక్కలు (బిజినెస్) అన్నీ కూడా సినిమాకు ముందే సెట్ అయ్యాయి. సినిమా షూటింగ్ జరిగినన్ని రోజులు తమన్నా (ఃశపశశశర) ఎన్నో నియమాలు పాటించారు. చెప్పులు వేసుకోలేదు.




# కృత్రిమ మేథతో చక్రి స్వర రూపకల్పన

## ● మాస జాతరలో స్పెషల్ అట్రాక్షన్




మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక 75వ చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఇప్పుడు ఈ చిత్రం నుంచి మొదటి గీతంగా 'తు మేరా లవర్'ను విడుదల చేశారు. ప్రోమోతోనే అందరి దృష్టిని ఆకర్షించిన 'తు మేరా లవర్' గీతం కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా చూశారు. తాజాగా విడుదలైన ఈ పాట, ఒక్కసారి వినగానే శ్రోతలకు అభిమాన గీతం మారిపోతోంది. ధమాకా జోడి రవితేజ-శ్రీలీల అందరి అంచనాలను అందుకునేలా, అద్భుతమైన కెమిస్ట్రీత్రో మరోసారి మ్యాజిక్ చేశారు. ప్రేక్షకులకు వెండితెరపై పూర్తి స్థాయి ట్రీట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ఈ పాటతో చెప్పకనే చెప్పేశారు. సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో 'తు మేరా లవర్' గీతాన్ని అద్భుతంగా స్వరపరిచారు. భాస్కరభట్ల సాహిత్యం మాస్ మెచ్చేలా ఉంది. రవితేజ బ్లాక్‌బస్టర్ చిత్రం 'ఇడియట్'లోని ఐకానిక్ చార్ట్‌బస్టర్ 'చూపుల్తో గుచ్చి గుచ్చి చంపకే' పాటకు ట్రిబ్యూట్ గా మలిచిన 'తు మేరా లవర్' అభిమానులకు విందు భోజనంలా ఉంది. దీనిని ఒక ప్రత్యేకమైన సంగీత నివాళిగా మార్చడానికి నిర్మాతలు కృత్రిమ మేధస్సుని ఉపయోగించి దివంగత సంగీత దర్శకుడు చక్రి స్వరాన్ని తిరిగి సృష్టించారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861